సమావేశము - VI
వాల్యూం - I
నెం. 6

వెల : రూ. 54-00
14 సెప్టెంబర్, 2020
సోమవారం,
(శక సం. 1942,
భాద్రపద బ. -12)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1. ప్రశ్నోత్తరాలు	...	01
2. జీరో అవర్	...	14
3. ప్రభుత్వ బిల్లులు :	...	17

a) 2020, తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) (2020 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.11)

b) 2020, తెలంగాణ విపత్తు మరియు ప్రజా ఆరోగ్య అత్యవసర పరిస్థితి (ప్రత్యేక నిబంధనలు) బిల్లు (2020 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.12)

c) 2020, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2020 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.13)

d) 2020, తెలంగాణ కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు (2020 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.14)

e) 2020, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు

f) 2020, తెలంగాణ రాష్ట్ర భవన అనుమతి ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ విధాన (టీఎస్-బిపాస్) బిల్లు

g) 2020, తెలంగాణ న్యాయస్థాన రుసుము మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు

h) 2020, తెలంగాణ సివిల్ న్యాయస్థానాల (సవరణ) బిల్లు

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఇ. సంజీవరావు శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఆరవ సమావేశము – ఆరవ రోజు)

సోమవారం, సెప్టెంబర్ 14, 2020

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నోత్తరాలు

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు, యదావిధిగా గత వారంలో మనం అమలు చేసినట్లుగానే కొవిడ్ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, కొవిడ్ టెస్ట్‌ను చేసుకోవడానికి సహకరించినటువంటి గౌరవ సభ్యులకు మరొక్కసారి నా ధన్యవాదాలు. ఇంకా అక్కడ టెస్ట్‌లు చేస్తున్నారు, దయచేసి అక్కడికి వెళ్లి చేసుకోనటువంటి వారు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆరోగ్యవంతంగా సభకు వచ్చినందుకు శ్రీ టి. హరీష్‌రావు గారికి శుభాకాంక్షలు. ఇప్పుడు క్వశ్చన్ అవర్.

ప్రశ్న నెం.437(19)

సర్వశ్రీ/శ్రీమతి అజ్మీరా రేఖ, శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి, శ్రీమతి గొంగిడి సునీత, డా.ఎమ్.ఆనంద్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కేసిఆర్ కిట్ పథకం క్రింద ఇప్పటి వరకు లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య ఎంత;

ఆ) ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరిగాయన్న విషయం వాస్తవమేనా;

ఇ) ప్రభుత్వ ఆసుపత్రులలో పెరుగుతున్న రోగుల అవసరాలను తీర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఈ) ఆ వివరాలేమిటి?

(గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి) (శ్రీ ఈటల రాజేందర్) :-

అ) కేసిఆర్ కిట్ పథకం క్రింద ఇప్పటి వరకు లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య 11,91,275.

ఆ) అవునండీ, కేసిఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగింది.

ఇ & ఈ) ప్రభుత్వ ఆసుపత్రులలో పెరుగుతున్న రోగుల అవసరాలను తీర్చడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమవుతున్నది.

1)పునరుద్ధరణ :

రూ.2846.88 లక్షల వ్యయంతో 305 లేబర్ రూంలను పునరుద్ధరించి, స్థాయిని పెంచడమయింది.

2) ఎంసిహెచ్ కేంద్రాలు :

రూ.407.00 కోట్ల బడ్జెట్ వ్యయంతో 22 కొత్త ఎంసిహెచ్ కేంద్రాలను మంజూరు చేయడమయింది. ప్రస్తుతం 1350 పడకలతో 9 ఎంసిహెచ్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

3)మానవ వనరులు :

ఎన్‌హెచ్‌ఎం క్రింద స్పెషలిస్టు డాక్టరు, ఇతర సిబ్బందిని నియమించడమయింది. అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీ – 229, అనస్థేటిస్ట్స్ – 208, పీడియాట్రీషియన్లు – 205, స్టాఫ్ నర్సులు – 1225, డిఇఓలు – 151.

4) నాణ్యతా సేవలలో మెరుగుదల :

ఎ) అత్యంత నాణ్యతా ప్రమాణాలను నిర్వహిస్తూ 89 ఫెసిలిటీలు (5 టివినిపి 84 పిహెచ్‌సిలు) కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌క్యూఏఎస్ ధృవీకరణను పొందాయి. (ముందుగా నిర్ణయించిన ప్రమాణాల ద్వారా మెరుగుదల కోసం తమ స్వంత నాణ్యతను మదింపు వేయడానికి ప్రొవైడర్లకి ఎన్‌క్యూఏఎస్ ప్రమాణాలు ఉద్దేశించినవి)

బి) లక్ష్య (ఎల్ఎక్యూఎస్‌హెచ్‌వైఏ) కార్యక్రమం క్రింద 13 ఫెసిలిటీలు (లేబర్ రూంలు, మెటర్నిటి/ఓటి) నివారించదగు మాతృత్వ, నవజాత శిశు మరణాలు,వ్యాధిగ్రస్తత, ప్రసవాలతో కూడిన మృత శిశు జననాలు మొదలైన వాటిని తగ్గించడాన్ని లక్ష్య (ఎల్ఎక్యూస్‌హెచ్‌వైఏ) ఉద్దేశిస్తుంది.

సి) 353 సౌకర్యాలను కాయకల్పకు అప్పగించడ మయింది. ఈ కార్యక్రమం ప్రజారోగ్యసంరక్షణా సదుపాయాలలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సంక్రమణ నియంత్రణ విధానల ప్రవర్థనను ఉద్దేశిస్తుంది.

5) ఐటి ఆధారిత సేవలు :

పటిష్టమైన ఐటి ఆధారిత వ్యవస్థ ద్వారా అమలుకు మద్దతునివ్వడమవుతుంది. డిబిటి, కిట్ల అవిష్కృత విధానాల ద్వారా లబ్ధిదారులకు చెల్లింపులు, ప్రయోజనాలను కల్పించడ మవుతుంది. గర్భవతుల రవాణా కోసం 102 సేవలకు ఐటి వ్యవస్థను అనుసంధానించడమయింది.

శ్రీమతి అజ్మీరా రేఖ :- అధ్యక్షా, గత ప్రభుత్వాలను చూస్తే ఆడబిడ్డల గురించి పట్టించుకున్న వారెవరూ లేరు. ఆసుపత్రులకు వెళ్లాలంటే రోడ్లు గానీ, అంబులెన్స్ సౌకర్యాలు గానీ, డాక్టర్స్ ఉంటే మందులు సరిగ్గా లేనటువంటి పరిస్థితులు. ఈరోజు చూస్తే ఫోన్ చేయంగానే అమ్మ ఒడి అంబులెన్స్‌లు ఆ గ్రామలకు చేరుకొని గర్భవతి స్త్రీలను ఆసుపత్రులకు తీసుకొని వెళ్లి ప్రసవ అనంతరం తిరిగి తల్లీ బిడ్డలను వారి ఇంటికి క్షేమంగా చేరుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఊట్నూరు ఏజెన్సీ ప్రాంతానికి 100 పడకల ఆసుపత్రిని ఇవ్వడం జరిగింది. అందులో డయాలసిస్ సెంటర్ మరియు బ్లడ్‌బ్యాంక్‌ను కూడా అందించడం జరిగింది. ఇంద్రవెల్లి, ఊట్నూర్, నార్నూర్, గాదెగూడ మరియు సిరికొండ మండలాల నుండి ఆ ఆసుపత్రికి వెళ్తుంటారు. ఆ ఆసుపత్రిలో ఉన్నటువంటి గైనకాలజిస్ట్ రిమ్స్‌కి డిప్యుటేషన్‌పై వెళ్లడం జరిగింది. దాంతో చాలా ఇబ్బంది అవుతుంది. కాబట్టి, ఆ డిప్యుటేషన్‌ను రద్దుచేసి తిరిగి రీపోస్టింగ్ ఆదేశాలు జారీ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మనసున్న మహారాజు గౌరవ ముఖ్యమంత్రి గారు. మా ఏజెన్సీ ప్రాంతాల్లోని కొంతమంది తల్లులు రక్తహీనతతో చనిపోవడం జరిగింది. కేసిఆర్ కిట్ అందజేసినట్లుగా, ఈ రక్తహీనతతో బాధపడుతున్న తల్లులకి బెల్లంతో కూడినటువంటి కిట్‌ను ఏదైనా అందజేస్తే బాగుంటుందని కోరుతున్నాను. జన్నారంలో 7 పడక గదుల పిహెచ్‌సి ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిలో పడకలు సరిపోక జన్నారం నుండి మంచిర్యాలకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో దాదాపు 55 కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుంది. కాబట్టి, ఆ ఏడు పడకల పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్చి గైనకాలజిస్టును ఇస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఈరోజు చాలా బిల్స్ ఉన్నాయి. గౌరవ సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్.పద్మా దేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, ఆరోగ్యలక్ష్మి పథకంతోపాటుగా కేసిఆర్ కిట్‌ను కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు అందజేయడంతో ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీ రేటు పెరిగిందనేది చెప్పవచ్చు. ఆరోగ్యలక్ష్మి పథకం క్రింద తల్లీ-బిడ్డలను క్షేమంగా చూసి ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమంతమైన పిల్లల్ని అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. దానికి తోడు కేసిఆర్ కిట్ ఇవ్వడం అంటే, ధనవంతులైన పిల్లలు ఏ వస్తువులతోనైతే ఆడుకుంటారో, అదేవిధంగా కేసిఆర్ కిట్ ద్వారా మంచి సబ్బు, మంచి బట్టలు, పిల్లలు ఆడుకునే బొమ్మలు గానీ ఇతరత్రా వాటన్నింటిని ఇవ్వడమనేది ఆ తల్లికి చాలా సంతోషాన్నిచ్చే మంచి చర్యగా మేము భావిస్తున్నాం. గర్భవతులు ఎవరైతే పిహెచ్‌సి సెంటర్‌కు వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నటువంటి సందర్భంలో వారికి ఎటువంటి కొవిడ్ ప్రొటోకాల్ పాటిస్తున్నారు, డెలివరీ అయిన తరువాత కూడా కొవిడ్ టెస్ట్‌లతోపాటుగా ఆ తల్లీ, బిడ్డలను క్షేమంగా చూడటానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, గర్భవతి స్త్రీలకు మంచి మెస్సేజ్ వెళ్తుందని కోరుతున్నాను. భయపడకుండా వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా అమ్మఒడిని అందరు ఉపయోగించు కుంటున్నారు. అక్కడ కూడా కొవిడ్ ప్రొటోకాల్ పాటించాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, చాలాచోట్ల సిబ్బంది

కొరత ఉంది. సిబ్బంది కొరత వల్ల మనం అనుకున్నంతగా వంద శాతం రిజల్ట్ సాధించలేకపోతున్నాం. కాబట్టి, సిబ్బంది కొరతను తీర్చాలని కోరుతున్నాను.

10.10 ఉ. నా నియోజకవర్గంలో రామాయంపేటకి రూ.5కోట్లు పెట్టి, సిహెచ్‌సి సెంటరుని కట్టడం జరిగింది. అక్కడ స్టాఫ్ కొరత ఉంది. నేషనల్ హైవేకి దగ్గరగా ఉండడం వల్ల, ప్రమాదాలు జరిగి, లేదా మరేదైనా ఇబ్బంది వచ్చినప్పుడు డాక్టర్లు అందుబాటులో లేని పరిస్థితి వస్తున్నది. కాబట్టి ఆ సిహెచ్‌సి సెంటర్‌ని వైద్యవిధాన పరిషత్తులోకి తీసుకొని అయినా సరే, అక్కడ అవసరమైన స్టాఫ్‌ని ఏర్పాటు చేసే విధంగా తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత :- ధన్యవాదాలు అధ్యక్షా. రెండు విషయాల్లో నేను క్లారిటి కోరుతున్నాను. ఒకటి కేసిఆర్ కిట్లు అందుకోవడం, ఆరోగ్య లక్ష్మి పథకం పట్ల ఆకర్షితులై పేద మహిళలు చాలామంది సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా రెండవ కాన్పు వరకు ఎటువంటి అభ్యంతరాలు ఉండడం లేదు. కాని మూడవ కాన్పుకి వెళ్లినప్పుడు ఆసుపత్రుల్లో అభ్యంతరాలు చెబుతున్నట్లు తెలుస్తున్నది. దయచేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రెండవ అంశం ఒక జిల్లానుండి మరొక జిల్లాకు ప్రసూతికి వెళ్లినప్పుడు మీరు మా జిల్లా కాదు అని అభ్యంతరాలు చెబుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ప్రసూతికి వెళ్లినప్పుడు ఏ జిల్లాలో నైనా ప్రసూతికి అనుమతించే విధంగా గౌరవ మంత్రిగారు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

DR. M. ANAND :- Thank you Sir, Most of the points have been covered by my colleague MLAs. I would like to bring to your kind notice that, as a doctor I have observed few points. I have been in medical practice for the last 15 to 20 years as a Gynaecologist and General Surgeon. I have never seen such a wonderful scheme like KCR Kit. This has decreased the number of deliveries in private sector to such an extent that most of our colleagues, classmates, especially Gynaecologists and Obstetricians who were in private practice have joined Government Service and it has decreased the MMR i.e. Maternal Mortality Rate and IMR i.e. Infant Mortality Rate.

Sir, my first question is that we are giving this KCR Kit to those ladies who register their names in Government Hospitals within 84 days. Sir, we have seen that the number of migrant labourers has decreased after formation of Telangana and after TRS Government has come to power. But still there are some labourers who go to Mumbai and who go to Pune and they are coming for delivery to Telangana and by the time they reach Telangana, it is more than 84 days. So, I would like to request the Hon'ble Minister through you Sir to consider these patients also for extending the benefits of the scheme. One more issue is that we are giving this KCR kit to those deliveries, which take place only in Government institutions. But, suppose a lady at her home gets labour pains, calls for an ambulance or some other vehicle, by the time it reaches her home, she is going to deliver at her home and we have seen cases of deliveries taking place in vehicles also before reaching the Hospitals. So, I request these cases also to be taken into consideration for extending the benefits of the scheme.

Thirdly, we are giving this KCR Kit to only to first and second pregnancies. Our intention is very good that is to decrease the family size and to promote family planning. But Sir, suppose a lady has received KCR kits in first and second pregnancies, suppose the first baby or second baby dies or both the babies die, she definitely goes for third pregnancy and in that case also, we are not allowing KCR Kit. Further, as a doctor I have seen Tubectomy failure cases. Whatever the procedure we follow in sterilization whether it could be laparoscopic sterilization or conventional sterilization, there are chances of 1 to 3% Tubectomy failures. I would like to request the Hon'ble Minister to consider these cases also. My last question is, though it is not significant, it has come to my notice that we are giving 14 items in KCR Kit, but some of the items are missing in KCR Kit and it has come to my notice. Lastly, in PHCs, they are giving Rs.1,000/- extra in addition to KCR Kit under JSY Scheme but they are not giving the said amount in Community Health Centres, Area Hospitals and District Hospitals. Through you I request the Hon'ble Minister to look into these problems and solve them.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి రేఖానాయక్‌గారు గైనకాలజీ డాక్టరు కావాలని, అదే విధంగా జిన్నారం ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఇప్పటికైతే ఎక్కడా కూడా కొత్త ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడం లేదు. ఎందుకంటే ఉన్న ఆసుపత్రులు అప్‌గ్రేడ్ చేయబడి, స్టాఫ్ కొరతను ఎదుర్కొంటున్నాయి కాబట్టి, ఉన్న ఆసుపత్రులను సమర్థవంతంగా

నడపాలనుకుంటున్నాము. అయినప్పటికి కూడా ఎక్కడెక్కడైతే కట్టబడ్డ ఆసుపత్రులలో పూర్తి స్థాయిలో డాక్టర్ల నియామకం, సిబ్బంది నియామకం జరిగిన తరువాత, ఇతర ఆసుపత్రులను బలోపేతం చేయడం గురించి తప్పకుండా పరిశీలన చేస్తాము.

అదే విధంగా సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి గారు డెలివరీకి ముందు పరీక్షలు చేస్తున్నారా అని అడిగారు. తప్పకుండా పరీక్షలు చేస్తున్నాము. ఎక్కడా కూడా ఇబ్బంది లేదు. గాంధీ ఆసుపత్రిలో డెలివరీలు పూర్తయి, తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఇంటికి వెళుతున్నట్లు మనందరం చూస్తున్నాము. వారి నియోజకవర్గంలో కూడా కొన్ని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదించారు. అదే విధంగా గౌరవ సభ్యురాలు గొంగిడి సునీత గారు మూడవ కాన్పు గురించి అభ్యంతరపెడుతున్నట్లు చెప్పారు. ఆ మాట వాస్తవమే. ఒకటి, రెండు కాన్పులకు ఎటువంటి అభ్యంతరమూ ఉండదు. గిరిజన ప్రాంతాల్లో మాత్రం మూడవ కాన్పుని అనుమతిస్తున్నాము. అంటే డెలివరీ కొరకే అయితే ఎటువంటి ఇబ్బందీ లేదుకాని, కిట్లు ఇచ్చే విషయంలో, డిపిటి విషయంలో కొంత ఇబ్బంది ఉన్నట్లుంది. దాన్ని తప్పకుండా మరొకసారి పరిశీలించే ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా డెలివరీ కొరకు అరాటపడే స్త్రీని ఏ ఆసుపత్రిలోనైనా జాయిన్ చేసుకోవాలని చెప్పారు. నాకు తెలిసి ఈ విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేదు. ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు వాకబు చేసి, ఆమె స్థితిని బట్టి ఏ ఆసుపత్రికి పంపాలి నిర్ణయిస్తుంటారు. 99.99 శాతం ఆ విధంగా జరుగుతుంది. ఎప్పుడన్నా ఆ గర్భిణి ఏదన్నా ఊరికి వెళ్లి, అక్కడ డెలివరీ కొరకు ఏ ఆసుపత్రికి వెళ్లినా కూడా, తెలంగాణ మొత్తంలో ఎక్కడా వారికి రిజెక్షన్ లేకుండా, డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా డా. ఆనంద్‌గారు చాలా విషయాలు చెప్పారు. వారు స్వయంగా డాక్టరు కాబట్టి వారికి ఆ నైపుణ్యం ఉంటుంది, అవగాహన ఉంటుంది కాబట్టి, నేను ఆ లోతులోకి వెళ్లను కాని, ఒక్కటి మాత్రం నిజం. ఈ కేసిఆర్ కిట్ అనేది ఏదో అనాలోచితంగానో, టూత్‌పాలిష్ క్రిందనో పెట్టింది కాదు. అనేక సంవత్సరాలుగా ఆలోచించి, ఆరోగ్యమే మహాభాగ్యం అనేది కేవలం నినాదానికే పరిమితమైన ఈ ప్రాంతంలో, తెలంగాణ రాబోయే కాలంలో గొప్పగా అభివృద్ధి చెందాలంటే మానవ సంపద క్వాలిటేటివ్‌గా ఉండకపోతే సాధ్యం కాదని గుర్తించి, ఆ మానవ సంపద మంచి నాణ్యతతో ఉండాలనే ఆలోచనలో భాగంగా ఈ కేసిఆర్ కిట్ అనే విషయం మీ అందరికీ తెలుసు. దీని గురించి ఇప్పటికే చాలా రకాల చర్చలు జరిగాయి. దీని గురించి స్వల్పకాలిక చర్చ కూడా ఉంటే ఉండొచ్చు. ఇది చాలా గొప్ప పథకం అని మనం చెప్పడం కాదు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు చెబుతున్నాయి.

10.20 ఉ. తెలంగాణ ఆసుపత్రుల్లో గతంలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ తక్కువగా ఉండేవి. ఎంత తక్కువగా ఉండేవంటే, దేశంలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ 79 శాతం ఉంటే, ఈరోజు మన రాష్ట్రంలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీస్ 96 శాతంగా ఉంది. అదేవిధంగా గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మొత్తం డెలివరీస్‌లో 30 శాతం డెలివరీస్ మాత్రమే ఉండేవి. కేసీఆర్ కిట్ అమలు చేసిన తరువాత 50 శాతం ఇన్స్‌టిట్యూషనల్ డెలివరీస్ జరుగుతున్నాయి. గతంలో సిజేరియన్ డెలివరీలు 65 శాతం ఉంటే, 35 శాతమే సాధారణ డెలివరీలు జరిగేవి. అది రివర్స్ అయ్యింది. అదేవిధంగా వాక్సినేషన్ ప్రోగ్రామ్‌కి సంబంధించి గతంలో 68 శాతం ఉంటే, ఈనాడు 96 శాతంగా ఉంది.

మానవ ఇండెక్స్ సూచిక ఎంత గొప్ప సూచిక అని చెప్తున్నామో, అందులో గతంలో వెయ్యి మంది పిల్లల్లో 39 మంది పిల్లలు చనిపోయేవారు. అది ఈనాడు 25కి తగ్గింది. 5 సంవత్సరాల లోపు పిల్లలు 41 మంది చనిపోయేవారు. కానీ, ఆ సంఖ్య ఈనాడు 30కి తగ్గింది. 28 రోజుల లోపు పిల్లలు అంతకు ముందు 25 మంది చనిపోతే, నేడు 19కి తగ్గింది. దేశంలోని మాతృ మూర్తులు డెలివరీ సందర్భంలో ప్రతి లక్ష మందిలో 113 మంది చనిపోతే, మన రాష్ట్రంలో 92 మంది చనిపోయేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 63కి తగ్గింది. ఇది పెద్ద అచీవ్‌మెంటుగా కేంద్ర ప్రభుత్వం మనకు కితాబు కూడా ఇచ్చింది. ఇప్పటికే 402కోట్లు మంజూరు చేసి 9 ఎమ్‌సిహెచ్ ఆసుపత్రులను ఇప్పటికే కట్టుకున్నాము. మరొక 13 ఆసుపత్రులను కూడా కట్టుకోబోతున్నాము. దీని వలన ఏ విధమైన ప్రయోజనం ఉందో ప్రభుత్వం కళ్లారా చూస్తుంది. కాబట్టి, రాబోయే కాలంలో ఆరోగ్యపరమైన విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా తెలంగాణలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ఎన్ని డబ్బులు అయినా ఖర్చు పెట్టి, అన్ని ఆసుపత్రుల్లో సిబ్బంది నియామకాలు చేస్తామని చెప్పారు. తప్పకుండా చేస్తామని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

ప్రశ్న నెం . 395(20)

సర్వశ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి, బాలకిషన్ రసమయి, గుర్కజైపాల్ యాదవ్, ఎమ్మెల్యేలు:-

గౌరవనీయులైన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలో గోదాముల నిల్వ సామర్థ్యంలో మెరుగుదల వుందా;

ఆ) పెరిగిన దిగుబడికి సంబంధించి క్రొత్త గోదాములు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి ఏదైనా ప్రణాళిక వుందా;

ఇ) సదరు ప్రయోజనానికి రైతు ఉత్పాదన సంస్థ (ఎఫ్.పి.ఓ), రైతు సంస్థలకు (ఎఫ్.ఓ) ఇచ్చిన ప్రోత్సాహకాలు, వాటి వివరాలు ఏమిటి?

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి)

అ) అవునండీ. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు 4.17 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 176 గోదాములను లభ్యంగా ఉన్నాయి.

ఆ) అవునండీ, రాష్ట్రంలో నిల్వ అంతరాన్ని పూరించడానికి 40.00 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గాదాములన నిర్మించే ప్రతిపాదన వుంది.

ఇ) లేదండీ.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన రాష్ట్రంలో నాలుగు లక్షల పదిహేడు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు మంత్రిగారు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆనాటి మార్కెటింగ్ శాఖామాత్యులు హరీష్‌రావుగారు ప్రతి మండలంలో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలు చేపట్టానే గొప్ప లక్ష్యంతో నిర్ణయం చేయడం జరిగింది. అట్టి, గోదాముల నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశకు వచ్చాయి. కానీ, కొన్ని మండలాల్లో మంజూరు అయి స్థలాన్ని ఫైనల్ అయ్యే సందర్భంలో లీగల్ సమస్యలు వచ్చిన కారణంగా కొన్ని పెండింగ్‌లో ఉన్నట్లు మా నోటీసుకు వచ్చింది. అంతే కాకుండా గోదాముల నిర్మాణాలు చేపట్టిన తరువాత కొన్ని నూతన మండలాల ఏర్పాటు జరిగింది. నూతన మండలాల్లో కూడా గోదాముల నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందా? దాదాపు పద్దెనిమిది లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు గౌరవ మంత్రిగారు తెలియజేశారు. దానికి నేను సంతృప్తి వ్యక్తపరుస్తున్నాను. అయినప్పటికి, రాష్ట్రంలో ఈనాడు సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు చాలా కష్టపడుతున్నారు. రైతులకు సంబంధించిన అన్ని రకాల ప్రోత్సాహకాలను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సంకల్పించడం జరిగింది. కాబట్టే ఉత్పత్తి కూడా పెరిగింది. దిగుబడి పెరిగిన సందర్భంగా స్టోరేజీకి సంబంధించి ఇంకా చాలా గ్యాప్ ఉంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనే ఇంకా నలభై లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల అవసరం రాష్ట్రానికి ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు చెప్పారు. ఆ విధంగా గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూనే, అట్టి నలభై లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 20 ఎకరాల స్థలాన్ని గుర్తించడం, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. కాబట్టి, నలభై లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం ఎప్పుడు చేపడతారని మంత్రిగారిని అడుగుతున్నాను.

అదేవిధంగా కోల్డ్ స్టోరేజీలకు సంబంధించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కోల్డ్ స్టోరేజీల వ్యవస్థ రాష్ట్రంలో లేదు. వారసత్వంగా మనకు ఆ అవకాశం కల్పించాలి. ముఖ్యంగా మన రాష్ట్రంలో చపాట మిర్చి పండించే రైతులు, ఇతర పంటలు పండించే రైతులు, పసుపు పండించే రైతులు, కోల్డు స్టోరేజీలో నిల్వ ఉండే పంటలను పండించే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వరంగల్ ఎరస్టవైల్ జిల్లాల్లో మిర్చి పండించే రైతులు నర్సంపేట నియోజకవర్గంలోని మైపాడ్ ప్రాంతంలో, పరకాల, ఖమ్మం మరియు ఇతర జిల్లాల్లోని చాలా మంది రైతులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి, అహ్మదాబాదు, ముంబయ్, నాగ్‌పూర్, డెహ్రాడూన్ వంటి ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునే పరిస్థితి వచ్చింది. మన రైతులు అక్కడికి వెళ్లి కోల్డ్ స్టోరేజీల్లో పంటను నిల్వ చేయడం కోసం అక్కడ అద్దె చెల్లించడం వలన రైతులు చాలా నష్టపడుతున్నారు. కాబట్టి, కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ ఉంచే పంటను పండిస్తున్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం సేకరించడం జరిగిందో, అక్కడ కోల్డ్ స్టోరేజీని నిర్మించేందుకు అనుమతులు ఇచ్చి, మంజూరు కూడా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

1920లోనే కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేయాలని రైతుల నుండి తీవ్ర ఒత్తిడి ఉంది. ఈ విషయం మీకు తెలియనిది కాదు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో చర్చ పెట్టింది. గౌరవ మంత్రిగారికి తెలిసిన విషయమే. మొన్నటి ఎండాకాలంలో పండిన పంట గురించి మీ అందరికీ తెలిసిందే. చాలామంది రైతులు కష్టపడి పండించిన పంటను కరోన మహమ్మారి వచ్చినప్పుడు కూడా మద్దతు ధరకు కొనాలని గౌరవ ముఖ్యమంత్రిగారు, మార్కెటింగ్ శాఖ కూడా చాలా

సాహసోపేతమైన నిర్ణయం చేసింది. దేశంలో అన్ని రాష్ట్రాలు పత్తా లేకుండా పారిపోయాయి. కానీ, తెలంగాణ రాష్ట్రం మాత్రం అప్పు తెచ్చి ధాన్యాన్ని గాని, మొక్కజొన్నలను గాని, ఇతర పంటలను గాని, రెడ్‌గ్రామ్, బ్లాక్‌గ్రామ్ వంటి వాటిని మద్దతు ధరకు సంపూర్ణంగా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన పంటను ఎక్కడ పెట్టాలో తెలియక తాత్కాలిక గోదాములను ఏర్పాటు చేసి, అందులో నిల్వ పరచడం వలన పంట నష్టపోవడం కూడా జరిగింది. ఈ మధ్య కాలంలో మార్క్‌ఫెడ్ వారు టెండర్లు నిర్వహిస్తే రైతులకు మద్దతు ధరగా రూ.1760 రూపాయల మద్దతు ధర చెల్లించడం, కానీ, టెండరు వేసే సరికి దాదాపు 12 వందల నుండి 13 వందల రూపాయలకు పోయినట్టుగా వార్తలు వచ్చాయి. కాబట్టి, అత్యంత ప్రాధాన్యంగా గోదాములు మరియు కోల్డ్ స్టోరేజీల భవన నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్ :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం రాక ముందు నాలుగు లక్షల పదిహేడు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత పదిహేడు లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగేలా మరికొన్ని కొత్త గోదాముల నిర్మాణం జరిగింది. అప్పటి మార్కెటింగ్ శాఖామాత్యులు హరీష్‌రావుగారి ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో నిర్మింపబడ్డ గోదాములు రైతులకు చాలా ఉపయోగపడ్డాయి. నలభై లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణాలకు ప్రతిపాదన ఉందని మంత్రిగారు సమాధానం ఇవ్వడం జరిగింది. కాటన్ పండించే రైతులు సిసిఏ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా అనేక కేంద్రాలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఉన్న సామర్థ్యం కలిగిన ఇరవై ఒక్క లక్షల ముప్పై ఏడు వేల మెట్రిక్ టన్నుల గోదాములలో మార్క్‌ఫెడ్ ద్వారా ఖరీదు చేసిన కందులు, కాటన్ అందులో పెట్టినందువలన ఎక్కడా ఖాళీ లేదు. ఇటీవలి యాసంగి పంట సమయంలో వచ్చిన వడ్లను కూడా బయట పెట్టి, కవర్ చేయడం జరిగింది. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు జిల్లా కలెక్టర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా గోదాముల నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో ఇరవై ఎకరాల స్థలం కావాలని కోరినప్పుడు కలెక్టరు మరియు మేము కలిసి స్థలాన్ని సేకరించడం జరిగింది. వారికి ప్రతిపాదన కూడా పంపించడం జరిగింది. మా నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా మొదట్లో నాలుగు మండలాలు ఆదోళపల్లి ముత్తోజపల్లి మండలాల్లో ఇరవై ఎకరాల స్థలం ఏర్పాటు చేశాము. కల్వకుర్తి మండలంలో మార్చాల గ్రామంలో కూడా స్థలం ఉంది. ఆ స్థలాన్ని కూడా ఎంపిక చేయడం జరిగింది.

10.30 ఉ. హార్టీకల్చర్, వెజిటబుల్స్, చిరుధాన్యాలు పండించే రైతులకు కోల్డ్ స్టోరేజీలు లేనందున రైతులు నష్టపోతున్నారు. ప్రైవేటుపరంగా, ప్రభుత్వపరంగా మండలానికి ఒక కోల్డ్ స్టోరేజీని నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉన్నదా? నా నియోజకవర్గంలో ఏడు మండలాలున్నాయి. గౌరవనీయులు హరీష్‌రావుగారు ఇరిగేషన్, మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నాలుగు మండలాల్లో గోదాముల నిర్మాణం జరిగింది. మాడుగూరు మండలం 1987 సంవత్సరంలో ఏర్పడింది. అక్కడ 52 లక్షల ఎకరాలల్లో పత్తి పంట ఉన్నది. కొత్తగా ఏర్పడిన కడ్తాల్ మండలం, అచ్చంపేట నియోజకవర్గమైన చారగొండ మండలంలో కూడా గోదాముల నిర్మాణం జరగలేదు. గోదాములు లేని మండలాలకు నలభై లక్షల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణానికి ఏమైనా ప్రతిపాదించారా? ప్రతిపాదించిన మండలాలలో మా నియోజకవర్గ మండలాలు ఉన్నాయా లేవా? రాష్ట్రంలో ఎన్ని మండలాలకు గోదాముల నిర్మాణాలు లేవు? ఈ విషయంపై ప్రత్యేకమైన ప్రాధాన్యం ఇవ్వాలి. ఎందుకంటే, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. లక్షా కోటి నలభై లక్షల ఎకరాలలో పంటలు పండించారని గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన దీనిని చేపట్టి ఈ సంవత్సరం గోదాముల నిర్మాణం పూర్తిచేసి రైతులకు అందించే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. నిరంజన్‌రెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో ఏటికేటికి పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తులను దృష్టిలో పెట్టుకుని వాటి నిల్వలపై ముందుచూపుతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తమరు వ్యసాయ శాఖ మంత్రిగా, హరీష్‌రావుగారు మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అదనపు గోదాముల నిర్మాణాన్ని చాలా పెద్దఎత్తున నాబార్డ్ సహాయంతో చేపట్టిన విషయం మనందరికీ తెలుసు. ఆ విషయం ఇంతకు ముందు సమాధానంలో కూడా చెప్పాను. వస్తున్న పంటల యొక్కదిగుబడులు వాటి మోతాదులను బేరీజు వేసుకున్నప్పుడు రాష్ట్రంలో మనకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉండే గోదాముల సామర్థ్యం మొత్తం 24 లక్షల మెట్రిక్ టన్నులు. ఇదికాక రాష్ట్రంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ, రాష్ట్ర, కేంద్ర గిడ్డంగుల సంస్థలు ఉమ్మడిగా నిర్మాణం చేసి నిర్వహించేవి ఉన్నాయి. కేంద్ర గిడ్డంగుల సంస్థ స్వతహాగా తాము నిర్మాణం చేసి నిర్వహించే గోదాములు ఉన్నాయి. ఇవి కాక ప్రైవేటు ఎంటర్‌ప్రెన్యూర్స్ నిర్మాణం చేసి గిడ్డంగుల సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని అద్దెకు ఇచ్చిన

గోదాములు ఉన్నాయి. వెరసి రాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నులకు సరిపోయిన నిల్వ సామర్థ్యం ఉన్నది. మనకు వచ్చే ఉత్పత్తులను చూసుకున్నప్పుడు ప్రధానంగా వరి కోనుగోలు కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు వెళ్లిపోతుంది. గోదాములలో నిల్వ ఉంచే పరిస్థితి లేదు. మిగతా పంటలైన పత్తి, మక్కలు, కందులు, పెనర్లు, మినుములు వంటి పంటలన్నింటికి గోదాముల ఆవశ్యకత ఉన్నదని గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుచూపుతో గత ప్రభుత్వంలో గోదాముల నిర్మాణం చేసుకోవడం జరిగింది. మరో 40 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యాన్ని పెంచడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారు మార్కెటింగ్ శాఖను ఆదేశించడం జరిగింది. మార్కెటింగ్ శాఖ మొత్తం ప్రతిపాదనలు తయారు చేసి 40 లక్షల మెట్రిక్ సామర్థ్యానికి అవసరమైన గోదాముల నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటు ఎంత అవసరమో తయారు చేసి సవివరమైన ప్రాజెక్ట్ రిపోర్టునును పంపించడం జరిగింది. త్వరలో ఆర్థికశాఖకు దానిని నివేదిస్తాము. ఆ తదుపరి చర్యలుంటాయి. గోదాముల నిర్మాణానికి అవరసమయ్యే భూములను ముందస్తుగా సేకరించాలని చీఫ్ సెక్రటరీగారిని, కలెక్టర్లను, ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రత్యేకంగా వారిని ఆదేశించడం జరిగింది. చాలా చోట్ల భూములను ఇప్పటికే గుర్తించడం జరిగింది. భూముల లభ్యత ఉన్నది ఎక్కడా ఇబ్బంది లేదు. రాబోయే రోజుల్లో మనం నిర్మాణం తలపెట్టిన గోదాముల యొక్కప్రపోర్షన్ ప్రతి అసెంబ్లీ నియోజకర్గంలో సగటున 40వేల మెట్రిక్ టన్నుల గ్రామీణ నియోజకవర్గాలలో సగటున 40వేల మెట్రిక్ టన్నుల అదనపు సామర్థ్యం ఉండేట్లుగా అందులోనే మొదటిదశలో ఒక నియోజకవర్గానికి ఒక కోల్డ్ స్టోరేజీ ఫెసిలిటీ వచ్చేట్లుగా నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. గోదాముల నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

గౌరవసభ్యులు సుదర్శన్ రెడ్డిగారు, జైపాల్ రెడ్డిగారు ప్రస్తావించినట్లు మనం వ్యవసాయ నిల్వలను ఇబ్బంది లేకుండా నిల్వ ఉంచడానికి వీలైనంత త్వరగా గోదాములను నిర్మాణం చేసుకోవాలనే తలంపుతో ప్రభుత్వం ఉన్నది. ఇటీవల నాబార్డ్ ఛైర్మన్ గారిని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆహ్వానించి వారి దగ్గర వ్యవసాయ రంగానికి నాబార్డ్ ఇవ్వదలచుకున్న సహకారాన్ని చర్చించే సందర్భంలో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. వారు అవసరం అనుకుంటే ఎఫ్‌ఆర్‌బిఎమ్ పరిధిలోకి రాకుండా కూడా మేము సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామనే మాటను నాబార్డ్ ఛైర్మన్‌గారు చెప్పడం జరిగింది. అత్యంత ప్రాధాన్యతగా దీనిని మేము ప్రోత్సహిస్తాము. వీలైనంత త్వరగా నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటిస్తారు. నూతనంగా ఏర్పాటైన మండలాలలో గోదాముల నిర్మాణం చేపడుతారా అని సభ్యులు అడిగారు. ఖచ్చితంగా ఏయే మండలాలు నూతనంగా ఏర్పడ్డాయి, గతంలో ఉన్న మండలాల్లో ఎక్కడైనా గోదాముల నిర్మాణం చేపట్టలేదో వాటిని మొదటి దశలోనే టేకప్ చేస్తాము.

ప్రశ్న నెం.456(21)

సర్వశ్రీ బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కారుణ్య నియామకాల కోసం సింగరేణి కాలరీల సంస్థ నిర్వహించిన మెడికల్ బోర్డు సమావేశాలు ఎన్ని;

ఆ) అయితే సింగరేణి కార్మికుల పిల్లలకు ఇప్పటి వరకు ఇచ్చిన సదరు నియామకాలెన్ని;

ఇ) ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (జి.జగదీష్ రెడ్డి):-

అ) ఎస్‌సిసియల్ మొత్తం 60 మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించింది.

ఆ) 2020 ఆగష్టు వరకు మొత్తం 5068 మంది సింగరేణి కార్మికులపై ఆధారపడిన వారి నియామకాలు జరిగాయి.

ఇ)09.03.2018 తేదీనాడు జారీ చేసిన సర్క్యూలర్ తర్వాత వైద్యపరంగా అర్హత కోల్పోయిన ఉద్యోగుల వివరాలు

1. వైద్యపరంగా అర్హత కోల్పోయిన ఉద్యోగుల సంఖ్య : 6611

2. కారుణ్య ఉద్యోగాలు పొందిన ఆధారపడిన వారి సంఖ్య : 5068

3. కారుణ్య ఉద్యోగం కొరకు మిగిలిన కేసులు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఇప్పటివరకు 60 మెడికల్ బోర్డు సమావేశాలు సింగరేణి సంస్థ నిర్వహించిందని చెప్పారు. సుమారు 5068మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చిన వారసత్వ ఉద్యోగాలు కారుణ్య నియామకాల రూపంలో సింగరేణి కాలరీస్‌లో జరుగుతున్నాయి. దానివల్ల సింగరేణి కార్మికులంతా చాలా సంతోషంగా ఉన్నారు. ఈ సందర్భంగా అక్కడి ఎమ్మెల్యేలందరి

తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెడికల్ బోర్డుకు సంబంధించి రెండు మూడు అంశాలను తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. గడిచిన 5 నెలల నుంచి ఇప్పటి వరకు మెడికల్ బోర్డు సమావేశాలు జరగలేదు. ఎందువల్ల జరగలేదు అనే విషయాన్ని తెలియజేయాలి. దాని వల్ల కార్మికులు ఆందోళన పడుతున్నారు. మళ్లీ మెడికల్ బోర్డు సమావేశం ఎప్పుడు జరుపుతారని ఆశగా ఎదురుచూస్తున్నారు. మెడికల్ బోర్డు సమావేశం ఎప్పుడు జరుపుతారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

హైదరాబాద్ నుంచి కోవిడ్ కారణంగా మెడికల్ బోర్డుకు సంబంధించిన డాక్టర్లు కొత్తగూడెంకు రావడం లేదని చెప్పారు. ఇందులో వాస్తవమెంత? అక్కడ సగం రోజు మాత్రమే వైద్యం చేయాల్సి ఉంటుంది. జనరల్ ఫిజీషియన్ డాక్టర్‌ను ఒక రోజు, కార్డియాలజిస్ట్ డాక్టర్‌ను మరొక రోజు, ఆర్థోపెడిక్ డాక్టర్‌ను మరొకరోజు పంపిస్తే మెడికల్ బోర్డు సవ్యంగా చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ప్రభుత్వపరంగా ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

మెడికల్ బోర్డుకు సంబంధించి గతంలో మెడికల్ బోర్డుకు అప్పియరై, ఆ తర్వాత హయ్యర్ సెంటర్‌కు రెఫర్ చేయబడిన వారు 200పైగా ఉన్నారు. వ్యాధి నిర్ధారణకు సంబంధించి, సర్టిఫికేట్ల పరిశీలనకు సంబంధించి వాళ్లను హ్యయర్ సెంటర్‌కు రెఫర్ చేశారు. మళ్లీ వాళ్లను మెడికల్ బోర్డుకు పిలువలేదు. దీనితో వాళ్లు అటు డ్యూటీకి వెళ్లే పరిస్థితి లేదు. వాళ్లకు సెలవులు పెట్టుకునే ఆస్కారం లేదు. సగం జీతం కూడా రావడం లేదు. వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. అటువంటి వాళ్లను ఎప్పుడు క్లియర్ చేస్తారని కోరుతున్నాను.

మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన పిల్లలకు సంబంధించి కొంత మందికి బి.పి, షుగర్, బరువు ఎక్కువగా ఉండడం వంటి వాటి వల్ల వాళ్లను కూడా ఉద్యోగాలకు తీసుకోవడం లేదు. ఉద్యోగాలు తీసుకోకుండా డబ్బులు ఇచ్చే పద్ధతి స్కీమ్‌లో ఉంది కాబట్టి డబ్బులు తీసుకొని పొమ్మని చెబుతున్నారు. వాళ్లు డబ్బులు తీసుకోవడానికి సిద్ధంగా లేరు. ఉద్యోగమే కావాలని కోరుతున్నారు కాబట్టి అటువంటి వారి సంఖ్య ఎంత ఉంది, వాళ్ల కోరిక మేరకు ఉద్యోగాలలోకి తీసుకునే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా అనే విషయానికి సమాధానం ఆశిస్తున్నాను.

10.40 ఉ. **శ్రీ ఎన్. దివాకర్ రావు** :- ధన్యవాదాలు అధ్యక్షా, మార్చి నెల నుండి మెడికల్ బోర్డు సమావేశాలు జరగలేదు. అదేవిధంగా వారి కొడుకుల వయసు ఇప్పుడు 35 సంవత్సరాలు ఉన్నాయి. ఒకవేళ ఈ ఆరు నెలలు మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించక పోతే వారికి ఉద్యోగాలు దొరికే అవకాశం లేదు. ఈ ఆరు నెలలు కోవిడ్ 19 వల్ల పెట్టలేదు. కాబట్టి కచ్చితంగా ఆ ఆరు నెలలకుగాను ఎగ్జమ్షన్ ఇచ్చే విధంగా మంత్రిగారు ప్రయత్నం చేయాలి. అంతేకాకుండా సింగరేణి అధికారులు కూడా దానిని ఒప్పుకోవాలి.

ఈరోజు పెద్దఎత్తున శ్రీరాంపూర్ ఏరియాలో 45వేల మందిలో 30 వేల మంది వర్కర్స్ మా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. అక్కడ రామకృష్ణాపురం, గోదావరిఖని ఏరియా ఆసుపత్రులు ఒకనాడు కళకళలాడుతూ ఉండేవి. కాని ఈరోజు అందులో సరిపోను డాక్టర్లు గాని, మౌలిక వసతులు లేక వెలవెల బోతున్నాయి. ఈ మధ్యకాలంలో ఒకతనికి యాక్సిడెంట్ జరగడం వల్ల అతను చనిపోయాడు. అంటే, సరిపోను డాక్టర్లు ఉండి, సరైన వసతులు ఉంటే బహుశ ఆ మనిషిబతికేవాడు. సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున లాభాలు వస్తున్నాయి. కాబట్టి అక్కడ ఉన్న రామకృష్ణాపురం ఏరియా ఆసుపత్రి మరొకటి గోదావరిఖని ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా, సింగరేణి సంస్థ 127 సంవత్సరాల చరిత్ర గల సంస్థ. ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ కార్మికులకు ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం

వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులను భారతదేశంలో బార్డర్‌లో ఉన్నటువంటి సైనికులతో సమానమని చెబుతున్న సందర్భంలో వారి కోసం చాల కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రకటించినట్లుగా మనం గతంలో చూశాం. నేను అడిగేది ఏమిటంటే, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమేమి సంక్షేమ పథకాలు వారికి ఇచ్చారు? అవి క్లుప్తంగా తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మెడికల్ బోర్డు సమావేశాలు ఆరు నెలలనుంచి నిర్వహించడం లేదని మా సహచర సభ్యులు అడిగిన దాంట్లో నేను పోకుండా, ఇవ్వాళ కార్మికులు, వారి పిల్లలు అందరూ కూడా చాలా సంతోషంగా ఉన్నారు. అప్పట్లో చదువుకునే సమయంలో సింగరేణి కార్మికులు ఉన్నత చదువులను అభ్యసించలేదు. కాని ఇప్పుడు ప్రతి సింగరేణి కార్మికుల పిల్లలు, బిటెక్, ఎంటెక్, బిఫార్మసీలు వంటి ఉన్నతమైన చదువులను అభ్యసిస్తున్నారు. అటువంటి వారికి సూటబుల్ జాబ్స్ ఇస్తున్నారా? లేకపోతే జనరల్ జాబ్స్ ఇస్తున్నారా? సమాధానం తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏ ప్రభుత్వం చేయలేని కార్యక్రమాలు మన ప్రభుత్వం చేసినప్పటికీ ఇంకా ఒకటి, రెండు మిగిలి ఉన్నాయి. అవి సింగరేణి కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేయడం, వారి పెన్షన్స్ పెంచడం. ఈ రెండు అమలు చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కార్మికుల పక్షాన వేడుకుంటున్నాను.

మా బెల్లంపల్లి ప్రాంతంలో 1926వ సంవత్సరంలో సింగరేణి స్థాపించబడింది. రానురాను అక్కడ ఉన్నటువంటి గనులు వేరే ప్రాంతానికి వెళ్లడం జరిగింది. ఒకటి, రెండు ఓపెన్‌క్యాస్ట్‌లు ఉన్నాయి. కాశీపేట్ మైన్ ఓపెన్‌క్యాస్ట్‌లు అక్కడ జరుగుతున్నటువంటి సందర్భంలో భూమి పోయిన కుటుంబాల పిల్లలు, అనాధలకు ఔట్‌సోర్సింగ్ గాని, చిన్న కాంట్రాక్ట్ బేసిక్‌లో ఉద్యోగాలు గాని సింగరేణి అధికారుల ద్వారా కల్పించి వారిని ఆదుకోవాలి. భూమిని నమ్ముకుని బతుకుతున్న వారు మనకు ఆ భూమిని ఇస్తున్నారు. కాబట్టి వారిని మన కన్నబిడ్డల్లాగా చూసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కోరుకంటి చందర్ :- ధన్యవాదాలు అధ్యక్షా, రక్తాన్ని చెమటగా మార్చి దేశానికే వెలుగు ఇస్తున్నారు మన తెలంగాణలో ఉన్న సింగరేణి కార్మికులు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో కేసీఆర్ గారి పిలుపు మేరకు ఉద్యమంలో పాల్గొన్నారు. ఆనాడు జాతీయ సంఘాలు కార్మికుల వారసత్వ ఉద్యోగాలను కూలగొట్టాయి. ఆటంకాలు కలిగించాయి. ఈనాడు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కార్మికులకు వరంగా ఇంక్రిమెంట్ ఇవ్వడంతోపాటు వారసత్వ ఉద్యోగాలను ప్రకటించారు. ఈ మధ్యకాలంలో మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించడం కొంత ఆలస్యమవుతుందని చాలా ఆవేదనతో కార్మికులు ఉన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ యొక్క విధానం ఉంది కాబట్టి ఈ ఆరు నెలల కాలంలో రెండు సంవత్సరాల ముందు ఉన్న వారు దరఖాస్తు చేసుకుని ఉన్నారు. కాబట్టి ఆ విషయంలో ఆలోచన చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

కరోనా వల్ల మొన్న మార్చి నెలలో సగం జీతాలు మాత్రమే కార్మికులకు ఇవ్వడం జరిగింది. తెలంగాణలో వారు గనుల ప్రమాద అంచులో పని చేస్తున్నారు. మొదటి నుండి కేసీఆర్ గారు వారికి ప్రత్యేక వరాలు ప్రకటిస్తూ వచ్చారు. ముఖ్యమంత్రి గారు ఒక ఉద్యమనేతగా కార్మికుల తల్లిదండ్రుల కష్టాలు తెలిసిన వారు కాబట్టి ఉచితంగా వైద్యం అందించడం జరిగింది. అలాగే కార్మికులు తమకు సొంత ఇళ్లు కావాలని కోరుతున్నారు. రిటైర్డ్ అయిన తర్వాత వారి గ్రామాల్లోకి వెళ్లి ఇళ్లు నిర్మించుకునే పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుంది. నేను ఒక కార్మికుడి బిడ్డగా, ఆ ప్రాంతంలో ఉన్న కార్మికుల కష్టాలు తెలిసిన వాడిగా ఆ పరిస్థితుల గురించి నేను ప్రత్యేకంగా చెబుతున్నాను.

గతంలో విద్య రంగంలో గాని, వైద్య రంగంలో గాని చాలా గొప్పగా పరిస్థితులు ఉండేవి. ఆనాడు ప్రైమరీ పాఠశాల ఒక్కటి కూడా ఉండేది కాదు. కాబట్టి సింగరేణిలో ఒక కెవి స్కూల్‌ను నెలకొల్పాలి. అలాగే వైద్య రంగంలో ఇప్పటి వరకు ఒక కార్పొరేట్ ఆసుపత్రి కూడా లేదు. ఇవ్వాళ గోదావరిఖని నుండి హైదరాబాద్ వచ్చే వరకు మార్గం మధ్యలోనే చనిపోతున్నారు. కేసీఆర్ గారు కార్మికుల కష్టాలు తెలిసిన మహా ఉద్యమ నేత కాబట్టి మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పారు. కాబట్టి సింగరేణి కార్మికులకు ఒక మెడికల్ కాలేజ్ గాని, కార్పొరేట్ ఆసుపత్రి గాని నెలకొల్పాలని ఈ సందర్భంగా కేసీఆర్ గారికి శిరస్సు వంచి నేను ప్రత్యేకంగా వేడుకుంటున్నాను. ఇన్ని వరాలు ప్రకటించినా కూడా ఈరోజు జాతీయ సంఘాలు వేరే విధంగా మాట్లాడుతున్నాయి. నిజం చెప్పాలంటే జాతీయ సంఘాల కుట్రల మూలంగా కార్మికుల హక్కులు కాలరాయబడ్డాయి. గతంలో పాలించిన ముఖ్యమంత్రులను నేను చూశాను. కార్మికులు కనీసం వారిని కలిసే పరిస్థితి లేకుండేది. కార్మిక సంఘాల నాయకులకు కూడా మాట్లాడటానికి అనుమతి ఇచ్చేది కాదు. ఈనాడు ముఖ్యమంత్రి గారు కార్మికులందరినీ పిలిపించి వారి కష్టాలు,

ఇబ్బందుల గురించి తెలుసుకుని, వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. గతంలో జరిగిన ఎన్నికలలో మేము తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా ఇచ్చిన 11 వాగ్దానాలను అమలు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుంది. ప్రత్యేకంగా మా కార్మికుల పక్షాన నేను ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

10.50 ఉ. శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి :- అధ్యక్షా, భూపాలపల్లి జిల్లాలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయి. దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం అక్కడ బొగ్గు తవ్వకాలు మొదలైనాయి. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కారుణ్య నియామకాలను చేపట్టిన తరువాత కార్మికుల పిల్లలకు ఉద్యోగావకాశాలు వచ్చాయి. చాలా మంది ఉన్నత చదవులు చదివిన వారు మా స్థాయికి తగినట్లుగా ఉద్యోగాలు ఇస్తే బాగుంటుందని అడుగుతున్నారు. ఏమైనా అవకాశం ఉంటే అలాంటి ఉద్యోగావకాశాలు ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెన్ఫిట్స్‌ను రిటైర్మెంట్ నాటికే ఇస్తే బాగుంటుంది. రిటైర్డ్ అయిన ఆరు, ఏడు నెలలు అయినప్పటికీ కూడా వారికి బెన్ఫిట్స్ రాలేదని వాపోతున్నారు. రిటైర్మెంట్ రోజునాటికి వారికి రావాల్సిన బెన్ఫిట్స్ లిస్టు ఇచ్చి పెమెంట్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సుమన్ గారు, దివాకర్ రావు గారు, చిన్నయ్యగారు, చందర్ గారు, వెంకట రమణారెడ్డి గార్లు ప్రధానంగా వారు లెవనేత్తిన అంశం, గత ఆరు నెలలుగా బోర్డు సమావేశాలు జరుగలేదు కాబట్టి, కార్మికులకు వాళ్ల పీరియడ్ నష్టపోయే ప్రమాదం ఉందని అనుమానం ఉంది. ఎవరికీ కూడా చిన్న ఇబ్బంది కూడా రాదు, ఏరోజైతే దరఖాస్తు చేసుకున్నారో అదే రోజును ప్రామాణికంగా తీసుకుంటాము కాబట్టి, ఎవరికి కూడా ఎటువంటి ఇబ్బంది లేదు. కార్మికులకు మీరు శాసన సభా ద్వారా స్పష్టంగా చెప్పండి. ఎవ్వరికీ కూడా ఎటువంటి అనుమానం అక్కరలేదు. రెండవది 35 సంవత్సరాలు వయస్సుకి సంబంధించినది, వయస్సు వారి పిల్లలకు దాటిపోతుందని అనుమానం ఉంది. దరఖాస్తు చేసుకున్న రోజుకి 35 సంవత్సరాలు ఉంటే చాలు దానిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నాము. అక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడానికి కారణాలు మనందరికీ తెలుసు. కొవిడ్-19 ఇబ్బందులు, తరువాత అక్కడకి రావాల్సిన ఎక్స్‌పర్ట్స్ అంతా కూడా ప్రభుత్వ మెడికల్స్ కాలేజీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల నుంచే తీసుకుంటున్నాము. ప్రధానంగా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల నుంచే సీనియర్స్‌ను తీసుకోవడం జరుగుతుంది. వారు లాక్‌డౌన్ కారణంగా పోకపోవడమే కాకుండా, పూర్తి స్థాయిలో కొవిడ్-19 పనులలో నిమగ్నమై ఉన్నారు. ఎక్కడికి కదిలే అవకాశమే లేదు కాబట్టి, దాని వల్ల కొంత ఆలస్యం అయింది. అంతకు మించి ఏ కారణం కూడా లేదు. త్వరలోనే పరిస్థితులు చక్కబడగానే సాధ్యమైనంత తొందరగా మెడికల్ బోర్డును నిర్వహించి అర్హులైన వారందరికి ఉద్యోగాలు ఇస్తామని వారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యులు సంక్షేమానికి సంబధించి అడిగారు. ఈ ప్రశ్నకి ఈరోజు సంబంధం లేదు. సంక్షేమం గురించి చెప్పాలంటే దాదాపు రెండు మూడు గంటల సమయం పడుతుంది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా సంక్షేమం పైన దృష్టి పెట్టి సింగరేణికి సంబంధించిన అంశాలు ప్రతి ఇంచు వారికి తెలుసు కాబట్టి, కార్మికులకు సంక్షేమం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ, కార్మికులు కోరిన దాని కంటే కూడా ఎక్కువ ఇచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షుల వారేమో బిల్స్ ఉన్నాయి, సమయం తక్కువగా ఉందంటున్నారు కాబట్టి, మీరు మరొక ప్రశ్న ద్వారా కానీ, ఇతర సందర్భాల్లో తీసుకుంటే తప్పకుండా సింగరేణిలో 2014 తరువాత జరిగిన అభివృద్ధి గురించి, ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు తీసుకున్నాము, సింగరేణిని భారతదేశంలోనే ఆదర్శవంతమైన సంస్థగా మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి దార్శనికత్వంలో తీర్చిదిద్దిన అన్నీ విషయాలను మరొక సందర్భంలో చర్చించుకుందామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, మంత్రిగారు సబ్జెక్ట్ అంతా చెప్పారు. పిల్లల గురించి వారికి ఉన్నత విద్యార్హత వారికి ఉన్నప్పుడు పరిగణించాలని అందరూ సభ్యులు అడిగారు. నేను విన్నాను. ఖచ్చితంగా దానిని పరిశీలిస్తాము. వారికి తగిన అర్హత ఉంటే వారికి ఇవ్వడం న్యాయం. అయితే వారు కొద్దిగా ఓపిక పట్టుకోవాలి. ఎందుకంటే పోస్టులు క్రియేట్ చేసి ఇవ్వబడవు. వారి చదవుకు సమాన స్థాయి ఖాళీలు ఎట్లా ఏర్పడుతాయో అలా వారికి వందకు వంద శాతం మొదటి ప్రియారిటీ ఇస్తాం. లేని పక్షంలో బయట నుంచి రిక్రూట్ చేస్తారు. ఇది మాత్రం నేను హామి

ఇస్తున్నాను. మొట్టమొదట సంస్థ యొక్క మంచి చెడులు వారికి తెలియాలి. సంస్థ అలవాటు రావాలి. అందుకోసం జనరల్‌గా ఖాళీ లేకున్నా తీసుకుంటారు. తీసుకుని కొద్దిరోజులు గడవగానే వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి అప్‌గ్రేడ్ చేసి ఉన్నత స్థాయి పోస్టులోకి తీసుకుంటారు. దాని గురించి ఎప్పటికప్పుడు మీరు సమీక్ష నిర్వహించుకోవచ్చు, ఎమైనా సమస్యలుంటే మంత్రిగారికి చెప్పినట్లైతే వారు కూడా పరిష్కారం చేస్తారు. అది ఇబ్బంది లేదు.

రెండవది, గౌరవ సభ్యులు ఆదాయ పన్ను గురించి మాట్లాడారు, ఈ విషయం గురించి ప్రధాన మంత్రిగారితో స్వయంగా మాట్లాడినా, వీరు చీకటి సూర్యులు, సరిహద్దుల వద్ద పనిచేసే మిలటరీ జవాన్‌లాగే, దినదిన గండం నూరేళ్ల ఆయుష్షులాగా ఉంటుంది అండర్‌గ్రౌండ్ మైన్‌లో పనిచేసే వారికి అని చెప్పాను. చివరికి ఓపెన్ కాస్ట్ మైన్‌లో పనిచేసే వారికి కూడా ఉంటుంది. వారికి ఆదాయ పన్ను రద్దు చేయమని అడిగితే, సింగరేణి కార్మికులకు చేస్తే, మేము కోల్ ఇండియాకు చేయాలి అనే మాటలే కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. గతంలో యుపిఏ, ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా అదే చెబుతోంది. ఆదాయ పన్ను మన చేతుల్లో లేని విషయం గౌరవ సభ్యులకు కూడా తెలుసు. కానీ పోరాటం మాత్రం తప్పకుండా కొనసాగిస్తాము. మన పార్లమెంట్ సభ్యులకు చెప్పి పార్లమెంటులో దీని మీద వీలైనంత వరకు పోరాటం చేస్తాము. రిటైర్మెంట్ బెన్ఫిట్ గురించి చెప్పినారు కాబట్టి నేను ఇంటర్‌ఫియర్ అయినాను, గౌరవ సభ్యులు చాలా చక్కటి ప్రశ్న అడిగారు, అందరు సభ్యులు చెప్పినారు, వెంకటరమణా రెడ్డిగారు చెప్పినారు. ఈ మధ్య మేము ఉద్యోగుల విషయంలో ఒక పాలసీ తీసుకున్నాము. మొన్న రెవెన్యూ శాఖ యొక్క హెచ్‌వోడి సిసియల్‌ఏ ఒక సందర్భంలో వచ్చినప్పుడు నేనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నేను గత రెండు మూడు సంవత్సరాలుగా చెప్పుకుంటు వస్తున్నాను. కాని తప్పకుండా రివ్యు చేస్తాము. 35, 45 సంవత్సరాలు ప్రజలకు సేవ చేసి ఉద్యోగ విరమణ పొందిన ఆధికారి, తనకే ఒక ప్రత్యక్ష అనుభవం ఉంది. ఒక చీఫ్ ఇంజనీరు వారు ఎలక్ట్రీసిటి బోర్డులో పనిచేసేవారు, పాండురంగా రావు సికింద్రాబాదు వాసి, మెంబర్‌గా ఉండేవాడు, మమ్ములను బాగా ప్రేమించేది, మేము కుడా ఆయన దగ్గరకు పనుల నిమిత్తం వెళ్లేది. ఒకరోజు నేను అనుకోకుండా పాండురంగారావుగారి దగ్గర వెళుతుంటే ఆ సిఇ గారు అటెండర్ టేబుల్ మీద కుర్చోని ఉన్నారు. నమస్కారం చేసి, సార్ మీరు ఇక్కడ ఎందుకు కూర్చున్నారని అడిగితే, నేను రిటైర్డ్ అయినాను నేను ఉద్యోగంలో లేను అని చెప్పారు. ఎప్పుడు రిటైర్డ్ అయినారు అంటే ఐదు నెలలయింది అన్నారు. ఇక్కడ అటెండర్ టేబుల్ మీద ఎందుకు కుర్చున్నారంటే నాకు ఆఫీసు లేదు కదా అన్నారు. నాకు కండ్లకు నీళ్లు వచ్చేంత పనైంది. అంత ఉన్నత ఉద్యోగి రిటైర్డ్ అయితే బాధ అనిపించి వారిని మీరు నాతో రమ్మని పిలిచుకుని నేను పోయిన పని పక్కకు పెట్టి పాండురంగం గారితో నేను మాట్లాడి అధికారులందరిని పిలిపించి రెండు గంటలు చర్చించి వారికి సెటిల్మెంట్ చేసి నేను బయటికి వచ్చాను. ఇన్ని సంవత్సరాలు పనిచేసిన తరువాత ఉద్యోగ విరమణ పొందితే మానవతా దృక్పథంతో గౌరవించాలి. మొన్న కూడా చెప్పాము. మేము ఖచ్చితంగా రాబోయే క్యాబినేట్‌లో సీరియస్‌గా నిర్ణయం తీసుకుని Head of the Department and Welfare Officer of the Employees అని పెట్టమని చెబుతున్నాను. హెచ్ఓడికి ఉద్యోగుల యొక్క బాగోగులు చూసే బాధ్యత ఉండాలి. రెండు విషయాలు నేను స్పష్టంగా చెబుతున్నాను.

11.00 ఉ. భగవంతుడి దయవల్ల షార్ట్ పీరియడ్‌లో ఇంప్లిమెంటేషన్‌లోకి తెస్తాం. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి రిటైర్ అయ్యే లోపల ఆయనికి ఎంత స్కేల్ వస్తుంది, ప్రమోషన్ ఏనాటికి వస్తుంది తదితర వివరాలన్నీ కూడా రికార్డు చేసి ఉండాలి. ఎక్కడైనా డిసిప్లనరీ యాక్షన్, మంచిచెడ్డా లేకపోతే, నేను ఏ స్టేజ్‌కి ఏమి అవుతాననే విషయం తెలిసి ఉండాలి. తదనంతరం రిటైర్ అయ్యే నాటికి లెక్క కంప్లీట్‌గా ఉండాలి. రిటైర్ అయ్యే రోజు వరకే ప్యాక్ తయారుచేసి రెడీగా పెట్టి రాష్ట్రంలోని ఏ కార్యాలయంలోనైతే ఆ ఉద్యోగి రిటైర్ అవుతారో ఆ కార్యాలయంలో ఒక చిన్నపాటి సన్మానం ఏర్పాటు చేసి, ఒక పూలదండ వేసి, శాలువా కప్పి ఆయన సేవలను కొనియాడి ప్యాక్‌ను చేతిలో పెట్టి ప్రభుత్వ వాహనంలో వారి ఇంటి దగ్గర దించి రావాలి. ఇది గౌరవం. తప్పకుండా ఇది చాలా మంచి ప్రాక్టీసు. దీన్ని అమలు చేద్దామని నేను చాలా ప్రయత్నం చేస్తున్నాను. నూటికి నూరు శాతం షార్ట్ పీరియడ్‌లో ఈ పద్ధతిని తెస్తామనే విశ్వాసం నాకుంది. ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగి అంటే పబ్లిక్ సర్వెంట్. The real meaning of Government employee is nothing but public servant. మనందరము కూడా పబ్లిక్ సర్వెంట్లమే. పబ్లిక్ సర్వెంట్ అన్నపుడు ఎన్నో దశాబ్దాలు పని చేసి రిటైర్ అయిన వ్యక్తులు గౌరవించబడాలి, మనకు ఆ సంస్కారం ఉండాలి. వాళ్లను ప్రయాస పెట్టకూడదు. ఇంకొక విషయంలో కూడా బాధ కలుగుతోంది. కారుణ్య నియామకం, అంటే compassionate appointment, చాలా డిపార్టుమెంట్లలో ఈ నియామకాల విషయంలో అలసత్వం వహిస్తున్నారు. చాలా

వరకు సెట్‌రైట్ చేశాను. ఖచ్చితంగా instantaneousగా జరగాలి. వారసులు ఏ ఉద్యోగానికి అర్హులైతే ఆ ఉద్యోగం వెంటనే ఇవ్వాలి. ఎందుకంటే ఉద్యోగి చనిపోయినప్పుడు ఆ కుటుంబం ట్రామాలో ఉంటుంది, అనేకమైన బాధలో ఉంటుంది. ఉద్యోగం ఇవ్వడంలో వాళ్లను ఇంకా బాధించడం కరెక్టు కాదు. ఒకవేళ కుటుంబంలో అర్హులుంటే వెంటనే జాబ్ ఇచ్చే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తుంది. ఈ కారుణ్య నియామకాల విషయంలో కానీ, రిటైర్‌మెంటు బెనిఫిట్స్ సత్వరమే అందించే విషయంలో తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. మంచి ఫలితాలు చూడబోతామని సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sarvasri Ashnnagari Jeevan Reddy, Muta Gopal, and Gudem Mahipal Reddy, M.L.As :-

Will the Minister for Home be pleased to state:

a) whether it is a fact that the Government is providing risk allowances to the Traffic Police in the State;

b) if so, number of Traffic Police getting this allowances;

c) the details thereof?

MINISTER FOR HOME (SRI MOHAMMED MAHMOOD ALI) :-

a) Yes Sir.

b) 4952 Traffic Police Personnel.

c) The total number of traffic personnel getting pollution hazard allowance, rank wise in Telangana State are as follows:

Sl.No	Rank	No. of Personnel
1.	Inspector/ R.I	84
2.	SI / RSI	152
3.	ASI / ARSI	263
4.	HC / ARHC	338
5.	PC/ARPC	1781
6.	Home Guards	2334
	Total	4952

శ్రీ ఏ.జీవన్‌రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టి శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పోలీసు డిపార్టుమెంటు అడిగినవి, అడగనివి ఇచ్చేశారు. దేశంలోని ఇతర ముఖ్య నగరాలతో పోల్చి చూస్తే హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ బాగా ఉందంటే, అది కేవలం పోలీసు డిపార్టుమెంటులోని ట్రాఫిక్ విభాగం యొక్క ఘనతేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పోలీసు శాఖలో తీసుకొచ్చిన సంస్కరణల స్పష్టమైన ఫలితాలను మనం కళ్లారా చూస్తున్నాం. ట్రాఫిక్ విభాగంలో అప్పటికి ఇప్పటికి మార్పు కనిపిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు కాలుష్యాన్ని భరిస్తూ, తమ ప్రాణాలను పణంగా పెట్టి మన కోసం ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్నారు. అలాంటి ట్రాఫిక్ పోలీసులకు మన గౌరవ ముఖ్యమంత్రిగారు, అలాగే మంత్రివర్యులు రిస్కు అలవెన్స్ ఇవ్వడం చాలా గొప్ప విషయం, చాలా అభినందనీయం. ఈ విధంగా ఇవ్వడం దేశంలోని 29 రాష్ట్రాలలో ఏ పోలీసు డిపార్టుమెంటులో లేదు. హైదరాబాదులో ఏదైతే డిజిటల్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉందో దాన్ని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్మూర్, నిజామాబాదు లాంటి జిల్లా పట్టణాలకు కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారా, అక్కడ కూడా ఈ వ్యవస్థను అమలు చేస్తారా దయచేసి తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. కొత్తగా నిర్మితమైన పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏదైతే ఉందో అది ట్రాఫిక్ నియంత్రణలో ఏవిధంగా తోడ్పడుతుందో సభకు తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

సైబరాబాదు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఇటీవల కాలంలో రూ.3600 కోట్ల విలువైన ఆన్‌లైన్ గేమింగ్ కుంభకోణాన్ని ఛేదించారు. నిందితులను కనుక్కొని పట్టుకున్నారు. 2017, గేమింగ్ యాక్ట్ బిల్లు సవరణ ద్వారా ఆ కేసు క్లోజ్ చేశారు. క్రైమ్ బ్రాంచ్ పోలీసులు చైనా వరకు వెళ్లి వచ్చారు, రెండు మూడు దేశాలలో తిరిగి ఈ కుంభకోణాన్ని ఛేదించారు. కాబట్టి ట్రాఫిక్ పోలీసులకు రిస్కు అలవెన్స్ ఇస్తున్నట్లుగానే, రూ. 3600 కోట్ల ఆన్‌లైన్ గేమింగ్ కుంభకోణాన్ని ఛేదించిన పోలీసులకు కూడా రిస్కు లేదా ఏదైనా ప్రత్యేకమైన అలవెన్స్ ఇస్తున్నారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఆన్‌లైన్ గేమింగ్‌ను పకడ్బందీగా నిషేధించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

భవిష్యత్తులో హైదరాబాదులో మరింత ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉంది. వాహనదారులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ప్రణాళిక ఏమైనా ఉంటే సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఆర్మూర్ బాగా అభివృద్ధి చెందింది. అక్కడ కూడా ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. కాబట్టి అక్కడ ఒక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను మంజూరు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. తృతీయ శ్రేణి నగరాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ముఠా గోపాల్ :- ధన్యవాదాలు అధ్యక్షా. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీసు స్టేషన్ల నిర్వహణకు ప్రతి నెలా రూ 70 వేల చొప్పున ఇస్తున్నందువల్ల పోలీసులు చాలా ఆనందంగా ఉన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీసు డిపార్టుమెంటుకి చాలా పెద్ద ఎత్తున నూతన వాహనాలు ప్రొవైడ్ చేయడం జరిగింది. ట్రాఫిక్ పోలీసులు ఎండనక, వాననక విధులు నిర్వహిస్తుంటారు. వాళ్లకి పని గంటలు కూడా ఎక్కువే ఉన్నాయి. వీలైతే పని గంటలు తగ్గిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ట్రాఫిక్ పోలీసులు డే అండ్ నైట్ రోడ్ల మీద విధులు నిర్వహిస్తుంటారు కాబట్టి వారికి వీక్లీ ఆఫ్ అలవెన్స్ ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. డ్రంకెన్ డ్రైవ్ నివారణలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు బ్రీత్ ఎనలైజింగ్ చేస్తుంటారు. ఆ సందర్భంలో కొంత మంది స్టూడెంట్స్ పట్టుబడతామనే భయంతో తెలిసో తెలియకో తప్పించుకోవడానికి వేగంగా వాహనాలను నడుపుతుంటారు. అప్పుడు పోలీసులు ఛేజ్ చేసి వాళ్లను పట్టుకునే సందర్భంలో మృత్యువాతపడుతున్నారు. అలాంటివి జరగకుండా చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

11.10
ఉ.

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! جس طرح ابھی ہمارے چیون ریڈی صاحب نے کہا کہ آج شہر کی آبادی بہت ہی تیزی سے بڑھ رہی ہے، ہائی ٹیکنیکل کمپنیاں، سافٹ ویئر صنعتیں، دیگر کاروبار اور رہائشی و تعلیمی ادارے حیدرآباد، سائبرآباد اور رچ کونڈ و کمشنریٹس اور ان کے اطراف کے علاقوں میں تیزی سے پھیل رہے ہیں جس کی وجہ سے گاڑیوں کی ٹریفک میں روز بروز اضافہ ہوتا جا رہا ہے۔ ہندوستان میں حیدرآباد پانچواں بڑا میٹروپالیٹن شہر ہے۔ اس کے پیش نظر حکومت کے سامنے یہ بات لائی گئی تھی کہ ریاست تلنگانہ میں خصوصاً حیدرآباد، سائبرآباد اور رچ کونڈ و کمشنریٹس میں ٹریفک پولیس ملازمین کو روزانہ 10-8 گھنٹے کام کرنا پڑتا ہے جس کی وجہ سے انہیں پھیپھڑوں سے متعلق مختلف امراض سے شکار ہونے کا خطرہ رہتا ہے۔ صوتی آلودگی اور دھول کے اثرات کی وجہ سے بھی ان کی سماعت اور بصارت کے متاثر ہونے کا اندیشہ رہتا ہے۔ 2016ء کے ٹی پولیس سروے کے مطابق شہر حیدرآباد میں ٹریفک پولیس کے عہدیدار ہوا کی آلودگی کی وجہ سے پھیپھڑوں سے متعلق مختلف بیماریوں، جیسے نمونیا وغیرہ میں مبتلا پائے گئے۔ اس طرح اس میں یہ بھی بتایا گیا ہے کہ ٹریفک پولیس ملازمین کی ایک بڑی تعداد کو صوتی آلودگی کی وجہ سے سماعت کی خرابی کا سامنا کرنا پڑ سکتا ہے جبکہ دیگر عملہ کو دھول کے ذرات کی وجہ سے آنکھوں سے متعلق پریشانیوں کی شکایت بھی سامنے آئی تھی۔ ٹریفک پولیس کے ملازمین کوئی برسوں تک کام کرنے کی وجہ سے صحت سے متعلق پریشانیاں لاحق ہو سکتی ہیں۔ ٹریفک قواعد کے مطابق ٹریفک پولیس ملازمین کو ہر موسم میں صبح آٹھ سے رات دس بجے تک شفٹوں میں کام کرنا پڑتا ہے۔ ان اوقات میں کام کرنے کی وجہ سے ان کی صحت کو متعدد مہلک بیماریوں کا خطرہ لاحق رہتا ہے۔ ہمارے محترم وزیر اعلیٰ کے سی آر صاحب نے علحدہ ریاست تلنگانہ کی جدوجہد کے دوران دیکھا تھا کہ ٹریفک پولیس ملازمین کے لئے کسی قسم کا کوئی الاؤنس نہیں دیا جاتا ہے۔ سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد پہلی مرتبہ ٹریفک پولیس ملازمین کے لئے خصوصی الاؤنس کا اعلان کیا۔ اس کے لئے 28 جنوری 2016ء کو جی او نمبر 88 جاری کیا گیا جس کے تحت تمام پولیس کانسٹیبلس، عہدیداروں اور Executive Staff کو ان کی basic pay پر 30% الاؤنس دیا گیا تا کہ ان لوگوں کو دیگر ملازمین کے مقابلہ میں کچھ زیادہ پیسے مل سکیں اور وہ اچھے طریقے سے کام کر سکیں۔ اسی طرح 2,618 پولیس عہدیداروں کو 28.01.2016 سے رسک الاؤنس دیا جا رہا ہے۔ اس طرح سے حکومت تلنگانہ کی جانب سے ٹریفک پولیس میں کام کرنے والے ہوم گارڈس کے لئے بھی یہ الاؤنس جاری کیا گیا۔ 31.01.2018 سے ان کو بھی 30% خصوصی آلودگی الاؤنس دیا جا رہا ہے۔ جو 2,334 ہوم گارڈس کام کر رہے ہیں، وہ 31.08.2018 سے الاؤنس حاصل کر رہے ہیں۔ ہوم گارڈس کو یہ الاؤنس ہمارے ہندوستان میں پہلی مرتبہ ہماری ریاست میں دیا گیا ہے۔ ہمارے پاس جو پولیس عہدیدار ہیں، ان میں 84 انسپکٹرس، 152 ایس آئیز، 263 اے ایس آئیز، 338 ہیڈ کانسٹیبلس اور 1,718 پی سیز ہیں۔ اس طرح سے ریاست تلنگانہ میں ہوم گارڈس سے لے کر انسپکٹرس تک رسک الاؤنس حاصل کرنے والے جملہ پولیس ملازمین کی تعداد 4,952 ہے۔ ٹریفک پولیس کانسٹیبلس سے لے کر انسپکٹرس تک 2,618 عہدیدار اور 2,334 ہوم گارڈس جو ٹریفک میں کام کرتے ہیں، انہیں یہ الاؤنس دیا جا رہا ہے۔ ہمارے چیون ریڈی صاحب نے اس بارے میں سوال کیا تھا۔ یہ وہی رسک الاؤنس ہے جو انہیں دیا جا رہا ہے۔ اسی طرح کمانڈ اینڈ کنٹرول سنٹر کی بات کی گئی تھی۔ اس کا کام بہت ہی تیزی سے چل رہا ہے۔ میں سمجھتا ہوں کہ سارے ہندوستان میں ایسا کمانڈ اینڈ کنٹرول سنٹر کہیں پر بھی قائم نہیں کیا گیا ہے۔ یہ صرف ہماری ریاست میں ہے۔ ہمارے سی ایم صاحب کی ہدایت کے مطابق امن و ضبط اور ٹریفک کو کنٹرول کرنے کے لئے تمام ٹریفک پولیس اسٹیشنس کو کمانڈ اینڈ کنٹرول سنٹر سے مربوط کیا جائے گا۔ ابھی بھی ایک low level پر وہ کمانڈ اینڈ کنٹرول سنٹر کام کر رہا ہے تا کہ جہاں پر ٹریفک زیادہ ہوتی ہے، اس ٹریفک کو گزرنے کے لئے خود بخود زیادہ وقت ملتا ہے۔ جہاں ٹریفک نہیں ہوتی، وہاں ایک سکنڈ میں ٹریفک سگنل آگے بڑھ جاتا تا کہ جس جانب ٹریفک زیادہ ہے، اس کو جلد گزرنے کا موقع مل سکے۔ اس طرح سے آج ٹریفک کو کنٹرول کیا جا رہا ہے۔ اسی طرح سائبرجرائم پر کنٹرول کے لئے ہمارے پاس سائبرآباد میں سائبر کرائم پولیس اسٹیشن بھی موجود ہے۔ اس سے بہت اچھے طریقے سے سائبرجرائم کو کنٹرول کیا جا رہا ہے۔ آج ٹریفک پولیس کا مکمل طریقے سے خیال رکھا جا رہا ہے۔ جہاں پر ٹریفک اور دھول زیادہ ہوتی ہے، وہاں سے کام کرنے والے ٹریفک ملازمین کو جلد ہی منتقل کیا جاتا ہے تا کہ ان کی صحت کا خیال رکھا جائے، ان کی زندگی کو کسی قسم کا خطرہ نہ ہو اور وہ ہمیشہ صحت مند رہیں۔ ہمارے وٹھل پال صاحب نے پولیس اسٹیشنس کے مفنکشنس کے بارے میں کہا۔ یقیناً سارے ہندوستان میں کہیں پر بھی یہ سہولت نہیں ہے۔ ہمارے سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد ہر ماہ شہری علاقوں کے پولیس اسٹیشنس کے مفنکشنس کے لئے 75,000 روپئے، شہری علاقوں کے اطراف کے پولیس اسٹیشنس کے لئے 50,000 روپئے اور دیہاتوں کے پولیس اسٹیشنس کے لئے 25,000 روپئے دینے کا فیصلہ کیا ہے۔ ہفتہ واری تعطیل کے بارے میں گوپال صاحب نے کہا۔ پولیس کی ڈیوٹی، ایک ہنگامی ڈیوٹی ہوتی ہے۔ اس میں ہفتہ واری تعطیل کو مقرر نہیں کیا جاتا، مگر ہر ہفتہ ایک دوسرے کے درمیان adjust کرتے ہوئے ضرور انہیں تعطیل دی جاتی ہے۔ ایسی کوئی بات نہیں ہے۔ آسانی سے سانس لینے کے سلسلہ میں احتیاطی تدابیر اختیار کئے جا رہے ہیں۔ آج کورونا کی وجہ سے سب لوگ ماسک لگا رہے ہیں، مگر اس سے پہلے بھی ٹریفک پولیس ملازمین ہمیشہ ماسک لگایا کرتے تھے۔ پولیس ملازمین کی جو بھی ضروریات ہیں، حکومت کی جانب سے ان کا خیال رکھا جاتا ہے۔ اسپیکر صاحب! مجھے بات کرنے کا جو موقع دیا گیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

జీరో అవర్

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :- అధ్యక్షా, మీద్వారా గౌరవ హోం శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే వరంగల్, ఖమ్మం జిల్లాలలో పనిచేస్తున్న 1990వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు గత 30 సంవత్సరాలుగా కానిస్టేబుళ్లుగానే విధులు నిర్వహిస్తున్నారు. 30 సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో ప్రమోషన్‌లు లేకుండా పదవీ విరమణ పొందుతున్నారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే 260 హెడ్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత రెండున్నర సంవత్సరాలుగా వాటిని ఖాళీగా ఉంచడం వలన అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతున్నది. కొంతమంది ప్రమోషన్ పొందకుండానే రిటైర్ అవుతున్నారు. కాబట్టి వరంగల్ రేంజ్‌తోబాటు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని రేంజ్‌లలో కానిస్టేబుళ్లకు ప్రమోషన్‌లిచ్చి మా ఖమ్మం జిల్లాలోని వారికి ప్రమోషన్‌లు ఇవ్వకపోవడం తీవ్రమైన అన్యాయం. మన డిజిపి గారు కూడా మా ఖమ్మం జిల్లా వాస్తవ్యులే. దయచేసి వారు ఈ సమస్య గురించి ఆలోచించాలని, అదే విధంగా వరంగల్ రేంజ్‌లో ఉన్న సిఐలకు డిఎస్‌పిలుగా ప్రమోషన్‌లు ఇవ్వడంలో కూడా తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. హైదరాబాదు రేంజ్‌లో ప్రమోషన్‌లు ఇచ్చిన విధంగా ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతంలోని ఏజెన్సీ ప్రాంతాలలో పనిచేస్తున్న సిఐలకు అన్యాయం జరుగుతున్నది. వరంగల్ రేంజ్ జోన్‌కు సంబంధించిన ఎమ్మెల్యేలందరం ముఖ్యమంత్రి గారిని కలిసిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా హామీనిచ్చి డిజిపి గారికి తగిన ఆదేశాలివ్వడం జరిగింది. సిఐలకు డిఎస్‌పిలుగా ప్రమోషన్‌లు ఇచ్చే విషయంలో సరైన చర్యలు తీసుకోవడంతోబాటు 1990వ బ్యాచ్‌కు సంబంధించిన కానిస్టేబుళ్లందరికి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్‌లిచ్చి ఖమ్మం జిల్లాతోబాటు వరంగల్ రేంజ్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లను ఆదుకోవాలని మీద్వారా గౌరవ హోం మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ గువ్వల బాలరాజు :- అధ్యక్షా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా వరకు సాగునీరు అందినప్పటికీ నా నియోజకవర్గమైన అచ్చంపేట తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంగా పిలవబడే ఆమ్రాబాద్ వంటి మండలాలకు సంబంధించి సాగునీరు అందాలన్నా, నా నియోజకవర్గం మొత్తం సాగునీరు అందాలన్నా మాకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు

(JANAB AHMED BIN ABDULLAH BALALA, MALAKPET CONSTITUENCY) :جناب احمد بن عبداللہ بلالہ

اسپیکر صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے بات کرنے کے لئے وقت دیا۔ ابھی ہمارے ہوم منسٹر صاحب نے کمانڈ اینڈ کنٹرول سنٹر، پولیس اسٹیشنس کے مڈرنائزیشن وغیرہ کے بارے میں تفصیل سے بیان کیا۔ اس موقع سے فائدہ اٹھاتے ہوئے میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ سعید آباد، فلک نما، سنتوش نگر، شاہ علی بنڈہ، چنچلگوڑا، گوشہ محل پولیس اسٹیشن، پرانا شہر، ملکپیٹ، آصف نگر، کاٹھم پور وہ ان تمام مقامات پر نئے پولیس اسٹیشنس بنائے جا رہے ہیں جہاں پر 80% فیصد کام مکمل ہو چکا ہے، اور باقی 20% کام کی وجہ سے ان پولیس اسٹیشنس کا افتتاح رکا ہوا ہے۔ میں آپ سے گزارش کروں گا کہ آپ کنٹراکٹرس کو ہدایت دے کر فوری اس کام کو مکمل کروائیے۔ سعید آباد پولیس اسٹیشن کے تعمیراتی کاموں کے جاری رہنے کی وجہ سے کمیونٹی ہال جو رہائشی علاقہ میں ہے وہاں پر اس پولیس اسٹیشن کو منتقل کیا گیا ہے جس کی وجہ سے اس علاقہ کے تمام لوگوں کو تکلیف ہو رہی ہے۔ آپ فوری فنڈ جاری کر کے ان پولیس اسٹیشنس کا کام مکمل کروائیے تاکہ جلد سے جلد ان کا افتتاح کیا جا سکے۔

(JANAB MOHAMMED MAHMOOD ALI) :جناب محمد محمود علی

اسپیکر صاحب! جیسا کہ ابھی ہمارے بلالہ صاحب نے کہا، ہمارے سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد کئی پولیس اسٹیشنس کو modernize کیا۔ حیدرآباد میں کئی مقامات پر نئے پولیس اسٹیشنس بن رہے ہیں۔ سعید آباد، چارمینار، یاقوت پورہ اور دیگر پولیس اسٹیشنس کا، جیسا کہ آپ نے کہا 70-80% کام ہو چکا ہے۔ کورونا کی وجہ سے کام میں تھوڑی سی تاخیر ہو رہی ہے۔ بہت جلد ان کاموں کو مکمل کر دیا جائے گا۔

MR.SPEAKER :- Remaining questions are postponed.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్ :- మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు లేకపోవడం వలన నిరుద్యోగులు పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

Now, Zero Hour. దయచేసి గౌరవ సభ్యులు జీరో అవర్‌కు సంబంధించి చాలా పెద్ద లిస్టు ఇచ్చారు. కానీ అరగంటలోనే జీరో అవర్ పూర్తి చేయాలి. దాని తరువాత బిల్లుల మీద చర్చ ఉంటుంది. కాబట్టి దయచేసి గౌరవ సభ్యులు అడిగేది క్లుప్తంగా, సూటిగా అడిగితే మంత్రులు జవాబు చెబుతారు. గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు.

(ఈ దశలో గౌరవ కాంగ్రెస్ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు డి.శ్రీధర్‌బాబు గారు వాయిదా ప్రతిపాదన మీద చర్చకు అనుమతించాలని వారి స్థానాలలో నిలబడి సభాపతిగారిని కోరసాగారు)

అందాల్సిన అవసరమున్నది. దానిని వ్యాప్‌కో సంస్థ సర్వే నిర్వహించడం ఆ తరువాత ఇతర సంస్థలకు కూడా సర్వే కోసం ఆదేశించినట్లుగా మాకు సమాచారం ఉన్నది. కాబట్టి ఆ రిజర్వాయర్ల పనులను వెంటనే పూర్తిచేసి మా ప్రాంతం సస్యశ్యామలం కావడం కోసం ఎంత సమయం పడుతుందని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అదే విధంగా KLI ఎక్స్‌టెన్షన్ ప్యాకేజ్ నెం.30 ద్వారా రెండు మండలాలకు సాగునీరు అందే అవకాశమున్నందున KLI ఎక్స్‌టెన్షన్ ఎప్పటివరకు పూర్తి అవుతుందనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వ్యవసాయమే ఆధారం అన్నట్లుగా ఉన్న ఈ తెలంగాణ ప్రాంతంలో అచ్చంపేట నియోజకవర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం. ప్రత్యేకంగా హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులు ఉంటారు. కాబట్టి వీరిని ప్రభుత్వం వెంటనే ఆదుకునేందుకు పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.20 ఉ. **డా. వి.యం. అబ్రహం**:- అధ్యక్షా, ఆలంపూర్ నియోజకవర్గం అన్ని నియోజకవర్గాల్లోకెల్లా వెనుకబడి ఉంది. ఈ మధ్యలో కురిసినటువంటి అధిక వర్షాల ద్వారా చాలా చోట్ల రోడ్లు నాశనం అయి రవాణాకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి, కలుకుంట్ల – బూడిదపాడు రోడ్డు, పెద్ద ధన్వాడ రోడ్లు, చాల డ్యామేజ్ అయ్యాయి. వాటికి వెంటనే మరమ్మత్తులు చేయించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. అబ్రహం గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వై. అంజయ్య :- అధ్యక్షా, భారతదేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల సంఖ్య, పశు సంపద పెరిగిందని వార్తలు వచ్చినందుకు సంతోషిస్తున్నాం. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కొరకు చాలామంది ఇప్పటికే డి.డి. కట్టి ఉన్నారు. కాబట్టి, వారికి వెంటనే గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా కొంతమందికి విజయడైరీకి పాలు సరఫరా చేసే నిమిత్తం పశువులను అందజేయడం జరిగింది. అందులో కొన్ని చనిపోయాయి. కానీ, ఆ చనిపోయిన పశువులకు బీమా క్లెయిమ్ కావడం లేదు, వెంటనే వాటికి బీమా ఇప్పించాలని కోరుతున్నాను. అదే విధంగా రెండవ విడతగా పశువులను పొందేందుకు డి.డి.లను కట్టిన వారికి కూడా వెంటనే పశువులను ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ వై.అంజయ్య గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వీలైనంత తొందరలో సదరు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

جناب سید احمد پاشا قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! حکومت کی جانب سے بیواؤں، معمرین اور معذورین کو جو پنشن دی جاتی ہے، بہت سارے منڈلوں میں اس سلسلہ میں بے قاعدگیاں ہیں اور کچھ درخواستیں زیر التوا ہیں۔ میں کہنا چاہتا ہوں کہ لاک ڈاؤن کے بعد سے عوام معاشی طور پر بہت پریشان ہے۔ اس لئے ضروری ہے کہ بیواؤں، معمرین اور معذورین کے جتنے بھی پنشنس ہیں، انہیں فوری جاری کرنے کے لئے احکامات دیے جائیں۔ آج کی لوگ پنشن کے منتظر ہیں۔ جو درخواستیں زیر التوا ہیں، اگر ان کی تحقیقات کرکے ان کو منظور کیا جائے تو غریبوں کا کافی فائدہ ہوگا کیونکہ لاک ڈاؤن کے بعد سے اب تک کچھ منڈل میں تقسیم ہوئے اور کچھ بھی تقسیم ہونا باقی ہیں۔ معذورین کے وظیفوں میں بھی کافی تاخیر ہورہی ہے۔ اگر جلد سے جلد ان احکامات کو جاری کیا جائے تو میں سمجھتا ہوں کہ غریبوں کو اس سے کافی فائدہ ہوگا۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): معزز رکن اسمبلی سید احمد پاشا قادری صاحب نے جو کہا ہے، اس کو نوٹ کرلیا گیا ہے۔ بہت جلد اس پر عمل کیا جائے گا۔

శ్రీ రేగా కాంతారావు: అధ్యక్షా, ప్రతి సంవత్సరం వచ్చేటువంటి తుఫానుల వల్ల గానీ, అకాలంగా కురిసేటువంటి వర్షాల కారణంగా గానీ గోదావరి నదీ తీర ప్రాంతాల్లో ఉన్నటువంటి అనేక గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. అలాగే భద్రాద్రి జిల్లాలోని పినపాక నియోజకవర్గం మరియు భద్రాచలం నియోజకవర్గంలోని అనేక గ్రామాలు నీట మునుగుతున్నాయి. ప్రభుత్వ పరంగా తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నాము తప్ప, శాశ్వత ప్రాతిపదికన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి, లోతట్టు ప్రాంతాల్లో ముంపునకు గురవుతున్నటువంటి గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదిక మీద రెండు పడక గదుల గృహ సముదాయాలు నిర్మించినట్లయితే అటువంటి పరిస్థితుల నుండి వారు బయటపడేటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి, తప్పకుండా ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాల్సిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి: గౌరవ సభ్యులు శ్రీ రేగా కాంతారావు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె. మహేష్ రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టాలని ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రి గారిని ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి గారు తీసుకువచ్చిన సంస్కరణలతో ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇంటర్‌మీడియట్ తరువాత డిగ్రీ చదవడం కూడా చాలా ముఖ్యం. అధ్యక్షా, మా వికారాబాద్ జిల్లాలో డిగ్రీ కళాశాల లేదు. అదేవిధంగా పరిగిలో కూడా ఆ తీవ్రత చాలా ఉంది. సంబంధిత విద్యాశాఖ మంత్రివర్యులు మా జిల్లాకు చెందినవారే, వారికి కూడా ఈ అంశం తెలుసు. కాబట్టి, వచ్చే అకాడమిక్ సంవత్సరంలో నైనా పరిగిలో డిగ్రీ కళాశాల ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఒక పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ మహేష్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి డి. అనసూయ :- అధ్యక్షా, మొన్న 10వ తేదీన తెలంగాణ నాగులు అనేటువంటి ఉద్యమ కారుడు అసెంబ్లీ ఎదురుగానే కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేశాడు. మొన్న ఉస్మానియా ఆసుపత్రిలో వారు చనిపోవడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సాక్షాత్తు హోంమంత్రివర్యులు కూడా ఇక్కడ ఉన్నారు. కాబట్టి, దానిమీద వారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. ఆయన చనిపోతే కనీసం అక్కడ లోకల్‌గా ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు గానీ, ఉద్యమకారులు, మంత్రులెవరూ కూడా అక్కడకు వెళ్లి వారికి నివాళులు అర్పించలేని పరిస్థితిలో తెలంగాణ ఉంది. ఇంతమంది శాసనసభ్యులు ఉన్నటువంటి మన కార్యాలయం ఎదురుగానే జరిగినటువంటి సంఘటనను పరిగణనలోకి తీసుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ, వారికి నివాళులు అర్పిస్తున్నాను.

(గౌరవ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, ఈ 60 రోజుల లాక్‌డౌన్ సమయంలో కరోణ సృష్టించినటువంటి బీభత్సం వల్ల సిఆర్‌టిలు, విద్యా వాలంటీర్లు, చిరు వ్యాపారులు, ఆటో, క్యాబ్ డ్రైవర్స్ ఇలా అనేకమంది మీద తీవ్రమైనటువంటి ప్రభావం పడింది. వారందరినీ ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కోరుతున్నాను.

(అధికార సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, నేను అదే మాట్లాడుతున్నాను. గౌరవ శాసనసభ్యులు అతనికి కనీసం నివాళులు అర్పించలేనంత బిజీగా ఉన్నారు. నేనేమి అనడం లేదు. వారిని ఆదుకోవాలి, చనిపోయిన వారిని కనీసం గౌరవించాలని కోరుతున్నాను. చనిపోయిన వ్యక్తి పేరే తెలంగాణ నాగులు. నాకు వారు ఎవరో కూడా తెలియదు. కానీ, శాసనసభ కార్యాలయం ముందు ఇలా జరిగిందని తెలియగానే మేము అక్కడివెళ్లి చూస్తే ఆయన బాడీ మీద కూడా టిఆర్ఎస్ పార్టీ కండువానే ఉంది, కానీ టిఆర్ఎస్ శాసనసభ్యులెవరు అక్కడికి పోలేకపోయారు. ఉద్యమకారులను గౌరవించండి, వారు ఎందుకు చనిపోతున్నారో వారి యొక్క డిమాండ్స్ వినండి, వారి ఆవేదనను అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. మా గొంతును నొక్కితే ఏమి వస్తుంది సార్? మాకు అవకాశం ఎక్కడ ఇస్తున్నారు సార్? జీరో అవర్ లేదు, క్వశ్చన్ అవర్, లేదు, షార్ట్ డిస్‌కషన్ లేదు, ఇంకా ఎప్పుడు మాట్లాడాలి సార్? మాకు ఎప్పుడైనా అవకాశాలు ఇస్తున్నారా? వారే, ఆహా, ఓహో అనేవిధంగా డబ్బా కొట్టుకోవడానికే సరిపోతుంది తప్ప, ప్రజల సమస్యలు మాట్లాడడానికి మాకు ఏమైనా అవకాశాలు ఇస్తున్నారా సార్? అంతా బాగుంది అన్నాక ఇంకెందుకు మాట్లాడాలి సార్. బాగా లేనటువంటి బ్రతుకుల గురించి మాట్లాడడానికి వేదిక కావాలి అసెంబ్లీ. కానీ, అన్నీ బాగున్నాయని చెప్పుకోవడానికి చాలా వేదికలుంటాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అమ్మా ఒక్కనిమిషం.... అమ్మా ఒక్కనిమిషం .... స్పీకర్ చెప్పినా కూడా వినకుంటే ఎలా, జీరో అవర్‌లో అడగాల్సిన విషయాలను క్లుప్తంగా అడగండి, దీనిలో చర్చ ఉండదు. ఇంతింతసేపు మాట్లాడితే ఎలా అమ్మా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి అనసూయ గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా ఆ విషయంలో ప్రభుత్వం సానుభూతిగా అన్ని చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కె. మాణిక్ రావు :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, కేసిఆర్ గారు గౌరవ ముఖ్యమంత్రి అయిన తరువాత అన్ని రంగాల్లోని ప్రజలను ఆదుకుంటున్నారు. మొన్నటికి, మొన్ననే జిహెచ్ఎంసిలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగింది. సిఎంఆర్ఎఫ్‌ను, 108ను మరియు ఆరోగ్యశ్రీని కొనసాగిస్తున్నారు.

నా నియోజకవర్గంలోని జరాసంఘం మండలంలో 33 గ్రామ పంచాయితీలున్నాయి. ఇంచుమించు 45వేల జనాభా ఉంటుంది, అక్కడ ఏడు పడకల పిహెచ్‌సి ఉంది. అలాగే ఇక్కడ ఒక పుణ్యక్షేత్రం కూడా ఉంది. ఇక్కడికి మహారాష్ట్ర నుండి గానీ, కర్ణాటక నుండి గానీ చాలామంది వస్తుంటారు. కాబట్టి, ఇక్కడున్నటువంటి ఏడు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా నిర్మించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- గౌరవనీయులు జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.మాణిక్ రావు గారు చెప్పినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, దానిని పరిశీలిస్తాం.

11.30 ఉ. శ్రీ ఎస్. రవి శంకర్:- ధన్యవాదాలు అధ్యక్షా. మొట్ట మొదటగా గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేయడం చాలా సంతోషకరం. మా నియోజకవర్గం చాలామటుకు మెట్టప్రాంతం. గతంలో మహిళలు బీడీలు చేసుకుని బతికేవాళ్లు. 2014కి ముందు మా ప్రాంతం అంతా ఎడారిలాగా ఉండేది. ఇక్కడి నుండి బొంబాయి, బివండి, మస్కట్, దుబాయి వంటి చోట్లకి వలస వెళ్లి బతికేవారు. కాని అపర భగీరథుడిలా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఎడారిని తలపించే మా నియోజకవర్గాన్ని ఒకవైపు గాయత్రి పంప్‌హౌస్ ద్వారా, మరొకవైపు సముద్రాన్ని గుర్తుకువచ్చే విధంగా మిడ్ మానేరు, ఎస్సారెస్పి పునరుజ్జీవ పథకం ద్వారా సాగు నీటిని అందించారు. అలాగే మాకు రాంపూర్ పంప్‌హౌస్‌ను ఇచ్చినటువంటి ప్రదాత వారు.

అంతేకాకుండా, మొన్నటికి మొన్న వారు మమ్మల్ని స్వయంగా పిలిపించుకుని మీ ప్రాంతంలో ఒకవైపు వరద కాలువ, మరొక దిక్కు ఎస్సారెస్పి కెనాల్ ఉంది. అయినా చుక్క నీరు అందకుండా కొన్ని చోట్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, రూ.245 కోట్ల రూపాయలతో నాలుగు తూములను మాకు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేను వారికి మా నియోజకవర్గ ప్రజలు, రైతాంగం మరియు ప్రజాప్రతినిధుల పక్షాన శిరసు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా నారాయణ్‌పూర్ ప్రాజెక్టు ద్వారా గంగాధరం మండలం, రామడుగు మండలం, బోయినపల్లి మండలం, కొడిమెల మండలంలో కొన్ని చిన్నచిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల ఆయకట్టు వస్తుంది. అంతే కాకుండా మల్యాల మండలానికి ఎలాంటి నీరు వచ్చే అవకాశం లేదు కనుక అక్కడ లిఫ్టులను మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- గౌరవ సభ్యులు శ్రీ సుంకె రవిశంకర్‌గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- పదిహేను నిమిషాలు టీ విరామం కోసం సభను వాయిదా వేయడమైనది.

(టీ విరామం కొరకు సభ ఉదయం 11.32 గంటలకు వాయిదా పడింది)

(The House re-assembled at 11:58 A.M.,)

11.50 ఉ. (Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER :- Please resume your seats. Now, I will take up the Government Bills. I request the Minister for Education to move the motion for taking into consideration, the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2020.

GOVERNMENT BILLS

SMT. P. SABITHA :- Speaker Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2020, be taken into consideration".

MR. SPEAKER :- Motion moved. I request the Minister for Education to explain aims and objects and salient features of the Bill.

శ్రీమతి పి. సబిత (మహేశ్వరం) :- అధ్యక్షా, ఉన్నత విద్యారంగంలో నాణ్యమైన విద్య, పరిశోధనాత్మక బోధన, పరిశ్రమ సంబంధిత ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, వాటి విధుల నియంత్రణ తదితర నియమాలకు లోబడి 2018 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వ విద్యాలయాల స్థాపన మరియు నియంత్రణ చట్టం 2018, తీసుకురావడం జరిగింది. ఈ చట్టం జీ ఓఎమ్ఎస్ నెంబరు 17, ఉన్నత విద్యాశాఖ ద్వారా 15/07/2019 తేదీన అమలులోకి

రావడం జరిగింది. సదరు చట్టం ప్రకారం రాష్ట్రంలో ప్రైవేటు విశ్వ విద్యాలయాలను స్థాపించడానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించుటకు 20/04/2020 తేదీన సాధారణ పరిపాలన శాఖ ద్వారా జీ ఓఎమ్ఎస్ నెంబరు 797లో ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటి కొన్ని ప్రైవేటు విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు సిఫారసు చేసింది.

12.00 మ. ఈ సిఫారస్సులను తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయ చట్టం 2018 యొక్క సెక్షన్ 3 మరియు, సెక్షన్ 10 ప్రకారం మహేంద్ర విశ్వవిద్యాలయం, ఓక్లెన్ విశ్వవిద్యాలయం, వుల్లారెడ్డి విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్ విశ్వవిద్యాలయం, అనురాగ్ విశ్వవిద్యాలయాలను చట్టంలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పట్లో శాసనసభ సమావేశం కానందున తెలంగాణ రాష్ట్రప్రైవేటు విశ్వవిద్యాలయ చట్టం 2018ని సవరించుటకు ప్రభుత్వానికి అనివార్యమైనందున మే 20వతేదీన 2020నాడు సవరణలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయ చట్టం 2020ను గవర్నర్‌గారు ఆర్డినెన్స్ ద్వారా తేవడం జరిగింది. దీనిని 20.05.2020నాటికి తెలంగాణ గెజిట్‌లో ప్రచురించడమైనది. నేడు మీ ముందు ఉన్న బిల్లు ఆర్డినెన్స్ స్థానంలో ఉంచుటకు ఉద్దేశించినదని తెలియజేస్తున్నాను.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరికి నాణ్యమైన విద్య అందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నతవిద్యలో విస్తృతమైన అవకాశాలు కల్పించాలని, విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు లభించాలని ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలే కాకుండా ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని శాసనసభలో గతంలో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఆ సమయంలో ఈ విషయంపై చాలా విస్తృతమైన చర్చ కూడా జరిగింది. అన్ని రాజకీయపక్షాలకు సంబంధించిన గౌరవ సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. తెలంగాణలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. వీరందరూ ఉన్నత విద్య గురించి పక్క రాష్ట్రాల వైపు, విదేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవడం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి అందరికి విద్యను అందించాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రైవేటు విశ్వవిద్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించడం ద్వారా మన రాష్ట్రంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య పెరుగుతుందని గ్లోబల్ ఎక్స్‌పోజర్‌కు అవకాశం ఉంటుందని భావించి బిల్లును గతంలో శాసనసభలో ఆమోదించడం జరిగింది. ప్రైవేటు విశ్వవిద్యాలయం ఏర్పాటులో తెలంగాణ రాష్ట్రం 25వ స్థానంలో ఉన్నది. క్యాబినేట్ సబ్‌కమిటీ సిఫారసు చేసిన 5 విశ్వవిద్యాలయ పేర్లను చట్టంలో చేర్చాల్సి రావడం వల్ల ఆ సమయంలో సభ సమావేశం లేనందున ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. ఈ ఆర్డినెన్స్ స్థానంలో సవరణతో కూడిన బిల్లును ప్రవేశపెట్టినందున శాసనసభలో మద్దతు తెలిపి ఆమోదించాలని కోరుతున్నాను.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN): اسپیکر صاحب! ایجوکیشن منسٹر صاحب کی جانب سے آج پانچ خانگی یونیورسٹیز کے تعلق سے جو بل پیش کیا گیا ہے، ہم ایم آئی ایم کی جانب سے اس بل کی تائید کرتے ہیں۔ ہمارے کچھ سوالات ہیں جو میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں۔ حکومت تلنگانہ کے قواعد کے مطابق طلبہ کو یونیورسٹیز میں ایس سی، ایس ٹی اور بی سی کے تحت جو تخفیفات دیئے جاتے ہیں، کیا ان ہی قواعد کے مطابق ان خانگی یونیورسٹیز میں بھی طلبہ کو داخلہ دیا جائے گا؟ اسی طرح کلچرس کے بھی categories ہوتے ہیں، جن کے تحت ان کا تقرر کیا جاتا ہے، جیسے ایس سی، ایس ٹی اور بی سی category کے تحت ان کا تقرر کیا جاتا ہے۔ کیا حکومت تلنگانہ کے قواعد کے مطابق ان پانچ خانگی یونیورسٹیز میں بھی ان کا تقرر کیا جائے گا؟ یہ میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں۔ شکریہ۔

శ్రీ ఎస్.రాజేందర్ రెడ్డి (నారాయణ్‌పేట్) :- తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అతి పురాతమైన విశ్వవిద్యాలయాలు. మన దేశం నుండే విశ్వవిద్యాలయాలు మొదలయ్యాయని చరిత్ర మనకు తెలియజేస్తున్నది. ఆ రెండు విశ్వవిద్యాలయాలు కూడా భారతదేశంపై జరిగిన దురాక్రమణల చేత నాశనం అయ్యాయని అందరికి తెలుసు. బ్రిటీషు పరిపాలనలో మొదట 1857వ సంవత్సరంలో మూడు విశ్వవిద్యాలయాలు భారతదేశంలో మెదలుపెట్టడం జరిగింది. అవి కలకత్తా, బొంబాయి, మద్రాస్ విశ్వవిద్యాలయాలు మొదలగునవి, మళ్లీ 30 సంవత్సరాల తర్వాత నార్త్ ఇండియాలో అలహాబాద్ విశ్వవిద్యాలయం కూడా బ్రిటీషు ప్రభుత్వం ఉన్నప్పుడే మొదలుపెట్టడం జరిగింది. 1953వ సంవత్సరంలో భారతదేశ ప్రభుత్వం విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషన్‌ను ఏర్పాటు చేసి కొత్త విశ్వవిద్యాలయాలను ఓపెన్ చేయాలంటే ఎలా ఉండాలి ఏ ప్రాతిపదిక మీద వాటిని మొదలుపెట్టాలి వాటిని ఎలా రెగ్యులేట్ చేయాలి దాని స్టాండర్డ్స్ ఏమి ఉండాలి అని పర్మిషన్ ఇచ్చే మరియు రెగ్యులేట్ చేసే అథారిటీని విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషన్‌కు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత భారతదేశ జనాభాను ఉద్దేశించి పోటీతత్వాన్ని దృష్టిలో పెట్టుకుని భారతప్రభుత్వాలు డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు కూడా మనం

అవకాశం కల్పించాలి. అలాగైతేనే ఎడ్యుకేషన్‌లో కాంపిటీషన్ పెరుగుతుంది. మనం కూడా క్వాలిటీ విద్యార్థులను, క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను, రీసర్చ్ ఓరిఎంటెడ్ ఎడ్యుకేషన్‌ను కూడా ప్రపంచ స్థాయిలో చేర్చాలని వాళ్లు ఉద్దేశించి డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు కూడా పర్మిషన్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం ఆలోచించి ఆ సమయంలో వాళ్లకు కూడా పర్మిషన్లు ఇవ్వాలని ఆలోచన చేశారు.

భారతదేశంలో ఇప్పటివరకు దాదాపు 950 విశ్వవిద్యాలయాలున్నాయి. కేంద్రప్రభుత్వం చేత స్థాపించబడి వాళ్ల పరిపాలన నడిచే విశ్వవిద్యాలయాలు దాదాపు 53 అయితే వివిధ రాష్ట్రాల పరిధిలో ఉన్నవి దాదాపు 412 విశ్వవిద్యాలయలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు 124, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు 361 మొత్తం భారతదేశంలో ఉన్నాయి. భారతదేశంలోని 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రస్థానం 25వ స్థానంలో ఉన్నది. పారుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో కూడా Even though the Capital was in Hyderabad, they managed to get more private deemed universities in that area. దాదాపు అక్కడ 35 విశ్వవిద్యాలయాలు ఉంటే 10 విశ్వవిద్యాలయాలు 2007వ సంవత్సరం తర్వాతే ప్రైవేటు రంగంలో మొదలు పెట్టడం జరిగింది.

12.10 మ. మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలో అప్పట్లోనే 65 ప్రైవేట్ యూనివర్శిటీలు ఉన్నాయి. తమిళనాడులో గత 12 సంవత్సరాలలో దాదాపు 51 యూనివర్శిటీలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2001వ సంవత్సరంలో 'ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' ఏర్పాటుకి మన హైదరాబాద్‌లో అనుమతి ఇచ్చారు. ఆ తర్వాత 2007వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గీతం యూనివర్శిటీ, 2008లో ఇక్ఫాయ్ యూనివర్శిటీ, విజ్ఞాన్ యూనివర్శిటీలు, 2009లో కెఎల్ యూనివర్శిటీలు అని మొత్తం ఐదు ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్శిటీలకు మన హైదరాబాద్‌లో అనుమతి ఇవ్వడం జరిగింది.

ఇప్పుడు ఉన్న పరిస్థితులు గాని చూసినట్లయితే, ప్రపంచంలోనే భారతదేశంలో యువత ఎక్కువ శాతంగా ఉంది. నీట్, జెఇఇ ఎగ్జామ్స్‌లో గాని, లేకపోతే ఇతర పోటీ పరీక్షల్లో సీటు దొరకని ఎంతోమంది విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఇంతకుముందే విద్యాశాఖ మంత్రి గారు చెప్పారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, పక్కరాష్ట్రాలకుగాని, ఇతర దేశాలకు గాని వెళ్లడం అనేది వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. విద్యను అభ్యసించడం కోసం చైనాకు వెళ్లిన మన భారతీయులు అక్కడ కరోనా వైరస్ విజృంభించడం వల్ల చదువును మధ్యలోనే వదిలివేసి తిరిగి రావడం జరిగిందని మనం వార్తా పత్రికల్లో చూశాం. అమెరికన్ యూనివర్శిటీలు అడ్మిషన్లు తీసుకుని కూడా ఇవ్వాళ వారికి వీసాలు ఇవ్వడం లేదు. ఆన్‌లైన్‌లో చేసే వారికి మేము ఇవ్వము, రెగ్యులర్ క్లాసెస్ అటెండ్ చేస్తేనే ఇస్తామని చెప్పి, ఇబ్బంది పెట్టిన విషయం మనందరికీ తెలిసిందే. ఈనాడు ప్రైవేటు యూనివర్శిటీలు విద్యా వ్యాపారం చేస్తున్నాయని, లేకపోతే వీటి క్వాలిటీ మరియు ప్రమాణాల గురించి చాలా మంది ఆలోచన చేస్తున్నారు.

ఈరోజు ప్రపంచంలో టాప్ 25 యూనివర్శిటీలు ఉంటే, అందులో 24 ప్రైవేటు యూనివర్శిటీలున్నాయి. Massachusetts Institute of Technology (MIT), Stanford University, Harvard University, California Institute of Technology, Yale University, Imperial College London, University of Cambridge, University of Oxford, Cornell University, National University of Singapore (NUS). Thus, whichever University we may see, all the top Universities of the World are under Private Organizations. They have excelled in Knowledge. They have excelled in Research.

ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ వారు కోవిడ్ 19 వ్యాక్సిన్‌ను కంపెనీలతో అలైన్‌మెంట్ చేసుకుని అభివృద్ధి చేసే పరిస్థితుల్లో ఉన్నారు. మన భారతదేశంలో డీమ్డ్ మరియు ప్రైవేట్ యూనివర్శిటీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వం దానిని గుర్తించి సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, సెంటర్స్ ఆఫ్ నాలెడ్జ్‌లను మనం ప్రైవేటు వారికి ఇచ్చి, అత్యుత్తమ ప్రమాణాలతో మొదలుపెడితే బాగుంటుందని ఆలోచన చేయడం జరిగింది. అవి మన భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈరోజు టాప్ 20 యూనివర్శిటీలు తీసుకుంటే, 9 Universities are from Private, may be, Marsimondi Institute of Management and Higher Studies, Bombay, VIT, Vellore, Amity University, Birla Institute of Technology, Pilani, Amrutha Viswa Vidyalayam, Manipal Academy of Higher Education, SRM Institute of Science and Technology, Lovely Professional Institute. అలాగే మన హైదరాబాద్‌లో ఉన్న ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి కూడా టాప్ 20 యూనివర్శిటిలలో ఒకటిగా ఉంది.

టాప్ 20 యూనివర్శిటీలలో 11 ప్రైవేటు యూనివర్శిటీలు, 6 ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఐఐటి)కి సంబంధించినవి. కాని అవి రెగ్యులర్ యూనివర్శిటీలు కావు. రెండు మాత్రం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ బాంబే యూనివర్శిటీలు. రెండు యూనివర్శిటీలు టాప్ 20 యూనివర్శిటీల్లో ఉన్నాయి. అవి 1. యూనివర్శిటీ ఆఫ్ ఢిల్లీ, 2. జవహర్‌లాల్ నెహ్రు యూనివర్శిటీ. ఈ రెండూ కూడా సెంట్రల్ ఫండ్స్‌తో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇనిస్టిట్యూషన్స్. అన్ని చోట్ల ఈ ప్రైవేటు, డీమ్డ్ యూనివర్శిటీలు బాగా పని చేస్తున్నాయి. They are doing the wonderful job and they are contributing a lot to the education system of our Country.

యూనివర్శిటీల విషయంలో మనం ఏ స్థాయికి దిగజారామో అనేది చెప్పాల్సిన అవసరముంది. విద్యా శాఖ మంత్రి గారు కూడా వినాల్సిన అవసరముంది. యూనివర్శిటీ అనేది ఒక సెంటర్ ఆఫ్ నాలెడ్జ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్. అక్కడికి వెళితే మనకు దొరకని విజ్ఞానం లేదా ఐచ్ఛికం అంటూ ఉండకూడదు. రీసెర్చ్ అనేది పూర్తిగా ఉంటేనే ప్రపంచ వ్యాప్తంగా మనం పోటీలో పాల్గొనగలుగుతాం. మన ఇండియా మొత్తం చూసినట్లయితే ప్రపంచంలోని టాప్ 25 యూనివర్శిటీల్లో ఒకటి కూడా రాదు.

130 కోట్ల జనాభా ఉన్న మన భారతదేశంలో ఎడ్యుకేషన్ సిస్టం రోజు రోజుకు దారుణంగా పడిపోతుంది. దాన్ని మళ్లీ పెంచాల్సిన అవసరం ఎంతో ఉంది. యూనివర్సిటీ అంటే ఒక అఫిలియేషన్, అడ్మిషన్, ఎగ్జామినేషన్. They don't do any other thing. ఒక నాలెడ్జ్, రీసెర్చ్ గాని, వర్క్‌షాప్, సెమినార్స్ గాని, స్టూడెంట్స్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాం గాని, లేకపోతే ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాం అని గాని ఎక్కడా మనకు కనిపించదు. అది కూడా అఫిలియేషన్, అడ్మిషన్, ఎగ్జామినేషన్. అఫిలియేషన్ విషయంలో కూడా జోక్యం చేసుకుని కోర్టే నడిపిస్తుంది. అడ్మిషన్ విషయంలో కూడా ఏ తేదికి, ఏ అడ్మిషన్ ఎవరికి ఇవ్వాలని కోర్టే నిర్ణయిస్తుంది. ఎగ్జామినేషన్ విషయంలో పలాన ఎగ్జామ్ ఇప్పుడు వద్దు, దీనిని పోస్ట్‌పోన్ చేయండి, పిల్లలకు ఇబ్బందవుతుందని మళ్లీ కోర్టే నిర్ణయిస్తుంది. Where is Autonomy for the Universities which really want to do excellent job in the Education System? Affiliation, Admission and Examination - These three things can be done by any MRO Office.

అధ్యక్షా, ఒక యూనివర్శిటీ అంటే రీసెర్చ్ ఓరియెంటెడ్‌గా ఉండాలి. ఇండస్ట్రీ అకాడమిక్ ఒక కోలాబరేషన్ ఉండాలి, స్టూడెంట్స్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాం ఉండాలి. ప్రపంచంలో జరుగుతున్న మార్పులు తెలుసుకోవడానికి, వేరే యూనివర్శిటీలకు వెళ్లి మనం ఫ్యాకల్టీని పిలవాలి. మన ఫ్యాకల్టీని అక్కడికి పంపించాలి. అప్పుడే ఎడ్యుకేషన్, రీసెర్చ్ అనేది పెరుగుతుంది. కాకపోతే దీనికి చాలా డబ్బులు అవసరమవుతాయి. ఈరోజు అమెరికాలో ఉన్న యూనివర్శిటీలు, పెద్దకంపెనీలు, మంచి పొజిషన్స్‌లో ఉన్న పూర్వ విద్యార్థులు కోటాను కోట్ల డాలర్లు డొనేట్ చేస్తారు. Why they donate? They do some good research work and they give back the product to the company. That is the reason why companies will invest a lot of money in those Universities. ఇవ్వాళ మనకు ఆ పరిస్థితి లేదు. ఈరోజు నేను ఒక ఫారిన్ గెస్ట్‌ను పిలవాలని అనుకున్నా ఇక్కడ నాకు ప్రభుత్వ అనుమతి గాని, యూనివర్శిటీ అనుమతి గాని, లేకపోతే యుజిసి అనుమతి గాని కావలసి ఉంటుంది. లేదా స్టూడెంట్స్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాం చేయాలనుకున్నా వీళ్లందరి అనుమతి కావాలి. కరిక్యూలమ్ చేంజ్ చేయడానికి వీలు లేదు. డీమ్డ్ యూనివర్శిటీలకు గాని, ప్రైవేటు యూనివర్శిటీలకు గాని స్వయంప్రతిపత్తి ఉంటుంది. Directly they can enter into the Agreement with the best Foreign Universities. They can send their students for the Exchange Program, they can send their staff for the Faculty Exchange Program, they can call, they can invite and they can also tie up with some industries and they can deliver some research product to those Industries and in turn get back a lot of funds for the purpose of conducting research.

ఒక మంచి విధానం అనుసరించడం వల్ల ప్రైవేటు యూనివర్శిటీలు మంచి పొజిషన్‌లో వచ్చి, గుర్తింపును పొందాయి. ఆనాడు పి.వి. నరసింహారావు గారు సంస్కరణలు ప్రవేశపెట్టిన సమయంలో అర్జున్‌సింగ్ గారు హెచ్ఆర్డి మినిస్టర్‌గా ఉన్నప్పుడు వీలైనంత ఎక్కువగా డీమ్డ్ యూనివర్శిటీలకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ సమయంలో వారికి కొద్దిగా చెడ్డ పేరు వచ్చిన సంగతి అందరికీ తెలుసు. మీరు కూడా పేపర్లో చదివే ఉంటారు. ఇవ్వాళ మన పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో 39 ప్రైవేటు యూనివర్శిటీలు ఉన్నాయి. చిన్న రాష్ట్రమైన పంజాబ్‌లో ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్శిటీలు కలిపి 17 ఉన్నాయి. రాజస్థాన్‌లో ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్శిటీలు కలిపి 58 ఉన్నాయి. విద్యా రంగంలో మనం

ఎంతో వెనుకబడి పోయాం. ముఖ్యమంత్రి గారు కూడా ఎన్నోసార్లు అన్నారు. కేరళ మంత్రి గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఇలా అన్నారు – తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో చాలా అభివృద్ధి సాధించింది, కాని విద్యా రంగంలో మాత్రం చాలా వెనుకబడిపోయింది. అక్షరాస్యత కేవలం 62 శాతమే ఉంది. దాన్ని ఎందుకు మీరు ఇంప్రూవ్ చేయరు అని అన్నప్పుడు నాకు చాలా బాధగా అనిపించిందని ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పడం జరిగింది. ఈ నాలుగైదు సంవత్సరాలలో అక్షరాస్యత 62 శాతం నుండి 67 శాతానికి పెరగడం జరిగింది.

623 గురుకుల పాఠశాలలు ప్రారంభించి అందులో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగింది. ఈనాడు విద్యకు ప్రాధాన్యత పెరిగింది అంటే, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక విజనరి సిఎం గారు దొరికారు కాబట్టే విద్యారంగం విషయంలో ఆలోచన చేయడం జరిగింది. మనం కూడా విద్యారంగాన్ని ముందుకు తీసుకు వెళ్లాలంటే ఎక్కువ యూనివర్శిటీలు ఉండాలి. దానికి ఒక ప్రైవేటేజేషన్ గాని, ప్రైవేట్ పార్టిసిపేషన్ గాని ఉండాలి. అప్పుడే విద్యా ప్రమాణాలు పెరగడానికి ఒక అవకాశముంటుంది. ఇవ్వాళ దానికోసం ప్రైవేట్ యూనివర్శిటీ బిల్లు అనే ఒక చట్టాన్ని తీసుకువచ్చి సభలో ప్రవేశపెట్టడం జరిగింది.

12.20 మ. ఈరోజు చట్టం తీసుకువచ్చి సభముందు వుంచారు. మన యూత్ శాతం ఎలా ఉందని పక్క రాష్ట్రాలు కూడా I am not talking about the regular universities. I am talking only about private and deemed universities. తమిళనాడులో 28 ఉన్నాయి. కర్ణాటకలో 32 ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్సిటిలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 37 ఉన్నాయి. చిన్నరాష్ట్రం ఉత్తరాఖండ్‌లో 22 ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్సిటిలు ఉన్నాయి. గుజరాత్‌లో 45 ప్రైవేటు యూనివర్సిటిలు ఉన్నాయి. Sri Azim Prem Ji told that he is ready to invest funds worth forty thousand crores rupees for University in Kerala State. Definitely that State is going to benefit so much as far as educational sector is concerned. Moreover, HCL Technologies owner, Shiv Nadar also opened a private university in Uttar Pradesh. మనం కుడా Reliance, HCL, Wipro, Infosys లాంటి పెద్ద పెద్ద కంపెనీలను మనం ఆహ్వానించాలి. మనం వారికి ప్రోత్సాహం ఇచ్చి విద్యా ప్రమాణాలను తెలంగాణ కేవలం ఫార్మా హబ్ లేదా టెక్నాలజీ హబ్, సాఫ్ట్‌వేర్ అనే కాకుండా ఎడ్యుకేషన్ హబ్ కావాలని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఈరోజు బెంగళూరు టాప్‌లో సాఫ్ట్‌వేర్ ఇండ్రస్ట్రీలో భారతదేశంలో క్యాపిటల్ అయింది. ఎందుకో మనం ఒకసారి ఆలోచించాలి. That was possible only because of the private engineering colleges' contribution that made Bangalore city, the capital of software industry in the country. They have contributed so much and that is the reason why through you, I am requesting the Hon'ble Minister and the Government to encourage private universities. కొద్దిగా ఆలస్యమైన సరే ఈసారి వాక్సన్, అనురాగ్, యస్ఆర్, మహేంద్ర, మల్లారెడ్డి ఐదు యూనివర్సిటిలు ఇచ్చారని గౌరవ మంత్రిగారు చెప్పారు.

నేను అవి కూడా చూశాను Very stringent rules have been made regarding minimum land or number of institutions to run or minimum corpus fund. ఏదైతే ప్రమాణాలు కరెక్టుగా ఉండి, కరెక్టు పీపుల్ దీనిలో ఎంటర్ అయితే మాత్రం చాలా చాలా బాగుంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని, క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది, ఒక హైపవర్ కమిటీ కూడా మీరు ఇచ్చారు. దానిని నుంచి ఒక మంచి Education institution కు మనం ప్రోత్సాహం ఇస్తే, తప్పకుండా ప్రపంచ స్థాయిలోని కంపెనీలు Oxford and Harward Universities were ready to open their centers in India but I don't know why they stopped. అటువంటి అవకాశాలు ఏమైనా ఉన్నా కూడా మనం ఇక్కడికి తీసుకువస్తే మన విద్యార్థులకు, మన యూత్‌కు ఉపయోగకరంగా ఉంటుంది. మనం కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను తీసుకువచ్చినట్లు ఉంటుంది. ప్రవేశ ప్రక్రియకు వేరే రాష్ట్రాలకు పోకుండా, వేరే దేశాల మీద ఆధారపడకుండా మన రాష్ట్రంలోనే మన విద్యార్థులకు ఇక్కడ సీట్లు దొరికే అవకాశం ఉంటుంది. Nowhere in the country there is a rule but in Telangana we have a rule wherein 25% of the admissions in private universities should be given only to Telangana State. అది చాలా శుభ సూచకం. From the bottom of my heart I am supporting this Bill and I request all the Members of this august House to support this Bill. Thereby, I am sure that we can produce best output in educational sector by which students can study in the best universities, get good jobs and also get good name to the country and State as well.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర శాసన సభలో ...

How many minutes Sir?

MR. SPEAKER :- Five minutes.

SRI D.SRIDHAR BABU :- Sir, I would like to give positive recommendations.

మిస్టర్ స్పీకర్ :- ఆ అయిదు నిమిషాల్లో పాజిటీవ్ recommendations ఇవ్వండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని) :- అధ్యక్షా, గౌరవ మంత్రి సబితా ఇంద్రారెడ్డిగారు సవరణను ప్రతిపాదిస్తూ, బిల్లు ప్రవేశ పెట్టడం, దానికి సంబంధించి ఈరోజు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఆవశ్యకత విషయంలో గత శాసన సభలో 2018వ సంవత్సరంలో పాస్ చేసిన బిల్లుకు సంబంధించి అనాడు గౌరవ సభ్యుల లేవనెత్తిన ప్రధానమైన అంశాలతో కూడుకుని, సమానత్వంతో కూడుకున్న విద్యా బోధన జరగాలి, ఈక్విటీని తీసుకురావాలి అనే ప్రధానమైన అంశం మాట్లాడినప్పుడు అప్పటి ఉప ముఖ్యమంత్రి Education portfolio చూస్తున్న కడియం శ్రీహరి గారు, ఈనాడు మంత్రిగారు చెప్పినట్లు విద్యాబోధన మెరుగు పరచడానికి, పరిశోధనను మెరుగుపరచడానికి విద్యావకాశాలు ఈ పోటి ప్రపంచంలో మన రాష్ట్ర విద్యార్థులకు కల్పించాలని చెప్పడం జరిగింది. మేము అడుగుతున్నాం అధక్షా, ఈరోజు ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు సంబంధించి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అంశం గురించి మాట్లాడేటప్పుడు మేము ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే మీమాంస ఇక్కడ ఉంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 1528 ఖాళీలున్నాయని ఆనాడు మంత్రిగారు చెప్పారు. 1061 ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. బాల్కసుమన్‌గారు కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోనే చదివారు, సార్ మాలాంటి వారు, మీ లాంటి వారు, ముఖ్యమంత్రి లాంటి వారు, ప్రశాంత్ రెడ్డి లాంటి వారు అనేక మంది చదివారు. అనేక మంది నాయకులను ఇచ్చిన ఈ సమాజంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విషయంలో లోటుపాట్లు తెలియకుండా ప్రైవేటు విశ్వవిద్యాలయాల గురించి మాట్లాదాం అంటే ఎలా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ) :- అధ్యక్షా, గౌరవసభ్యులకు మరొక్కసారి నా రిక్వెస్ట్ ఈ రోజు బిల్లు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన బిల్లు. దీనిపై లోబడి మాట్లాడితే ఏమైనా అర్థవంతమైన చర్చ ఉంటుంది. సబ్జెక్ట్ డివియేట్ అవుతే, మరి మేము సుమారుగా ఇక్కడ వంద మంది ఉన్నాము, వారు ఇద్దరు ఉన్నారు. అర్థవంతమైన చర్చ జరగదు. మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నాము. దయచేసి సబ్జెక్ట్‌కు లోబడి మాట్లాడమని చెప్పండి.

MR. SPEAKER :- I request Hon'ble Member not to quote any name.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, విశ్వవిదాలయాలకు వచ్చేవరకు మేము ఎక్కడ చదివామో, మాలాగే నాన్నగారు కూడా ఇదే శాసనసభలో ఉండే, మేము కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోనే చదివాము.

(కొంత మంది అధికార పార్టీ సభ్యులు మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారని అడుగగా)

పిల్లల గురించి చెబుతాను. I will definitely answer your question when I come to school education. This is regarding higher education and we stand accountable. అధక్షా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల గురించి ఒక్కటే అడుగుతున్నాను. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పటిష్టం చేస్తూ, ప్రైవేట్ యునివర్సీటిస్‌కి అనుమతిస్తూ – ఇక్కడ కీలకమైన అంశం డిమాండ్ సప్లైకి సంబంధించి, డిమాండ్ ఎక్కువ ఉన్నప్పుడు, సప్లై తక్కువ ఉన్నప్పుడు మీరు చేసిన ఈ ప్రతిపాదన definitely, we all appreciate. ఇక్కడ డిమాండ్‌కు సంబంధించి అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న పేద వర్గాలకు సంబంధించి, చదువుకోవాలన్న తపన ఉన్న విద్యార్థులకు సంబంధించి, అక్కడ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అన్ని కోర్సులతో ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ మంత్రిగా మీరు అనేక సందర్భాలో చూశారు. శాసన సభ్యులుగా చూశారు. మీ నిజామాబాద్ ప్రభుత్వ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంశాలను ప్రతిసారి రివ్యూ చేస్తుంటారు, పరిశీలను చేస్తుంటారు. ఈరోజు ఉస్మానియా, కాకతీయ, శాతావాహన విశ్వవిద్యాలయాలు వాటికి సంబంధించి పటిష్టం చేయాలంటే ఆధ్యాపకులను, ప్రొఫెసర్స్‌ను, అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌తో పాటు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు సంబంధించి, రిసెర్చ్‌తోపాటు రాబోయే కాలంలో I.T., savvy పూర్తిస్థాయిలో విద్యార్థుల్లో ఒక క్రమేణా ముందుకు పోతున్న తరుణంలో ఆ విధమైన గ్రంథాలయాలను ఏర్పాటు చేసి, ఈరోజు ప్రపంచ స్థాయిలో సోదరులు శాసన సభ్యులు చెప్పిన విధంగా హార్వర్డ్ గానీ, ఎమ్ఐటీ లాంటి అనేక

విశ్వవిద్యాలయాలకు సరిసమానంగా వారికి మీరు అన్ని విధాల నిధులు, విధులు కల్పించినట్లైతే ఉస్మానియా, కాకతీయ శాతావాహన, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాలు సరిసమానంగా ముందుకు పోయే అవకాశం ఉంది.

12.30 ము. ఆ విశ్వాసాన్ని ప్రకటించమని చెబుతున్నాం. మేము విశ్వవిద్యాలయాలకు సంబంధించి టీచింగ్ స్టాఫ్‌ని ఇవ్వం, గ్రాంట్స్ ఇవ్వం, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇవ్వం అని అంటే ఇక విశ్వవిద్యాలయాలు ఏవిధంగా పటిష్టం అవుతాయి? గౌరవ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఈ విశ్వవిద్యాలయాలకు ఇప్పటి వరకు వైస్ ఛాన్సలర్స్ లేరు. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్‌ని వైస్ ఛాన్సలర్స్‌గా నియమించి నడిపిస్తున్నారు. ఇంజినీరింగ్ కాలేజీలకు అడ్మినిస్ట్రేటర్స్ లేరు, ప్రిన్సిపల్స్ లేరు, తగిన స్టాఫ్ లేదు. మంథని జెఎన్‌టియుకి నిధులు లేవు. ప్రొఫెసర్స్ లేరు, స్టాఫ్ లేరు, అక్కడ విద్యార్థులందరూ ఇబ్బందులు పడుతున్నారు.

MR. SPEAKER :- Your allotted time is nearing completion. Please, conclude.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- ఎడ్యుకేషన్‌కి సంబంధించి టిఆర్ఎస్ పార్టీ కెజి టు పిజి ని తన మేనిఫెస్టోలో ప్రధానంగా పెట్టింది. Basic objective of this Government defeat అవుతోంది, ఒకసారి ఆలోచన చేయండి. ఎంత మంది పేద విద్యార్థులకు ఈ ప్రైవేటు యూనివర్శిటీలలో చదువులు అందుబాటులో ఉంటాయో చెప్పమనండి. ఎస్‌సి, ఎస్టీ, వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాలకు సంబంధించిన వాళ్లు, ఆర్థికంగా వెనుకబడిన వాళ్లు చదువుకోవాలంటే ఈరోజు ప్రభుత్వ యూనివర్శిటీలలో స్టాఫ్ లేరు. అకాడమిక్ ఎక్సలెన్స్ రావాలంటే సరైన ప్రొఫెసర్స్ ఉండరు. నేనొక రెండు విషయాలు చెబుతాను. ఇప్పుడు గ్రాంట్స్ లేవు. ప్రైవేటు యూనివర్శిటీల ఫీజులను మీరు ఏవిధంగా నియంత్రిస్తారు?

అడ్మిషన్స్, కోర్సులకు సంబంధించి ప్రైవేటు యూనివర్శిటీలలో లోకల్ రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. నిపుణుల కమిటీని వేశారు. ఆ గవర్నమెంట్ ఎక్స్‌పర్ట్స్ కమిటీకి ఇప్పటి వరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి, ఎవరెవరు అభ్యంతరాలు ఇవ్వడం జరిగింది? గవర్నింగ్ బాడీలో ఒక సెక్రటరీ స్థాయి ప్రభుత్వ అధికారిని మెంబరుగా వేస్తామన్నారు. అనుమతుల్లో భాగంగా మీరు ఇప్పటి వరకు ఐదు యూనివర్శిటీలకు పర్మిషన్స్ ఇచ్చారు. యాక్టపరంగా క్లాజు – 7 ప్రాజెక్టు రిపోర్టుకి సంబంధించి 23 ప్లస్ పేరామీటర్స్ ఉన్నాయి. ఎవరైతే యూనివర్శిటీలు పెట్టదలచుకున్నారో వాళ్లు ఈ 23 పేరామీటర్స్‌ని సాటిస్‌ఫై చేయవలసివుంటుంది. ఎంత మంది నుంచి మీకు ఈ ప్రాజెక్టు రిపోర్టులు వచ్చాయి? ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఏమిటో ఈ శాసన సభలో పెట్టండి. మీరు అనుమతిచ్చిన ఐదు యూనివర్శిటీలలో ముగ్గురు టిఆర్ఎస్‌కి సంబంధించిన ..

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, శ్రీధర్ బాబు గారు మంత్రిగా కూడా పని చేశారు. వారు సీనియర్ శాసనసభ్యులు. ఇలా పార్టీ పేర్లు చెప్పి వుట్టి వేయడం మంచి పద్ధతి కాదు. యూనివర్శిటీల ఏర్పాటుకు సంబంధించి ఎవరైతే అప్లికెంట్స్ ఉన్నారో వారి ప్రతిపాదనలు యుజిసి నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ఫ్రేములో ఉండి సాటిస్‌ఫై చేసిన వారికే పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. దీంట్లో పార్టీల పేర్లు తీసుకోవడం మంచి పద్ధతి కాదు, శ్రీధర్‌బాబు గారు తాను అన్న మాటలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

(ఈ దశలో తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు.)

MR.SPEAKER :- How long do you want to continue? ఇప్పటికే పది నిమిషాలు పూర్తయింది. గంటసేపు మాట్లాడుతారా? I have given you sufficient time. Please, conclude.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- Sir, I want to put the records straight. నేను యూనివర్శిటీల గురించే మాట్లాడుతున్నాను. నేను పేర్లు తీయడం లేదు. I do not want to take names. నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు అనుమతులు ఇచ్చిన ప్రైవేటు యూనివర్శిటీలు కోర్టు కేసుల్లో ఉన్న భూముల్లో, వివాదాస్పదమైన భూముల్లో ఏర్పాటు చేయబోతున్నారు. రేపొద్దున ఈ ప్రైవేటు యూనివర్శిటీలలో విద్యార్థులు ప్రవేశం పొందిన తర్వాత ఏదైనా ఇబ్బంది వస్తే వాటిని ఏవిధంగా అధిగమిస్తారు? మీరు ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ రికమెండేషన్స్‌ని ఈ సభలో పెట్టమనండి, మా డౌట్స్ అన్నీ క్లియర్ అవుతాయి.

Source of funds గురించి బిల్లులో అడిగారు. ఒక రోజు చూపించి, రెండో రోజు ఫండ్స్ విత్‌డ్రా చేసే అవకాశం ఉంటుంది. ఈ ప్రైవేటు యూనివర్శిటీలకు ఆర్థిక పరిపుష్టి ఉందని మీరు ఏవిధంగా కన్‌క్లూజన్‌కు వచ్చారో చెప్పండి. ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు, అసెస్‌మెంటు చేసిన వ్యాల్యుయేషన్ సభలో పెడితే తప్పేమి ఉంది? ఇక్కడ clash of interest వస్తోంది. This will come up before the Court of Law. When somebody is interested in one institution then how can the

same man be in the cabinet to take a decision? This may technically go wrong. Sir, I am just giving my suggestion. బిల్లును ప్రవేశపెట్టిన వారే కేబినెట్‌లో ఉండి నిర్ణయం తీసుకునే ఆస్కారం ఉన్నపుడు Will it stand the scrutiny of law? We have to vent this and try to move along with this. We have never opposed setting up of private universities. I just want to make my last point very clear that we need to strengthen the Government universities. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయండి, కావలసిన స్టాఫ్‌ని ఇవ్వండి. కావలసిన academic scholarsని ఇవ్వండి, నాన్ టీచింగ్ స్టాఫ్‌ని ఇవ్వండి, గ్రాంట్స్/ నిధులు ఇవ్వండి. విద్యార్థులకు ఒక నమ్మకాన్ని కలిగించండి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలనేవి they are manufacturers of intellectual capitalism అనే ఒక నమ్మకాన్ని కలిగించిన తర్వాత మీరు వందలాది ప్రైవేటు యూనివర్శిటీలు తీసుకొచ్చినా ఇబ్బంది లేదు.

12.40 మ. ఉదాహరణకు ఛత్తీస్‌ఘడ్‌లోని డీమ్డ్ యూనివర్సిటీల గురించి సుప్రీం కోర్టుకు వెళితే పూర్తి స్థాయిలో ఆల్ డీమ్డ్ యూనివర్సిటీస్ విషయంలో వారు తీసుకొచ్చిన చట్టాన్ని కొట్టివేయడం జరిగింది. I am just bringing it to the notice of the House and to the Hon'ble Minister so that further steps will be initiated. మంచి ఇంటలెక్చువల్ క్యాపిటల్ డెవలప్ కావాలని మాకు కూడా ఉన్నది. బైఫర్‌కేషన్ యాక్టు ప్రకారం ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ మైనింగ్ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అది పెండింగులో ఉన్నది. బిజెపి పార్టీ కేంద్రంలో ఇవ్వడం లేదనప్పుడు అందరం కలిసి పోరాటం చేసి సాధించుకుందాం.

డా.ఎమ్.సంజయ్ కుమార్ (జగిత్యాల) :- అధ్యక్షా, విద్య దాని ప్రాధాన్యత గురించి ఈనాడు ప్రపంచమంతా గుర్తించింది. ఏ దేశమైతే విద్యకు ప్రాధాన్యతనిచ్చిందో ఆ దేశాలే పురోగమించాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ కుటుంబాలైతే విద్యకు ప్రాధాన్యమిచ్చి చదువుకున్నాయో ఆ కుటుంబాలే బాగు పడ్డాయి. మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో గ్రామీణ వ్యవస్థలుంటాయి. చాలా రకాల వ్యవస్థలలో ఒక పర్టిక్యులర్ వ్యవస్థ నుంచి నా కుటుంబం కూడా వచ్చింది. మా గ్రామంలో మాది ఒకటే సామాజిక వర్గానికి చెందిన ఇళ్లు. మాకు ముగ్గురు తాతలు, ఒక ముత్తాత ఉంటే అందులో ఒకరు పోలీస్ పటేల్, ఒకరు మాజీ పటేల్ ఇంకొకరు అప్పుడు నిజాం గారు స్థాపించిన ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి 1950లో "లా" గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి 1957లో బద్దం ఎల్లారెడ్డి గారి మీద పోటీచేసి పార్లమెంటు మెంబరు అయ్యారు. అటువంటి సందర్భంలో వారికి పిల్లలు లేకపోతే వారి అన్న కొడుకు అయిన మా నాన్న గారిని అదే ఉస్మానియా యూనివర్సిటీలో 'లా' గ్రాడ్యుయేషన్‌లో జాయిన్ చేయడం జరిగింది. నాకు కొంచెం అవగాహన వచ్చిన తరువాత మా నాన్నగారు నన్ను ఉస్మానియా కళాశాలకు తీసుకెళ్లి ఈ కళాశాలలో మా నాన్న చదివారు, నేను కూడా చదివాను, మీరు కూడా చదవాలని చెప్పారు. నేను కూడా ఉస్మానియా అఫిలియేటెడ్ కళాశాల అయిన నిజాం కళాశాలలో చదివిన సందర్భంలో ప్రైవేటు కళాశాలలు వచ్చాయి. అప్పుడున్న ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు అనుమతినిచ్చింది. యూనివర్సిటీల గురించి ప్రతిపక్ష సభ్యులు బాధ పడుతున్నారు గానీ యూనివర్సిటీల కింద 90 శాతం అఫిలియేటెడ్, ప్రైవేటు కళాశాలలే నడుస్తున్నాయి. ఆ ప్రైవేటు కళాశాలలు వచ్చినందుకే నేను సిద్ధార్థ మెడికల్ కళాశాలలో చదువుకున్నాను.

మొన్న భట్టి విక్రమార్క గారు రెవెన్యూ బిల్లు చర్చ సందర్భంగా మాట్లాడుతూ.....

MR.SPEAKER :- Don't quote any name.

డా.ఎమ్.సంజయ్ కుమార్ :- వారి పిల్లలు కూడా అదే ప్రైవేట్ కళాశాలలో చదువుకున్నారు. అందువల్ల ప్రైవేటు వ్యవస్థకు వ్యతిరేకంగా మాట్లాడకూడదు. ఇప్పుడు ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, డిగ్రీ కళాశాలల వరకు ప్రైవేటైజేషన్ అయిపోయింది. ఇవ్వాళ పోస్టు గ్రాడ్యుయేట్స్ కావాలంటే కేవలం 16 శాతం మాత్రమే ఉన్నారు. 40 శాతం కావాలని ప్రపంచం చెబుతున్నది. కనీసం 30 శాతానికన్నా మనం రీచ్ కావాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలతోబాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాలు కూడా అవసరం. శ్రీధర్‌బాబు గారు చాలా చదువుకున్నవారు. వారు కూడా ఎన్నో దేశాలను సందర్శించి ఉంటారు. నేను కూడా చూశాను. మా అమ్మాయి లండన్‌లో చదువుతున్నప్పుడు నేను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీని సందర్శించడం జరిగింది. ఎలాగైతే మా నాన్న నాకు ఉస్మానియా యూనివర్సిటీని చూపించారో అదే మాదిరిగా నేను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీని చూడటంతోబాటు అక్కడి విద్యార్థుల పరిస్థితి ఏంటి, ఆ ఇన్‌స్టిట్యూషన్ ఎలా నడుస్తున్నదంటే 80 శాతం ట్యూషన్ ఫీజులతోనే నడుస్తున్నది. మిగతాది రీసర్చ్ గ్రాంటు కింద డిఫరెంట్, డిఫరెంట్ వాటి నుంచి ఫండింగ్ వస్తుంది.

అలాగే నేనొకసారి అమెరికా వెళ్లినప్పుడు I have visited Stanford University. మనం చదువుకున్న వాళ్ల కాబట్టి వివిధ విద్యా సంస్థలను చూడాలని అనుకుంటాము. ఆ యూనివర్సిటీలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన కుదురుపాక గ్రామానికి చెందిన ఒక అబ్బాయి ప్రవీణ్ రావు బిట్స్ పిలానీలో ఇంజనీరింగ్ పూర్తిచేసి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుతుంటే నేను అతనితో ఒక రోజంతా టైం స్పెండ్ చేయడంతోబాటు I have interacted with him. ప్రవీణ్ రావు మీరు సామాన్యమైన కుటుంబం నుంచి వచ్చారు, నువ్వు ఎలా ఈ యూనివర్సిటీకి రాగలిగావని అడిగితే నేను స్కాలర్‌షిప్పులతోనే చదివాను, ఇక్కడ చాలామంది రీసర్చ్ దాంట్లో చేరితే స్కాలర్‌షిప్పులు ఇస్తారు, ఆ ఫండింగుతోనే నేను చదువుకున్నానని చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు అనగానే కమర్షియల్ అని ఎందుకు అనుకోవాలి. Universities like Stanford are functioning with the aid and assistance of some donors and philanthropists. అలాగే డా.విజయ్ ఎల్లంటి అనే వ్యక్తి నేను వారి పేరు మెన్షన్ చేస్తున్నానంటే వట్టిగనే చేయడం లేదు. కోవిడ్ వచ్చిన తరువాత ప్రముఖ దినపత్రికలో వారి పేరు వచ్చింది. He is an Infectious Diseases Physician. He is born in Telangana. ఒక సామాన్య నేత కుటుంబానికి చెందిన అతను చికాగో రాష్ట్రంలోని లయోలా ప్రైవేటు యూనివర్సిటీలో జాయిన్ అయి స్కాలర్‌షిప్పుల మీద చదువుకొని ఒబామా గారి గ్లోబల్ హెల్త్ టీంలో he was one of the Members. ఇలాంటి గొప్ప వారందరూ ప్రయివేటు యూనివర్సిటీలలో స్కాలర్‌షిప్పులు పొంది చదువుకున్నవారే. వారు విదేశాలలో చదువుకొని ఇంత గొప్పవారుగా ఎదిగారు. గౌరవ సభ్యులు జోగు రామన్న గారి గ్రామం నుంచి కూడా గోపీనాథ్‌రెడ్డి గారు చాలా సామాన్య కుటుంబానికి చెందినవాడైనప్పటికీ అతను అమెరికాకు వెళ్లి పెద్ద ప్లాస్టిక్ సర్జన్ అయి ఇండియాకు తిరిగొచ్చి ఉస్మానియాలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయితే వారి జ్ఞానానికి ఎలాంటివి కూడా ఉపయోగపడలేదు. ప్రొఫెసర్లు ఎలా ఉండాలి, అక్కడే ఉండాలి. రీసర్చ్ లేదు. ఎడ్యుకేషన్ మీద శ్రద్ధ లేదు. ఏదో కేసు ఇస్తాము ఆపరేషన్ చేయాలని చెబితే మళ్లీ తిరిగి అమెరికాకు వెళ్లి వచ్చిన తరువాత మద్రాసు అపోలో ఆసుపత్రిలో పనిచేసినప్పుడు he is one of the International Medical Graduates. మన భారతీయ బిడ్డలకు మన దగ్గర విద్యా విధానం సరిగా లేక చాలా మంది ఇతర దేశాలకు వెళ్లిన ఒకటి, రెండు ఉదాహరణలు చెప్పడం జరిగింది.

అదే విధంగా శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ యూనివర్సిటీలలో ప్రొఫెసర్లను నియమించడం లేదని అన్నారు. నేను ప్రతిమ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయ్యాను. 11 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేసి రాజకీయాలలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో ఓడిపోయి రిజైన్ చేశాను. ఇవ్వాల్టికి ఇవ్వాళ అంటే ప్రొఫెసర్లు రారు. మొదటి నుంచి కూడా యూనివర్సిటీ విద్య నిర్లక్ష్యానికి గురైంది. ఉస్మానియా కళాశాలలో 1400 మందికి గాను ఇప్పుడు కేవలం 450 మంది ఉన్నారు. ఇప్పటికిప్పుడు ప్రొఫెసర్లు వస్తారా? నేనొక కంటి డాక్టరును. కంటి చూపు ఎంత ఇబ్బంది ఉన్నదనేది గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ప్రపంచంలోని సగం మంది గుడ్డివాళ్లు భారతదేశంలోనే ఉన్నారు. ఇదే మన తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్తుంది. సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో ముగ్గురు ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు. ఈ మధ్య కాలంలో వీరి పదవీ విరమణ వయసు పెంచకపోతే వీళ్లు కూడా రిటైర్ అయ్యేవారు. సూపరింటెండెంట్ రాజలింగం సార్ కూడా ఇంటికి వెళ్లేవారు. ఇలాంటి పరిస్థితులలో ఇప్పటికిప్పుడు ప్రొఫెసర్లు వస్తారా? ఇరవై, ఇరవై అయిదు సంవత్సరాల ముందు నుంచి రిక్రూట్‌మెంటు చేసి ఉంటే ఇప్పటికి వారందరూ ప్రొఫెసర్లు అయ్యేవారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు లేరని అంటే ఎలా ఉంటారు? అది గత పాలకుల తప్పు. ఇలాంటివి పోవాలంటే 16 శాతం నుంచి 30 శాతం వరకు మన ప్రొఫెషనల్ కోర్సులు రావాలంటే తప్పనిసరిగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు కూడా రావాలి. మన ముఖ్యమంత్రి గారు, విద్యాశాఖ మంత్రిగారు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా స్వాగతిస్తాం, ప్రజలు కూడా స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పటికే సామాన్య ప్రజల కోసం మన రాష్ట్రంలో ప్రారంభించినన్ని గురుకుల పాఠశాలలు ఎవరూ ప్రారంభించలేదు. ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యను కూడా పూర్తి స్థాయిలో రీయింబర్స్‌మెంటు చేస్తున్నారు. వారికి అడ్మీషన్ ఫీజు కూడా మన ప్రభుత్వమే అందిస్తున్నది. ఈ రకంగా మన ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలను చేస్తున్నది. గతంలో 1400 ప్రైవేటు కళాశాలలుంటే ఇప్పుడు సుమారు 130 ప్రభుత్వ కళాశాలలుండేవి. వాటిని పట్టించుకోకపోతే జగిత్యాలలో నేను ఇంటర్మీడియట్ SKNR కళాశాలలో చదువుకున్నప్పుడు 3వేల మంది విద్యార్థులుంటే 2009, 2010లో ఆ సంఖ్య 400లకు పడిపోయింది. అంటే ఆ రకంగా గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. Jagithyala Degree College is one of the oldest degree colleges. అక్కడ అధ్యాపకులను నియమించకుండా

కాంట్రాక్టు లెక్చరర్లను నియమించి మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఇలాంటి సందర్భంలో మనం తప్పకుండా ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయడంతోబాటు ప్రైవేటు యూనివర్సిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి) :- అధ్యక్షా, హైదరాబాదు ఐ.టి హబ్, ఫార్మా హబ్‌గా అయిన సందర్భంగా మన పిల్లలందరూ గతంలో ఇంజనీరింగ్ కళాశాలలు లేనప్పుడు బయట చదివింది వాస్తవమే. అయితే మీద్వారా మంత్రి గారిని రెండు, మూడు విషయాలు అడుగుతున్నాను. ఒకటి ఫీజుల నియంత్రణ మీద మన ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచన ఉన్నది. రెండవది రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇందులో అమలవుతుందా? ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ మీద మీరు తీసుకుంటున్న చర్యలేంటి? అదే విధంగా డీమ్డ్ యూనివర్సిటీలు ఒక ఎంట్రెన్స్ పెడతాయి. అందులో ఎస్.సిలకు గానీ ఎస్.టిలకు గానీ బి.సిలకు గానీ సీట్లు వస్తే మన ఇంజనీరింగు కళాశాలల్లో ఏ రకంగానైతే ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నామో మన తెలంగాణ ప్రభుత్వం ఈ నిరుపేదలకు సంబంధించి డీమ్డ్ యూనివర్సిటీలలో చదువుకుంటున్న సందర్భంగా వారికేమైనా ఫీజు రీయింబర్స్‌మెంటు వర్తింపజేసే అవకాశం ఉన్నదా అనేది చెప్పాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

12.50 మ. **శ్రీమతి పి. సబిత** :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మౌజంఖాన్ గారు, రాజేందర్ రెడ్డిగారు, శ్రీధర్‌బాబు గారు, సంజయ్ గారు, సండ్ర వెంకట వీరయ్య గార్లు ఈ చర్చలో పాల్గొని సలహాలు, సూచనలిచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏ సమాజంలోనైనా, ఏ దేశంలోనైనా విద్య, అభివృద్ధి ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. దేశంలో ఉన్నత విద్యా రంగమే విద్యార్థులకు ఉత్పాదక మానవ వనరులుగా అభివృద్ధి చేసే ఆర్థిక అభివృద్ధి సాధించడానికి తోడ్పడుతుంది. భారతదేశం ప్రాథమిక విద్యలో వంద శాతం స్థూల జాతీయ నమోదు ఉన్నప్పటికీ మాధ్యమిక, ఉన్నత విద్యలో ఈ నిష్పత్తి కొంత క్షీణించింది. ఉన్నత విద్యావకాశాలు కోరుకునే విద్యార్థుల సంఖ్య రోజు, రోజుకు గణనీయంగా పెరుగుతూ వస్తున్నది. భారతదేశంలో చాలావరకు విద్యా రంగం ప్రభుత్వ ఆధీనంలో కొనసాగింది.

కానీ, మారుతున్న పరిస్థితుల్లో విద్యార్థుల నుండి వస్తున్న డిమాండ్ దృష్ట్యా ఉన్నత విద్యలో భారీ విస్తరణగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఏర్పాటు అవసరమని భారత ప్రభుత్వం గమనించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ 1953లో ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం భారతదేశంలో స్థాపించబడిన, నెలకొల్పబోయే అన్ని విశ్వవిద్యాలయాల యొక్క అనుమతులను మంజూరు చేయడం అలాగే పర్యవేక్షించడం కూడా వారి బాధ్యత. విద్యా వ్యవస్థలో పెరుగుతున్న సవాళ్లను మరియు పోటీ తత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విశ్వవిద్యాలయాలతోపాటు డీమ్డ్ యునివర్సిటీలను కూడా ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఆగష్టు 8, 2020 నాటికి మన భారతదేశంలో 850 విశ్వవిద్యాలయాలుంటే, అందులో 53 సెంట్రల్ యునివర్సిటీలు, 412 రాష్ట్ర యునివర్సిటీలు, 124 డీమ్డ్ యునివర్సిటీలు, 361 ప్రైవేట్ యునివర్సిటీలు ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యా విధానాన్ని పటిష్టం చేయడానికి పేద, బడుగు, బలహీన వర్గాల బిడ్డలందరికి నాణ్యమైన విద్యనందించడానికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఒకవైపు పాఠశాల విద్య, మరోవైపు ఉన్నత విద్య, ఇంకోవైపు సాంకేతిక విద్యతోపాటు యునివర్సిటీ విద్యకు సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకొని పేద విద్యార్థులను విద్యవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయం మీద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీంట్లో పాఠశాల విద్యకు సంబంధించి మాట్లాడుతున్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు కెజి టు పిజి వరకు పేద విద్యార్థులకు విద్యనందించాలనే సంకల్పంలో భాగంగా దాదాపుగా 959 గురుకులాలను ఏర్పాటు చేశారనేది అందరికీ తెలిసిన విషయమే.

ప్రైవేటు పాఠశాలల్లో చదువు మానేసి ప్రభుత్వ గురుకులాల్లో చేరడానికి విద్యార్థులు ఎలా పోటీ పడుతున్నారో నిత్యం మనమందరం గమనిస్తూనే ఉన్నాం. ఒక్కో సంవత్సరం ఒక్కొక్క విద్యార్థి పైన దాదాపు రూ.1.20 లక్షలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి గతంలోని ఇంజనీరింగ్ కళాశాలలను మనం గమనిస్తే చిన్న, చిన్న భవనాల్లో, కోళ్ల ఫాంలలో ఇంజనీరింగ్ కళాశాలలు నడిపించేవారు. వీటి ప్రమాణాలు బాగా ఉండటం లేదని దేశ వ్యాప్తంగా కొంతమంది మాట్లాడుతున్న పరిస్థితుల్లో, ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విద్యను ప్రక్షాళన చేయాలని ఆలోచించి వారు ఇచ్చిన ఆదేశాలను గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మనం చేస్తున్న

ప్రయత్నాల వల్ల ఈనాడు ఇంజనీరింగ్ విద్యను మన తెలంగాణ రాష్ట్రంలో పటిష్టం చేసుకోగలిగాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి దాదాపు మన దగ్గర 350 ఇంజనీరింగ్ కళాశాలలుంటే, పటిష్టంగా నిబంధనలను ఇంప్లిమెంట్ చేయడంతో అవి ఈరోజు 180కి రావడం జరిగింది. ఈ ఇంజనీరింగ్ కళాశాలల్లో నిబంధనలు కఠినంగా ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు ప్రభుత్వ పార్టీకి సంబంధించిన సభ్యుల కళాశాలలున్నా, మంత్రులుగా ఉన్నవారి కళాశాలలున్నా కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్ధిష్టంగా ముఖ్యమంత్రి గారు ఎట్టి పరిస్థితుల్లో కూడా యాక్సెప్ట్ చేసేది లేదు క్లోజ్ చేసుకోవాల్సిందే అని చెప్పిన సందర్భాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. అలా చాలా కళాశాలలు క్లోజ్ చేసుకున్న సందర్భాలు రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. అందరికీ విద్యనందించాలంటే అందుకనుగుణంగా విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలవైపు మొగ్గు చూపుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవడం అనేది ఖర్చుతో కూడుకున్న పని. దీనిని ప్రభుత్వం గమనించింది. కాబట్టి, అందరికీ విద్యనందించాలనే లక్ష్యంతోని బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షా, నేను ఇంతకు ముందు ప్రస్తావించినట్లుగా, ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటులో తెలంగాణ రాష్ట్రం 25వ స్థానం. ఇప్పటికే 24 రాష్ట్రాలు ప్రైవేట్ యునివర్సిటీలను ఏర్పాటు చేయడం జరిగింది, మనది 25వ రాష్ట్రం. చాలా రాష్ట్రాలు మనకంటే ముందుండి చాలా పెద్ద సంఖ్యలో ప్రైవేట్ యునివర్సిటీలు ఏర్పాటు చేశాయి. ఉదాహరణకు రాజస్థాన్ రాష్ట్రంలో 58, పంజాబ్‌లో 17, గుజరాత్‌లో 42 ప్రైవేట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. మన పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రఅలాగే ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్ వంటి పెద్ద రాష్ట్రాలే కాకుండా చిన్న రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్, జార్కండ్ లాంటి రాష్ట్రాలు కూడా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి విదార్థులు కోరుకున్న రంగంలో విద్యనందిస్తున్నాయి.

గౌరవ శాసనసభ్యులు అడిగినట్లు రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కోసం ప్రభుత్వానికి 16 ప్రతిపాదనలు రావడం జరిగింది. ఈ ప్రతిపాదనలు పరిశీలించడానికి, ఒక్కొక్కప్రతిపాదనపై ఒక్కొక్క Expert Committeeని వేయడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీ అన్ని విషయాలను కూడా కూలంకషంగా పరిశీలించి పారదర్శకంగా ఉన్నటువంటి వాటిని ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అన్ని మార్గదర్శకాలకు అనుగుణంగానే వారు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. 16లో తొమ్మిది ప్రతిపాదనలు మాత్రమే ప్రభుత్వానికి రావడం జరిగింది. అంటే, ప్రభుత్వం ఎంత గట్టిగా గైడ్‌లైన్స్ ఫాలో అయ్యారో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ కమిటీ రికమెండ్ చేసిన వాటిలో కూడా 8 విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు మాత్రమే ప్రభుత్వం ముందుకు రావడం జరిగింది. మొదటి విడుతగా అందులో 5 విశ్వవిద్యాలయాలను ఆమోదించడం జరిగింది, మిగతా మూడు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తప్పకుండా విద్యాశాఖ కార్యదర్శి గారు ఈ ప్రభుత్వ గవర్నింగ్ బాడీలో ఉంటారు. అదేవిధంగా రెండు రకాల యునివర్సిటీలు ఉన్నాయి. అందులో 1. Brown field University 2. Green field University. ఇప్పటికే కళాశాలలుగా కలిగి ఉండి యునివర్సిటీలుగా పరిణామం చెందిన వాటిని Brown Field Universityగా పరిగణిస్తారు. యునివర్సిటీగా రూపాంతరం చెందేనాటికి ఉన్న తరగతులు, కోర్సులకు సంబంధించిన ఫీజులు, రిజర్వేషన్స్ యథాతథంగా ఉంటాయి. వారి ఫీజులు కూడా పెంచడానికి వీలు లేదు. కొత్త కోర్సులు గానీ, కొత్తగా పెంచుకునే సీట్లకు మాత్రమే వారు ఫీజు నిర్ణయించుకునే అధికారం ఉంటుంది. ఇక కొత్తగా ఏర్పాటు చేసుకునే యునివర్సిటీలను Green Field Universityగా పరిగణిస్తారు. వీటిలో కోర్సులకు సంబంధించిన ఫీజులను నిర్ణయించే అధికారం యాజమాన్యాలకు ఉంటుంది. అందులో ప్రభుత్వ అధికారి కూడా ఒకరుంటారని మీకు తెలియజేస్తున్నాను.

నిరంతరంగా విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వ నియంత్రణ అనేది ఉంటుందని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే, బోధన గానీ, రిసెర్చ్‌లో గానీ మిగతా అన్నింట్లో కూడా ప్రభుత్వం తరపున విద్యాశాఖ కార్యదర్శి గారు ఉంటారు. కాబట్టి, వారు మానిటరింగ్ చేస్తుంటారు. అదేవిధంగా ప్రభుత్వం రూపొందించిన విధానాలను అమలు చేయాలని విశ్వవిద్యాలయాలు తమ, తమ సమ్మతిని తెలుపాల్సి ఉంటుంది. ఒకవేళ అమలు చేయని పక్షంలో గట్టిగా మార్గదర్శకాలు జారీ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది.

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం సెక్షన్-35లో పేర్కొన్నట్లు కొత్తగా ఏర్పడే విశ్వవిద్యాలయాలన్నీ కూడా న్యాక్ గుర్తింపు పొందాలి. ఇతర అక్రిడేషన్ సంస్థల నుండి కూడా గుర్తింపు పొందినట్లు అలాగే గ్రేడ్లు కూడా ప్రభుత్వానికి తప్పకుండా

తెలియజేయాలి. ఉదాహరణకు ఇంజనీరింగ్ ఉంటే ఏఐసిటిఈ వారి సమ్మతి తీసుకోవాలి. ఫార్మసీ ఉంటే పిసిఐ వాళ్ల సమ్మతి ఉండాలి. అదేవిధంగా మెడికల్ అయితే ఎంసిఐ, అగ్రికల్చర్ బిఎస్‌సి అయితే ఐసిఎఆర్ సంస్థల నుండి గుర్తింపు పొందాలి. విశ్వవిద్యాలయాన్నీ కూడా నియంత్రణ మండలి యొక్క గుర్తింపుకు కట్టుబడి ఉండాలి. ఇవన్నీ కూడా ఫాలో కావడం జరుగుతుంది. కొత్తగా ఏర్పడినటువంటి విశ్వవిద్యాలయాల్లోని సీట్లలో 25శాతం సీట్లు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకే కేటాయించాలని స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగింది. 25 శాతం సీట్లలో ఒకవేళ మనవాళ్లు ఫిలప్ కాకపోతే, 25శాతం ఖచ్చితంగా మనవాళ్లతోనే ఫిలప్ చేయాలనే దాంట్లో ఇంకొక వెసులుబాటు కూడా కల్పించాం. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు వలన రెండు సంవత్సరాలు పిల్లల తల్లిదండ్రులు మన రాష్ట్రంలో ఎక్కడ పని చేసినా కూడా వారి పిల్లల్ని ఇక్కడి స్థానికులుగా గుర్తిస్తూ 25శాతం కంపల్సరీ ఫిలప్ చేయాలని ఖచ్చితమైన ఆదేశాలివ్వడం జరిగింది.

అలాగే ప్రభుత్వానికి చెందిన విశ్వవిద్యాలయాలను కూడా నిర్వీర్యం చేయాలనే ఆలోచన ఎక్కడా లేదు. వైస్ ఛాన్స్‌లర్స్ మరియు అధ్యాపకుల విషయంలో లీగల్‌గా కొంత సమస్య వచ్చింది. వాటిని అధిగమించడానికి కొంత సమయం పట్టింది. వాస్తవంగా గత శాసనసభలో చెప్పినట్లుగానే కొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటన్నింటినీ భర్తీ చేయడానికి ప్రభుత్వం నుండి అనుమతులు కూడా మంజూరు చేయడం జరిగింది. ఇచ్చిన తరువాత, ఏకరూప నిబంధనలు రూపొందించాలని ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. దాని తరువాత యుజిసి వాళ్లు ఒక రోస్టర్‌ని కొత్తగా రూపొందించి పంపించాలని ఆదేశాలివ్వడం జరిగింది. అది ప్రిపేర్ చేస్తున్న సందర్భంలోనే రిజర్వేషన్స్ విషయంలో కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఆ కేసు నడుస్తోంది కాబట్టి, యుజిసి వాళ్లు ఆపమని ఆదేశాలివ్వడంతో ఆ పోస్టులను ఆపడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తరువాత మళ్లీ రిక్రూట్‌మెంట్ చేసుకోవచ్చని యుజిసి మనకు ఆదేశాలివ్వడం జరిగింది. దాని ప్రకారం రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. కమిటీ ప్రభుత్వానికి ఒక రిపోర్టు కూడా అందజేసింది. చాలా తొందరలో ఈ నియామకాల ప్రక్రియ ప్రారంభమవుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

1.10 ము. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో, త్వరలోనే వాటిని కూడా మొదలుపెడతాము. ఇకపోతే వైస్ ఛాన్స్‌లర్ల నియామకం గురించి కూడా గత సమావేశాల సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ విషయంలో మాకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. ఇటీవలనే ఆ ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా వారు సూచించడం జరిగింది. అందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం పూర్తయింది. కొన్ని రోజుల క్రిందటే సెర్చ్ కమిటీలను కూడా వేయడం జరిగింది. వీలైనంత త్వరలో వి.సి.ల నియామకం జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

యూనివర్శిటీల ఫండ్స్‌కు సంబంధించి ఎంత అవసరమో అంత కేటాయించడం జరుగుతుంది. సంవత్సరానికి దాదాపు రూ.700 కోట్ల వరకు ప్రభుత్వం నిధులు కేటాయించబోతున్నది. ఈ విధంగా ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేసుకుని, ప్రైవేట్ యూనివర్శిటీలను కూడా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇక్కడున్న గౌరవ సభ్యుల ఆలోచన కూడా అలాగే ఉన్నది. ఈ దిశగా అందరూ ఆలోచించి, ప్రోత్సహించాలని నేను కోరుతున్నాను. కొందరూ సభ్యులు మాట్లాడుతూ ఫలానా వాళ్లకే యూనివర్శిటీలను ఎందుకు కేటాయించారు, ఫలానా పార్టీకే ఇచ్చారు అన్నారు. ఇక్కడ ఒక విషయం చెప్పవలసి ఉంది. ఇతర రాష్ట్రాల్లో అయితే ప్రభుత్వాలు భూమిని కూడా కేటాయించి, ప్రైవేటు యూనివర్శిటీల ఏర్పాటుని ప్రోత్సహించడం జరిగింది. వారికి ఎన్నో వెసులుబాట్లను కల్పిస్తూ, వారిని ఆహ్వానిస్తున్నారు. కాని మన దగ్గర వారికి ఎలాంటి వెసులుబాటుని కల్పించడం లేదు. ఒక్కొక్క యూనివర్శిటీ దరఖాస్తుని పరిశీలించడానికి ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి, వారు కూలంకషంగా పరిశీలించిన తరువాతనే ప్రభుత్వం వారికి అనుమతిని ఇవ్వడం జరిగింది.

కొందరు గౌరవ సభ్యులు పార్టీపరంగా ఇచ్చారని అన్నారు. అవి కొత్త యూనివర్శిటీలు కావు. వాటిని బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీలంటారు. అంటే గత ఇరవై సంవత్సరాల నుండి వారు ఈ విద్యారంగంలో అనుభవం గడించి ఉన్నారు. వారి దగ్గర 20 వేల మంది, 50 వేల మంది వరకు స్టూడెంట్సు ఉన్నారు. వారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకోవడంతో పాటు, ప్రభుత్వం నిర్దేశించిన భూమి విషయంలోగాని, ఫైనాన్షియల్ విషయంలోగాని వారు నిబంధనలను పాటించారు. అన్నీ సక్రమంగా ఉన్న తరువాతనే వారికి అనుమతులు ఇచ్చాము. భూమి విషయంలో గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లు చాలా జాగ్రత్తలు తీసుకున్నాము. రెండు యూనివర్శిటీలు ఎంతో పేరు గడించి ఉన్నాయి. అయినప్పటికీ వారు భూమిని లీజ్‌కు తీసుకుని, పెట్టుకుంటామంటే, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు వస్తాయేమోనని, అంగీకరించలేదు.

ఎవరైనా సరే, నిర్దేశించిన మేరకు భూమిని చూపించితేనే, అనుమతిని ఇవ్వడ జరిగింది.

గౌరవ సభ్యులు రాజేందర్ రెడ్డిగారు మాట్లాడుతూ చాలా సలహాలు ఇచ్చారు. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రీసెర్చి బాగా జరగాలని, ఫ్యాకల్టి ఎక్స్చేంజి ఉండాలన్నారు, స్టూడెంట్స్ ఎక్స్చేంజి కూడా ఉండాలని వారు సూచించారు. ఆ విధంగా యూనివర్శిటీలు ముందుకు వచ్చాయి. వారితో ఒప్పందం కూడా కుదుర్చుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారు కూడా జాతీయ విద్యా విధానం క్రింద ఇందుకు అనుమతి ఇవ్వడం జరిగింది.

గౌరవ శాసనసభ్యులు శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లు ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేస్తాము. అది ప్రభుత్వ బాధ్యత. ఎందుకంటే కేజి టు పి.జి. వరకు విద్యా విధానాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేసుకుంటున్నాను. ఈ దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి అందరికీ తెలుసు. పాఠశాల విద్య దగ్గర నుండి మొదలుపెట్టి, యూనివర్శిటీ విద్య వరకు, ప్రతి అడుగులో కూడా ముఖ్యమంత్రిగారు ఒక విజన్‌తో పనిచేస్తున్నారు.

గౌరవ సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు యూనివర్శిటీల్లో రిజర్వేషన్ల గురించి అడిగారు. బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీల్లో ఇంతకుముందు ఉన్న పాత కోర్సులకు సంబంధించి ఉన్న రిజర్వేషన్లు అలాగే, యధాతథంగా కొనసాగుతాయి. కొత్త యూనివర్శిటీల్లో మాత్రం యాజమాన్యాలకే ఆ నిర్ణయాధికారం ఉంటుంది. అలాగే వారు ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి కూడా అడిగారు. కొత్తగా ఏర్పడిన యూనివర్శిటీలకైతే ఫీజు రీయింబర్స్‌మెంటు ఇచ్చే అవకాశం లేదు. కాని బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీల్లో, పాత కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు మాత్రమే ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, గౌరవ శాసన సభ్యులందరూ కూడా మన దగ్గర ప్రైవేటు యూనివర్శిటీలను తీసుకురావలసిన ఆవశ్యకతను గమనించి, గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి మీరందరూ ఆమోదం తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీలు మరియు గ్రీన్ ఫీల్డ్ యూనివర్శిటీలకు సంబంధించి ఏ విధంగా నిబంధనలు పెట్టారో చెప్పారు. కొత్త యూనివర్శిటీల్లో ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లను పరిమితం చేయడం జరుగుతుందని మేము అడుగుతున్నాము. అలాగే కొత్త యూనివర్శిటీల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునే విషయం పైన కూడా గౌరవ మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بالعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA) اسپیکر صاحب! حکومت تلنگانہ یہاں پر غیر ملکی یونیورسٹیز قائم کرنے جارہی ہے، ہم اس کا خیر مقدم کرتے ہیں اور کہنا چاہتے ہیں کہ اگر حکومت چاہے تو تلنگانہ کو ہندوستان کا ایک تعلیمی دارالخلافت بنا سکتی ہے۔ آج ہمارے ہزاروں طلبہ بیرون ممالک جاکر تعلیم حاصل کررہے ہیں، ان تمام طلبہ کو یہاں پر غیر ملکی یونیورسٹیز کے آنے کی وجہ سے ہر چیز کی سہولت ملے گی اور ہمارے طلبہ یہیں رہ کر تعلیم حاصل کرسکیں گے۔ ہم چاہیں گے کہ حکومت ہماری ریاست تلنگانہ میں اس طرح کے مزید اقدامات کرکے اچھی سے اچھی تعلیم لانے کی کوشش کرے۔ یہ کام حکومت کرسکتی ہے۔ ہم اس بل کا خیر مقدم کرتے ہیں۔

శ్రీమతి పి. సబిత :- అధ్యక్షా, ఇంతకుముందే చెప్పినట్లు రిజర్వేషన్లు అనేవి వర్తించవు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి స్పష్టంగా చెప్పాను. కొత్త యూనివర్శిటీల్లో ఫీజు రీయింబర్స్‌మెంటు వర్తించదు. పాత యూనివర్శిటీల్లో, పాత కోర్సులు, పాత స్టూడెంట్లకు మాత్రం ఈ సౌకర్యం వర్తిస్తుంది. దయచేసి బిల్లును పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

MR. SPEAKER :- Discussion and Reply on the consideration of the Government Bill is over. Now, the question is:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER :- There are no amendments to Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- I request the Minister for Education to move the Motion for passing of the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2020.

SMT.P.SABITHA :- Speaker Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR. SPEAKER :- I request the Minister for Finance to move the motion for taking into consideration the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020.

SRI T.HARISH RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER :- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

1.10 మ. **శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట)** :- అధ్యక్షా, కోవిడ్-19 నేపథ్యంలో లాక్‌డౌన్, ఎకానమీ స్లోడౌన్ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో కోత విధిస్తూ ఆర్డినెన్సుని తీసుకురావడం జరిగింది. దాన్ని ఈరోజు చట్టం చేయడం కొరకు సభ ముందుకు తీసుకురావడం జరిగింది. ఈ లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రభుత్వాల యొక్క ఆదాయాలు చాలా మటుకు తగ్గిపోవడం జరిగింది.

1.10 మ. ఏప్రిల్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఓన్ రెవెన్యూ కేవలం రూ.577 కోట్లు మాత్రమే రావడం జరిగింది. This is only a postponement. ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వేతనాలను మనం పోస్ట్‌పోన్ చేసి రాబోయే రోజుల్లో చెల్లించాలనే ఉద్దేశంతో ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చుకోవడం జరిగింది. ప్రజాప్రతినిధుల వేతనాల్లో 75 శాతం, అఖిల భారత సర్వీసు ఉద్యోగుల వేతనాల్లో 60 శాతం, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో 50 శాతం పోస్ట్‌పోన్ చేసుకోవడం జరిగింది. మనం బడ్జెట్‌లో పెట్టుకున్న ప్రకారం ఐదు నెలల్లో దాదాపు డెబ్బయి ఐదు వేల ఒక వంద ఇరవై ఐదు కోట్ల రూపాయలు రావాల్సి ఉంటే, కేవలం నలభై తొమ్మిది వేల ఒక వంద ముప్పై ఒక్క కోట్ల రూపాయలు మాత్రమే రావడం జరిగింది. స్టేట్ ఓన్ రెవెన్యూలో చూసినట్లైతే, దాదాపు ఏడు వేల ఎనిమిది వందల యాభై ఒక్క కోట్ల రూపాయల ఆదాయం కరోన నేపథ్యంలో తగ్గిన విషయం కూడా అందరికీ తెలిసిందే. అప్పుడు సభ నిర్వహణలో లేనందువల్ల ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చుకున్నాము. ఈ ఆర్డినెన్సును గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని కోరుకుంటున్నాను.

جناب احمد بن عبداللہ بالعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! ہم تلنگانہ آفات اور تلنگانہ صحت عامہ (خصوصی توضیحات) مسودہ قانون، 2020، کا اپنی پارٹی ایم آئی ایم کی جانب سے خیر مقدم کرتے ہیں اور اس کی تائید کرتے ہیں۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :- అధ్యక్షా, ప్రస్తుత ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని డిఫర్‌మెంట్ అని చెప్తున్నారు. కొంత కాలం తరువాత అందరికీ తిరిగి చెల్లిస్తామని చెప్తున్నారు. ఎంత సమయంలో చెల్లిస్తారనే విషయాన్ని మంత్రిగారు వివరంగా చెప్పడం వలన రాష్ట్రప్రజలకు కూడా అందోళన లేకుండా ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా వేరే మార్గం లేదు. కాబట్టి, దీనిని మేము కూడా ఒప్పుకుంటున్నాము. కాకపోతే, అందరికీ మీరు చెప్పిన సమయంలో చెల్లించాలి, తప్ప రద్దు చేసే పరిస్థితి ఉండకూడదని కోరుకుంటున్నాను.

శ్రీ టి.హరీష్ రావు :- భట్టి విక్రమార్క గారూ, ఎట్టి పరిస్థితుల్లోనూ, ఒక్క రూపాయి కూడా తగ్గించడం కానీ, రద్దు చేసే పరిస్థితి ఉండదు. It's only a deferment. ఇది ఎప్పటిలోగా ఇవ్వాలనే అంశం గౌరవ ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది. ఈ నెలాఖరు కల్లా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పుడు చెల్లిస్తాము, ప్రజాప్రతినిధులకు ఎప్పుడు చెలిస్తాము, పెన్షనర్లకు ఎప్పుడు ఇస్తామనే విషయాల పట్ల సవివరంగా అతి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది.

MR. SPEAKER :- Discussion and Reply on the consideration of the Government Bill is over. Now, the question is:

"That the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 TO 9, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER :- There are no amendments to Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- I request the Minister for Finance to move the Motion for passing of the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020.

SRI T.HARISH RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020 be passed."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR.SPEAKER :- I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2020

SRI T.HARISH RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2020 be taken into consideration.

MR.SPEAKER :- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, ఇది క్వైట్ సింపుల్ బిల్లు. గతంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేసే అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే ప్రాసెస్‌లో ముఖ్యంగా ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, న్యాచురోపతి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల యొక్క వయస్సును 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ, ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఈ బిల్లు ఉద్దేశం ఏమంటే, చాలా మంది రిటైర్‌మెంటు అయ్యే సమయంలో ఉన్నారు. వైద్య నిపుణులు దొరకడంలేదు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వైద్యం మరియు విద్యార్థుల చదువుపై ప్రభావం పడకుండా ఉండడం కోసం అధ్యాపకుల ఉద్యోగ పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వలన మన రాష్ట్రంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలు ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, న్యాచురోపతిల్లో ఉన్నాయి. వీటికి లబ్ధి చేకూరుతుంది. కాబట్టి, 52 మంది ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీసులను పెంచుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. విద్య, వైద్యాన్ని మరింత బలోపేతం చేయాలి. అనుభవజ్ఞుల యొక్క సేవలను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. శాసనసభ్యులందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

جناب اسپیکر: (JANAB SYED AHMED PASHA QUADRI) جناب سید احمد پاشا قادری

صاحب! محکمہ صحت کے ملازمین کی حد عمر میں جو اضافہ کیا جارہا ہے، ایم آئی ایم پارٹی کی جانب سے ہم اس کی تائید کرتے ہیں۔ ساتھ ہی ساتھ آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتے ہیں کہ آپ کی پارٹی کے انتخابی منشور میں تمام سرکاری ملازمین کے لئے حد عمر میں اضافہ کرنے کا وعدہ کیا گیا تھا۔ اگر تمام ملازمین کے لئے بھی اس میں اضافہ کیا جائے تو بہتر ہوگا۔ یہ بجا ہے کہ فی الوقت آپ صرف صحت کے میدان میں کام کرنے والے ملازمین کی حد عمر میں اضافہ کررہے ہیں۔ ہم اس کا خیر مقدم کرتے ہیں، لیکن ساتھ ہی ساتھ یہ بھی یاد دلانا چاہتے ہیں کہ آپ نے اپنے انتخابی منشور میں عوام سے وعدہ کیا تھا کہ تمام سرکاری ملازمین کی حد عمر میں اضافہ ہوگا۔ ہم آپ سے یہی مطالبہ کرتے ہیں اور اس بل کی تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీమతి డి. అనసూయ (ములుగు) :- అధ్యక్షా, వైద్య కళాశాలల్లోని బోధనా సిబ్బందికి సంబంధించి ఆర్థిక శాఖామాత్యులు టి. హరీష్‌రావుగారు ప్రవేశపెట్టిన పదవీ విరమణ వయస్సు 58 నుండి 65 సంవత్సరాలకు పెంచారు. అంటే, దాదాపు ఏడు సంవత్సరాల వయస్సును పెంచారు. రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగ యువకులు ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల గురించి ఎదురు చూస్తూ ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే, ఉద్యోగాలు, ఉపాధి వస్తుందని నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. పదవీ విరమణ పొందిన వారికి అన్ని సౌకర్యాలను అందించడంలో మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, ఈ మధ్యకాలంలో వేల మంది పదవీ విరమణ పొందుతున్నారు. కానీ, రిక్రూట్‌మెంట్లు మాత్రం జరగడంలేదు. కాబట్టి, నిరుద్యోగం పెరుగుతున్న పరిస్థితిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. పదవీ విరమణ వయస్సు పెంపకం అనేది ఈసారి పదవీ విరమణ పొందే వారికే వర్తిస్తుందా లేక సర్వీసులో ఉన్న ప్రతి ఒక్కరికీ 65 సంవత్సరాల వరకు పదవీ విరమణ వయస్సు పెరుగుతుందా అనే విషయంలో వివరణ కావాల్సిన అవసరం ఉంది. చాలా మరి నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాల్సిన స్థానంలో, పదవీ విరమణ పొందిన చాలా మంది ఉద్యోగులను ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించుకోవడం వలన చాలా మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రావడంలేదు. కాబట్టి, అటువంటి విధానానికి స్వస్తి పలకాలి. ఈ పదవీ విరమణ వయస్సు పెంపు అనేది ఒకట్రెండు సంవత్సరాలు అంటే పరవాలేదు. కానీ, ఏడు సంవత్సరాల కావాలంటే ఇబ్బంది జరుగుతుంది. ఉద్యోగాల కోసం చాలా మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న సందర్భంలో ఈ బిల్లును మేము నిరసిస్తున్నాము.

جناب ٹی۔ ہریش راؤ(JANAB T.HARISH RAO): ہمارے پاشاہ قادری صاحب نے دیگر مہ کاری ملازمین کی حد تک میں اضافہ کے بارے میں کہا۔ وہ مسئلہ سی ایم صاحب اور حکومت کے زیر غور ہے۔ ہم جلد سے جلد اس کے بارے میں بھی کوئی فیصلہ لیں گے۔

శాసనసభ్యురాలు శ్రీమతి డి. అనసూయగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమంటే, వైద్య విధానంలో ఉన్న ప్రొఫెసర్లు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును ఎందుకు పెంచాల్సి వచ్చిందంటే, రిక్రూట్‌మెంట్‌లకు సంబంధించి కోర్టుల్లో కేసులు పడి చాలా సంవత్సరాలుగా స్టేలో ఉంటున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పదవీ విరమణ చెందుతూ ఉన్నారు. ఆ ప్రాసెస్‌లో వైద్య కళాశాలలకు సంబంధించి, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం ఇన్స్‌పెక్షన్ చేసి తగిన ప్రొఫెసర్లు ఉన్నారా లేదా, తగినటువంటి వసతులు ఉన్నాయా లేదా అని చూసి వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలలో విద్యార్థులను చేర్చుకోడానికి అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఒకవైపు ప్రొఫెసర్లు రిటైర్ అయిపోతూ, మరోవైపు వివిధ కోర్టు కేసుల వలన రిక్రూట్‌మెంట్లు ఆగిపోవడం వలన తరువాత విద్యా సంవత్సరానికి ఎఫెక్ట్ అయ్యి వైద్య సీట్లను రాష్ట్రం కోల్పోయే అవకాశం ఉంటుంది. అందువలన సీట్లు కోల్పోకుండా ఉండే విధంగా, ఉన్నటువంటి విద్యార్థులకు విద్యా బోధనలో ఇబ్బంది రాకుండా, ఆ కళాశాలకు వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇబ్బంది కలుగకుండా ఉండడం కోసం బోధన సిబ్బందికి మాత్రమే వయో పరిమితి పెంచడం జరుగుతుంది. అక్కడ పని చేసే నాన్ టెక్నికల్ స్టాఫ్ మరియు ఇతర అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ ఎవరికీ వయో పరిమితిని పెంచడంలేదు. కేవలం ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మాత్రమే వయో పరిమితిని పెంచుతున్నాము. దీని వలన కేవలం 52 మందికి మాత్రమే వయోపరిమితి యొక్క లబ్ధి చేకూరుతుంది.

1.20 మ.

GOVERNMENT BILLS

L.A.BILL No.13 of 2020

MR. SPEAKER :- Reply by Minister is over. Now, the question is:

"That the Telangana Public Employment (Regulation of age of Superannuation) (Amendment) Act, 2020, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER :- There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Finance to move the Motion for passing of the Bill.

SRI T. HARISH RAO :- Speaker Sir, I beg to move.

"That the Telangana Public Employment (Regulation of age of Superannuation) (Amendment) Act, 2020, be passed."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana Public Employment (Regulation of age of Superannuation) (Amendment) Act, 2020, be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

L.A.Bill No.14 of 2020

MR. SPEAKER :- I request the Minister for Finance to move the Motion for taking into consideration of the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020.

SRI T. HARISH RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020, be taken into consideration."

MR. SPEAKER :- Motion moved. Now, I request the Hon'ble Minister for Finance to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, కేంద్రప్రభుత్వం యొక్క సూచనల మేరకు ఎఫ్‌ఆర్‌బిఎమ్ చట్టంలో కొన్ని మార్పులను తెస్తూ ఈ ఆర్డినెన్స్‌ను తేవడం జరిగింది. 2018-19 వ సంవత్సరంలో మన రాష్ట్రానికి రావల్సిన డబ్బు రూ.1435కోట్లను కేంద్రం ఇవ్వకుండా రాష్ట్రాలు అదనంగా మీ పరిమితికి మించి రూ.1435 కోట్లను మీరు అప్పు తెచ్చుకోవడానికి మేము అనుమతిస్తున్నాము. అదేవిధంగా 3శాతం ఎఫ్‌ఆర్‌బిఎమ్ లిమిట్ దాటి మీరు అదనంగా తెచ్చుకుంటున్నారు కనుక అవసరమైన అమెండ్‌మెంట్‌ను కూడా తెచ్చుకోవాలని కేంద్రప్రభుత్వం సూచించడం జరిగింది. 2019-20 సంవత్సరంలో మనకు రూ.1435కోట్లు రాష్ట్రానికి రావల్సి ఉన్నది. కరోనా వ్యాధి విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి కుంటుపడింది. ఆర్థిక అభివృద్ధి పెరగాలంటే ప్రజల చేతుల్లో డబ్బులు ఉండాలి. ప్రజల చేతుల్లో డబ్బులు ఉండాలంటే ప్రభుత్వాలు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉన్నది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నది. అందులో భాగంగా ఆత్మ నిర్భర్ ప్యాకేజీ కింద కొన్ని షరతులతో కూడిన, కొన్ని షరతులతో సంబంధం లేకుండా 2శాతం ఎఫ్‌ఆర్‌బిఎమ్‌ను పెంచుతూ కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రాలకు 3శాతం జిఎస్‌డిపిలో అప్పు తీసుకునే వెసలుబాటు ఉంటుంది. దానిని మరో 2శాతానికి పెంచుతూ 5 శాతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డబ్బులు సమకూర్చుకోవడానికి కేంద్రం రాష్ట్రానికి అనుమతి ఇవ్వడం జరిగింది. అదే సందర్భంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రాలు దానికి అవసరమయ్యే అమెండ్‌మెంట్‌ను తెచ్చుకోవాలని సూచించింది. గౌరవసభ్యులందరికి ఈ విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఏ అప్పులు తెచ్చుకోవాలన్నా మనం కేంద్ర ప్రభుత్వ చట్టానికి లోబడి మాత్రమే తెచ్చుకునే అవకాశం ఉంటుంది తప్ప మనం స్వంతంగా తీసుకునే అవకాశం ఉండదు. అందులో భాగంగా ఎఫ్‌ఆర్‌బిఎమ్‌ను 3శాతం నుండి 5శాతానికి పెంచుకుంటూ ఈ చట్టం తెచ్చాము. అయితే దీనిని శాశ్వతంగా తెచ్చుకోవడం లేదు. ఒక ఆర్థిక సంవత్సరానికి మాత్రమే కేంద్రం సూచన మేరకు తెచ్చుకోవడం జరుగుతున్నది.

రాష్ట్రప్రభుత్వం వివిధ కార్పోరేషన్లకు గ్యారెంటీలు ఇవ్వడం జరుగుతుంది. ఆ గ్యారెంటీలకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రఆదాయంలో 90 శాతం వరకు తెచ్చుకునే వెసులుబాటు గతంలో ఉండేది. దానిని ఇప్పుడు 200 శాతానికి పెంచుకుంటూ ఆర్డినెన్స్‌ను తెచ్చుకోవడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఎకానమీ స్లో డౌన్ అయింది. ఎకానమీలో మార్పు రావాలి. ఎకానమీలో వృద్ధిరేటు రావాలంటే ప్రజల చేతుల్లోకి డబ్బు వెళ్లాలి. ఒకవైపు ఉద్యోగాలు కోల్పోతున్నారని అందరూ చెబుతున్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు, మళ్లీ ఎకానమీ ఎప్పుడు అభివృద్ధి చెందుతుంది అనే విషయంలో అస్పష్టత ఉన్నది. ఇటీవల బ్యాంకులల్లో ఆర్బీఐ స్టేట్‌మెంట్లు చూస్తే అస్పష్టత వల్ల ప్రజలు కూడా డబ్బు ఖర్చుపెట్టడం తగ్గించి, బ్యాంకులల్లోని సేవింగ్ అకౌంట్స్‌లో డబ్బులు దాచుకుంటున్నారు. బ్యాంకుల్లో పెద్దఎత్తున డబ్బు ఉండిపోతున్నది. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో డబ్బును కోవిడ్ కోసం పెట్టడం, ప్రభుత్వ ఆదాయాలు తగ్గడం వల్ల ఎకానమి మరింత తగ్గిపోతున్నది. కేంద్ర ప్రభుత్వం యొక్కమొదటి క్వార్టర్ రిపోర్టును మనం చూశాము. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేంద్రప్రభుత్వం వృద్ధి రేటు మైనస్ 23.9 శాతానికి వెళ్లిపోయింది. ఇది చాలా

ఆందోళనకరమైన విషయం. ఇటువంటి పరిస్థితులలో ఎకానమీ రివైవ్ కావాలంటే ప్రభుత్వాలు పెద్దఎత్తున క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉన్నది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రం వివిధ కార్పోరేషన్లకు ఇచ్చే గ్యారెంటీని 90శాతం నుంచి 200 శాతానికి పెంచుకోవడానికి ఈ చట్టాన్ని సభ ముందు ఉంచడం జరిగింది. గౌరవ సభ్యులు ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بالالہ (JANAB AHMED BIN ABDULLAH BALALA) اس بل کا خیر مقدم کرتے ہیں۔

SRI MALLU BHATTI VIKRAMARKA:- Speaker Sir, "A Bill further to amend the Telangana Fiscal Responsibility and Budget Management Act, 2005" గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుపైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్ 3 శాతం నుంచి 5 శాతానికి పెంచుకోవడానికి, అదేవిధంగా గ్యారెంటీస్ 90శాతం నుంచి 200శాతానికి the revenue receipts of the previous year పెంచుకోవడానికి అవకాశం కల్పించేట్లుగా ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం చేయమని అడుగుతున్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పటికీ బిల్లు ద్వారా రాష్ట్రం తీసుకునే అప్పులు, ఇచ్చే గ్యారెంటీల గురించి సభలో చర్చించుకుంటేనే ఆ తర్వాత బిల్లు మీద ఏమి చేయవచ్చని సభ, తమరు, ప్రభుత్వం అందరూ ఆలోచన చేయవచ్చు. రాష్ట్రంలో కొన్ని ఆందోళనకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు తీసుకున్న అప్పులను లెక్కవేసుకుంటే, 2014వ సంవత్సరంలో ఫిస్కల్ డెఫిసిట్ పేరు మీద రాష్ట్రం తీసుకున్న అప్పు రూ.9,410కోట్లు, 2015-16వ సంవత్సరంలో రూ.16,912కోట్లు, 2016-17వ సంవత్సరంలో రూ.35,281కోట్లు, 2017-18 సంవత్సరంలో రూ.26,700కోట్లు, 2018-19వ సంవత్సరంలో రూ.26,944కోట్లు, 2019-20వ సంవత్సరంలో రూ.21,913కోట్లు, ఈ సంవత్సరంలో బడ్జెట్‌లో 2020-21 సంవత్సరానికి రూ.33,191కోట్లు ప్రొవిజన్ చూపించడం జరిగింది.

1.30 ము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు మన రాష్ట్రం తీసుకున్న మొత్తం అప్పు 1 లక్ష 70 వేల 351 కోట్లు. 2014 వ సంవత్సరంలో తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న అప్పు 68 వేల కోట్లు. రెండూ కలిపి సుమారు 2 లక్షల 38 వేల 351 కోట్లు అప్పుగా మనకు కనిపిస్తోంది.

2020-21 సంవత్సరంలో జిడిపిగా మనం చూపించింది 11 లక్షల 5 వేల 136 కోట్లు. దీనిపైన 3 నుంచి 5శాతం పెంచుకుంటే, సుమారు 55 వేల 256 కోట్లు అప్పు తీసుకోవడానికి వెసులుబాటు చేసుకోవడం కోసం ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్ క్రింద మనం తెచ్చుకుంటున్నాం. 55 వేల 256 కోట్లతోపాటు, కార్పోరేషన్స్‌కు మనం ఇచ్చే బ్యాంకు గ్యారంటీస్, అంటే కార్పోరేషన్స్ తీసుకున్నా లేదా ప్రభుత్వం అప్పు తీసుకున్నా అంతిమంగా కట్టేది ప్రభుత్వాలే. గత సంవత్సరంలో వచ్చిన రాబడులపై 90 శాతంగా ఉన్న రుణాల పరిమితిని, 200 శాతానికి పెంచుకుంటే, ఈ సంవత్సరం చూపించిన రాబడులు లక్ష పదివేల కోట్ల వరకు కనిపిస్తోంది.

అంచనా వేయబడిన రాబడులు లక్ష 13 వేల కోట్లు ఉంది, 2019-20 సంవత్సరంలో సవరించిన లెక్కల ప్రకారం అందుబాటులో ఉన్న రెవెన్యూ రిసీట్స్ ఒక లక్ష 10 వేల 973 కోట్లు. దీనికి 200 శాతం అంటే, 2 లక్షల 21 వేల 946 కోట్ల రూపాయల వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి, కార్పోరేషన్స్ లోన్ తీసుకోవడానికి వెసులుబాటు కల్పించే విధంగా ఈ చట్టాన్ని మనం తయారు చేసుకున్నాం. 2 లక్షల 21 వేల 946 కోట్లు ఎఫ్ఆర్‌బిఎం ద్వారా ఇచ్చే 5 శాతం లిమిట్ ఈ సంవత్సరానికా? లేకపోతే రాబోయే 3 సంవత్సరాలకా? ఎఫ్ఆర్‌బిఎంను 3 శాతానికి తగ్గించుకుంటే కూడా, ఇప్పటి వరకు ఉన్న అప్పు 2 లక్షల 38 వేల 351 కోట్లతో పాటు, 90 శాతం గ్యారంటీ కలుపుకుని 2 లక్షల 21 వేల 946 కోట్లు. మొత్తం కలిపితే దాదాపు 4 లక్షల 60 వేల 297 కోట్లుగా కనిపిస్తోంది. ఈ సంవత్సరమే 5 శాతం ఎఫ్ఆర్‌బిఎం చేసుకుని, రాబోయే సంవత్సరాల్లో 3శాతానికి కుదించుకుంటే కూడా, ఈ సంవత్సరం బడ్జెట్ ప్రొవిజన్‌లో రూ.33 వేల కోట్లు చూపించారు. కాబట్టి రూ.20 వేల కోట్లకు అదనంగా చూపిస్తున్నారు. ఈ 20 వేల కోట్లు రాబోయే 3 సంవత్సరాలలో ప్రతి సంవత్సరానికి రూ.35 వేల కోట్లుగా లెక్క తీసుకుంటే ఒక లక్ష 20 వేల 500 కోట్లుగా లెక్క చూపిస్తున్నది. 2023-24 సంవత్సరం వరకు 5 లక్షల 80 వేల 797 కోట్ల వరకు మన రాష్ట్ర అప్పు పెరిగే ప్రమాదం ఉంది. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చర్చించుకోకుండా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రం మీద పెద్దఎత్తున భారం పడి, కట్టలేని పరిస్థితి వస్తుంది.

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, భట్టిగారు అప్పుల విషయంలో చెబితే తప్పు లేదు. కానీ కార్పోరేషన్ గ్యారంటీని కూడా అప్పుల క్రింద లెక్కగట్టి, ఒక పెద్ద ఫిగర్ ఫ్రేమప్ చేసి ప్రజలకు ఒక

తప్పుడు సంకేతాలు వెళ్లే విధంగా వారు మాట్లాడుతున్నారు. అది కరెక్టు కాదు. కార్పొరేషన్ గ్యారంటీ గ్యారంటే, అప్పులు అప్పులే. ఈ రకంగా మాట్లాడితే బాగుంటుందని, దయచేసి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, కార్పొరేషన్స్ ఇచ్చే గ్యారంటీని మరియు కార్పొరేషన్స్ తీసుకువచ్చే అప్పును ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టకుండా ఉంటుందా? కార్పొరేషన్స్ కట్టకుండా ఉంటాయా? కార్పొరేషన్లు ప్రభుత్వానికి చెందినవా, కాదా? కాబట్టి కార్పొరేషన్ కట్టినా రాష్ట్రప్రభుత్వం కట్టినట్లే, నేరుగా కట్టినా ప్రభుత్వం కట్టినట్లే. ఇప్పుడున్న అప్పులకు 2017-18 సంవత్సరంలో డెట్ రీపేమెంట్..

(మైక్ కట్ చేయడం జరిగింది.)

(మైక్ లేకుండా) నేను ఏమైనా తప్పుగా మాట్లాడానా, వేరే రకంగా మాట్లాడానా? ఇది రాష్ట్రానికి సంబంధించింది. ఇది చట్ట సభ సార్.

శ్రీ టి. హరీష్‌రావు :- భట్టి గారూ, మీరు అడిగిన దానికి నేను సమాధానం చెబుతాను.

(గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సభాపతి గారూ, ఇది చట్ట సభ. మనం చట్టం చేస్తున్నాం. చట్టం మీద కూడా మాట్లాడనివ్వక పోతే ఎలా సార్? సభలో చర్చ లేకుండా చట్టాలు చేసుకుంటే, రేపు రాష్ట్ర ప్రజలకు చాలా భారమవుతుంది. 2017-18 సంవత్సరంలో డెట్ రీపేమెంట్ మరియు వడ్డీతో కలిపి 38 వేల కోట్లు కట్టడం జరిగింది. 2018-19 సంవత్సరంలో డెట్ రీపేమెంట్ మరియు వడ్డీతో కలిపి 18 వేల 290 కోట్లు కట్టడం జరిగింది. 2019-20 సంవత్సరానికి గాను డెట్ రీపేమెంట్ 9వేల 206 కోట్లు, వడ్డీ 14 వేల 575 కోట్లు. మొత్తం కలిపి 23 వేల 841 కోట్లు కడుతున్నాం. అంటే ఇప్పటి వరకు ఉన్న 3 లక్షలకే, 23 వేల 841 కోట్లను ప్రతి సంవత్సరం అప్పు, వడ్డీ కలిపి కడుతున్నాం. రేపు ఇది 6 లక్షల కోట్ల వరకు అప్పుగా మారితే మనం కట్టే వడ్డీ, అసలు కలిపి దాదాపు 50 వేల కోట్ల వరకు అవుతుంది.

మన లెక్కల ప్రకారం రెవెన్యూ రిసీట్స్ లక్ష 10 వేల కోట్లు అని వారు చెబుతున్నారు. ఈ లక్ష 10 వేల కోట్లలో అప్పు కట్టడానికే 50 వేల కోట్లు పోతే రేపు మనం ఏ రకమైన ఇబ్బందులో ఉంటాం? వీటన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేయాలని నేను చెబుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో వారు కొంత వెసులుబాటు కోసం నిర్ణయం తీసుకున్నా అరకొరగా ఈ సంవత్సరం నడిపించుకోవడానికి తెచ్చుకోవాలి గాని, ఒకేసారి 90 శాతం నుంచి 200 శాతానికి జంప్ చేయడమేంటి? ఇది రాష్ట్రానికి ప్రమాదకరం.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, భట్టిగారూ పాపం ఏదో కొన్ని అంకెల గారడి లక్షల కోట్ల రూపాయలు చెప్పి, తాను అయోమయానికి గురై, సభ్యులను కూడా అయోమయానికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. It is not correct on his part. వారు ఒక సీనియర్ సభ్యుడు అయి ఉండి సభలో డెప్యూటీ స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి. చట్టం మీద అవగాహన కలిగి ఉన్న వారు. అటువంటి వారు ఈ రకంగా మాట్లాడటం సబబు కాదు. నిజానికి రాష్ట్రాలు ఏ అప్పులు తెచ్చుకోవాలన్నా ఆర్టికల్ 293 కి లోబడి మాత్రమే అప్పు తెచ్చుకోగలుగుతాయి. మనకు ఇష్టం వచ్చినట్లు ఎంత అంటే అంత అప్పు తెచ్చుకోవడానికి రాష్ట్రాలకు అధికారం లేదు. కేంద్రప్రభుత్వం యొక్క అనుమతితో చట్టానికి లోబడి మాత్రమే, రాష్ట్రానికి ఉండే ఎలిజిబిటికి లోబడి మాత్రమే మనం తెచ్చుకోగలుగుతాం.

రెండు, అప్పులను చూడవలసిన తీరు ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదాయం, అప్పులను రెండూ కలిపి చూడాలి. మనం మన జిఎస్‌డిపి గ్రోత్ రేటు కూడా చూడాలి. 2014వ సంవత్సరం కంటే ముందు మన రాష్ట్ర జిఎస్‌డిపి 4 లక్షల 52 వేల కోట్లు అయితే, ఈరోజు మన రాష్ట్రం యొక్క జిఎస్‌డిపి 11 లక్షల 5 వేల 349 కోట్లు. అంటే దాదాపు రెండున్నర రెట్లు మన రాష్ట్రం యొక్క ఆదాయం కూడా పెరిగింది. మనం జిఎస్‌డిపి రేషియో చూడాలి. అలాగే ఆదాయం కూడా ఎంత పెరిగిందో చూడాలి. కేవలం అప్పు పెరుగుతుందని వారు మాట్లాడుతున్నారే తప్ప, పెరిగినటువంటి ఆదాయాన్ని చూడటం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చాలా సందర్భాలలో కూడా చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఒకసారి చూసినట్లయితే, అభివృద్ధి చెందిన జపాన్ లాంటి దేశం స్థూల ఆదాయం మీద 200 శాతం అప్పులు తెచ్చుకోవడం జరిగింది. ఇటలీ 131శాతం అప్పులు తెచ్చుకున్నది. అమెరికా దాదాపు 100 శాతం వారి యొక్క జిడిపి మీద ఈరోజు అప్పులు తెచ్చుకోవడం జరిగింది.

1.40 మ. యునైటెడ్ కింగ్‌డమ్ 85శాతం తెచ్చుకుంది. అప్పులు తేవడం అనేది తప్పుకాదు. అప్పులు దేనిమీద ఖర్చు పెడుతున్నారు. ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు గ్యారెంటీ

ఇవ్వడం వల్ల 1.85వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి సబ్సిడీల రూపంలో ఇవ్వడం జరిగింది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలకు, కార్పోరేషన్‌లకు గ్యారెంటీ ఇచ్చి మూలధన వ్యయం మీద ఖర్చుపెడుతున్నాము. సభ్యులు భట్టి విక్రమార్కగారు మాట్లాడే ధోరణి చూస్తుంటే మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఇంటింటికి స్వచ్ఛమైన శుద్ధి చేసిన త్రాగునీరు వస్తోంది. ఈపని కాంగ్రెస్ పార్టీ చేయలేకపోయాం, టీఆర్ఎస్ వారు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నారనే బాధ ఆయనలో కనబడుతోంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్నప్పుడు వర్షాకాలం వచ్చిందంటే అదిలాబాద్‌లో అంటు రోగాలు, ఖమ్మం గోండు గూడేలలో అంటు రోగాలు పెద్ద యెత్తున రావడం వల్ల చనిపోయిన వార్తలు గతంలో చూశాం. ఈరోజు మంచాన పడ్డ గోండు గూడేలలో, లంబాడి తండాలు, కోయ గూడేలు అనే వార్తలు చూసేవాళ్లము. కనీసం ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఇంత భారీ వర్షాలు వచ్చిన కూడా చిన్న సంఘటన ఒక వార్త పత్రికల్లో చూశామా? అంటే తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథలాంటి కార్యక్రమం మీద డబ్బు పెట్టడం వల్ల అంటు రోగాలు తగ్గాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారు. సభ్యులు భట్టి విక్రమార్కలో బాధ కనబడుతోంది. మేము ఏమి పనిచేయమైతిమి, వీళ్లు ఇంత మంచి పని చేసి ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తోంది. మాకు ప్రతిపక్ష హోదా కూడా పోయిందనే ఆవేదన, బాధ వారి మాటల్లో కనబడుతోంది. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల మీద మనం పెట్టుబడి పెడితే నేను చెప్పలేదు, ఫర్టిలైజర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా యొక్క సియండి చెప్పారు. భారతదేశంలో ఈ రబీలో అత్యధికంగా సేకరణ తెలంగాణ రాష్ట్రం నుంచి జరిగిందని చెప్పారు. This is not our comment. ఈవాళ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల మీద పెట్టుబడి పెట్టడం వల్ల అద్భుతమైన ఫలితాలను మనం సాధించుకున్నాము. అంటే మీ ఉద్దేశం ఏంది? రోడ్లు వేయవద్దు, ప్రాజెక్టులు కట్టవద్దు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వవద్దు, రైతులకు మద్దతు ధర రావద్దు – మొన్న సివిల్ సప్లై కార్పోరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 25 వేల కోట్ల రూపాయలు గ్యారెంటీ ఇచ్చాము. మొన్న రబీ సిజన్ ఏం జరిగింది. పండిన పంటంతా మొక్కలు, జొన్నలు, పెసర్లు, వడ్లు, కందులు ప్రతి పంటను కూడా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసి మూడు రోజుల లోపల రైతులకు డబ్బులు ఇచ్చాము. గౌరవ సభ్యులు గమనించాల్సింది ఏమంటే, మనం సివిల్ సప్లై కార్పోరేషన్ కు 25 వేల కోట్ల రూపాయలు గ్యారెంటీ ఇస్తే పంట కొన్నది, పంట అమ్మిన తరువాత తిరిగి సివిల్ సప్లై కార్పోరేషన్ బ్యాంకులకు చెల్లిస్తుంది. అంతే తప్పా, 25 వేల కోట్ల రూపాయలు డైరెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడుతుందా? మీరేమంటున్నారు రాష్ట్రప్రభుత్వమే కట్టాలి కదా అంటున్నారు. రైతుకు మద్దతు ధర రావాలి, రైతులకు సకాలంలో రైతులకు డబ్బులు చెల్లించాలని ఒక మంచి ఉద్దేశంతో, రైతు నాయకుడిగా మా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుంటే దానిని అభినందించాల్సింది పోయి ఓర్వలేక మీరు విమర్శలు చేసినట్లుగా కనబడుతుంది తప్పా, వేరే కనబడటం లేదు. అధ్యక్షా ఒక విషయం చాలా సీరియస్‌గా ఆలోచించాలి. గౌరవ సభ్యులు కేవలం ప్రతిపక్షం గనుకమేము విమర్శించాలి కాబట్టి, విమర్శనాత్మకమైన ధోరణిలోనే కాకుండా వాస్తవాలను కూడా గమనించాలి. ఈరోజు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి మీరే చూస్తున్నారు. ఈ రోజు మన దేశం యొక్క జిడిపి లాస్ట్ 8 క్యాటర్స్‌లో ఎంత తగ్గిందో మీరు చూస్తే 2017-2018వ సంవత్సర 4th క్వార్టర్‌లో 8.18గా ఉన్న వృద్ధి రేటు ఈరోజు -23.9 కు చేరుకుంది. కరోనా వల్ల తగ్గింది అనుకుందాము. కరోనా రాక ముందు మీరు చూసినట్లైతే లాస్ట్ 8 క్వార్టర్స్‌లో 8.18 నుంచి 2 1/2, 3 శాతం తగ్గింది. అంటే దాదాపు ఐదు శాతం జిడిపి తగ్గింది. అదేవిధంగా మన రాష్ట్రం కరోనా ముందు వృద్ధి రేటు 12.6 శాతం ఉంది. దేశం యొక్క వృద్ధి రేటు 8.2 శాతం నుంచి రెండున్నర మూడు శాతానికి పడిపోతే మన రాష్ట్ర వృద్ధి రేటు ఈరోజు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రెండెంకల వృద్ధిరేటు తెలంగాణ రాష్ట్రం సాధించిందంటే మూలధన వ్యయం మీద ఖర్చు పెట్టడం వల్ల సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం యొక్క ఎకానమీ మెరుగు పర్చడంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అవలంభించిన విధానం దేశం మొత్తం కూడా అభినందిస్తున్నారు. అందరు కూడా మన రాష్ట్రం వైపు చూస్తున్నారు. డబ్బు మనం ఎంత ఖర్చు పెడితే అంత వృద్ధి సాధించే అవకాశం ఉంటుంది. ఒకవైపు అద్భుతమైన ఫలితాలు, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకుని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకుని అద్భుతమైన పంట సాగు జరుగుతుంది. తెలంగాణ రైతు ఆత్మహత్యలు గణనీయంగా -45 శాతం తగ్గిందని కేంద్ర ప్రభుత్వం మొన్న ప్రకటించిది. అది దేని ఫలితం? ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడం వల్ల. ఇలా ఒకటి కాదు చెప్పుకుంటు పోతే వంద ఉదాహరణలు చెప్పవచ్చు. అయితే మన రాష్ట్ర వృద్ధి రేటు ఒకసారి చూస్తే 2015-16లో 14.02, 2016-17లో 13.09, 2017-18లో 19.04, 2018-19లో 14.03, 2019-20లో 12.06శాతం వృద్ధి రేటు ఉంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానిది చూస్తే -23.9 కోవిడ్ లో పోయింది, కోవిడ్ ముందు కూడా రెండున్నర శాతానికి తగ్గిపోయిన పరిస్థితి. దీనికి కారణం ఏమంటే మన ప్రభుత్వం తీసుకున్న డబ్బులు మనం మూలధన వ్యయం

మీద పెట్టడం వల్ల ఈ వృద్ధి రేటు తెలంగాణ కొనసాగించగలిగింది. ఆర్బీఐ వెబ్‌సైట్‌లో కూడా ఉంది గౌరవ సభ్యులు కూడా చూసుకోవచ్చు, భారత దేశంలో ఆర్బీఐ యొక్క డాటా చెబుతున్నాను. 29 రాష్ట్రాల్లో జీయస్‌డీపీ అప్పుల యొక్క శాతం, ఆ రాష్ట్రం యొక్క స్థూల ఉత్పత్తి వర్సెస్ ఆ రాష్ట్రంలో ఉన్న అప్పులను చూసినట్లైతే మన తెలంగాణ రాష్ట్ర రేషియో 28వ స్థానంలో ఉంది. కేవలం మహారాష్ట్ర ఒక్కటే మనకంటే కొంచం తక్కువగా ఉంది. తెలంగాణ 17శాతం, మహారాష్ట్ర 16.9శాతం ఉంది. వారి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల గురించి కూడా ఒకసారి వివరిస్తాను, పంజాబ్ రాష్ట్రం యొక్క జాతీయ స్థూల ఉత్పత్తి వర్సెస్ అప్పుల శాతం 39.9 శాతం ఉంది. తెలంగాణ 17.0శాతం ఇది నేను చెబుతున్న సంఖ్య కాదు, ఆర్బీఐ ప్రకటించిన లెక్కలు చెబుతున్నాను. మరొక కాంగ్రెస్ పాలిత రాష్ట్రం రాజస్థాన్ యొక్క డెట్ రేషియో వర్సెస్ జీయస్‌డీపీ 33.6శాతం. దేశంలోని 29 రాష్ట్రాల్లో అప్పులు తక్కువ తీసుకున్న రాష్ట్రాల్లో చిట్టచివరి నుంచి రెండవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. We are well within the limits. These are not my figures. These are Reserve Bank of India figures. సభ్యులు భట్టి విక్రమార్కగారు కూడా కొన్ని అవాస్తవాలు చెప్పారు. వారికి ఎవరు చెప్పారో తెలియదు. అప్పులు తీసుకుంటే ప్రతి సంవత్సరం చెలిస్తుంటాము కదా, గత ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం అప్పులను పెంచుకుంటూ పోయారే తప్ప వడ్డీలు చెల్లించలేదు, కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సర వడ్డీ తిరిగి చెల్లిస్తున్నది. ఎంత అసలు చెల్లించామనేది కూడా తీసేయాలి కదా, గత ఐదు సంవత్సరాల్లో మనము 34,296 కోట్ల రూపాయాలు తిరిగి చెల్లించాము. తీసేసినప్పుడు నికర రుణాలు రాష్ట్రప్రభుత్వం తీసుకున్నది లక్షా యాభై నాలుగు వేల ఐదువందల యాభైఏడు కోట్ల రూపాయలు. కాని గౌరవ సభ్యులు అది అంకెల గారడీ రెండున్నర లక్షలు కోట్లకు తీసుకుపోయారు. మనం తిరిగి చెల్లించిన తరువాత as on today net borrowing is Rs.1,54,557/- crores. ఏదైతే మనం గ్యారేంటీలు ఇస్తున్నామో దానికి రెండు వందల శాతానికి పెంచుకున్న మాత్రాన మొత్తం ఒకేసారి తీసుకుంటామని కాదు. మొత్తం ఈ సంవత్సరమే తీసుకుంటామని కాదు. ముఖ్యంగా మార్క్‌ఫెడ్ లాంటి సంస్థ, సివిల్ సప్లై కార్పోరేషన్, జిహెచ్ఎంసి లాంటి సంస్థలు, GHMC - they have their capacity, అవసరాన్ని బట్టి మనం గ్యారెంటీ ఇస్తాం తిరిగి జిహెచ్ఎంసినే చెల్లించుకుంటుది. అందులో కేవలం risk factor అనే calculationలో కొంత మేరకు మాత్రమే తీసుకుంటాము తప్పా, తీసుకున్న మొత్తం డబ్బు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచే చెల్లించాల్సిన అవసరం ఉండదు.

1.50 మ. ఇప్పుడు మార్క్‌ఫెడ్‌కి ఎందుకిస్తాం? ఎరువులు కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి, పాస్సెషన్ చేసి రైతులకు ఇచ్చి, రైతుల దగ్గర కలెక్ట్ చేసి తిరిగి బ్యాంకుకు కట్టుకుంటారు. It is not that - మార్క్‌ఫెడ్‌కి ఇచ్చిన మొత్తం అప్పు రాష్ట్ర ప్రభుత్వమే కడుతుందని కాదు. టిఎస్ఐఐసి వాళ్లు ఫార్మాసిటీ భూసేకరణ కోసం డబ్బు కావాలంటే గ్యారంటీ ఇచ్చాం. ఫార్మాసిటీ భూములు తిరిగి పారిశ్రామికవేత్తలకు ఇచ్చినపుడు, పారిశ్రామికవేత్తలు డబ్బులు టిఎస్ఐఐసికి ఇస్తే అది బ్యాంకుకు కట్టుకుంటుంది తప్ప అది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఎకానమీ స్లో డౌన్ అయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగాల కల్పన జరగాలన్నా, ఆర్థికాభివృద్ధి కొనసాగాలన్నా, కేపిటల్ వర్క్స్ మీద ఎక్కువ డబ్బు పెట్టడం ద్వారా మనం మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవచ్చు. మన రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరగాలంటే ఇప్పుడు మనకు ఒకే ఒక ఆప్షన్ ఉంది. ఇది మనం చెబుతున్నది కాదు. ప్రపంచ వ్యాప్తంగా జాతీయ, అంతర్జాతీయ ఎకానమిస్టులు అందరూ చెబుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వాలు చేయవలసిన పనేమంటే, Governments have to spend on capital expenditure. ప్రభుత్వాలు ఎంత ఖర్చు పెడితే ప్రజల చేతుల్లో అంత డబ్బు ఉంటుంది, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రజల విశ్వాసం పెరిగినపుడు, ఉద్యోగాల కల్పన జరిగినపుడు డబ్బు బయటకి వస్తే తిరిగి ఆర్థికాభివృద్ధి అన్నది జరుగుతుంది. ఇలాంటి pandemic situation లో, కన్స్యూజన్‌లో ప్రజలు తమ దగ్గర ఉన్న డబ్బును కూడా చాలా జాగ్రత్తగా సేవింగ్స్ అకౌంట్స్‌లో పెట్టడం మూలంగా ఎకానమీ ఇంకా స్లో డౌన్ అవుతోంది, ఇంకా వీకెన్ అవుతోంది, ఇంకా ఉద్యోగాలు కోల్పోతున్న పరిస్థితి వచ్చింది. జాతీయంగా, అంతర్జాతీయంగా అందరూ చెబుతున్నదేమంటే, this is the time that the Governments have to spend money. బ్యాంకుల దగ్గర కూడా ఈరోజు డబ్బు మూలుగుతోంది. ఫస్ట్ టైమ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ గణనీయంగా తగ్గించి ప్రభుత్వాలకు విరివిగా నిధులు ఇవ్వండని గైడ్‌లైన్స్ జారీ చేసింది. ఇస్తున్నారు కదా అని మన అవసరానికి మించి తీసుకోం. చట్టానికి లోబడి, కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఉన్నాం. దేశంలోని 29 రాష్ట్రాలలో జిఎస్‌డిపి వర్సెస్ డెట్ రేషియో చూసినపుడు, చివరి నుంచి రెండో స్థానంలో మనం ఉన్నాం. మిగతా అన్ని రాష్ట్రాల కంటె కూడా మన రాష్ట్రం మెరుగైన పరిస్థితుల్లో ఉంది. అన్ని రాష్ట్రాలు అప్పులకు పోతాయి. కానీ అప్పు ఇచ్చే సంస్థలు – తెలంగాణకు ఫస్ట్ ఇస్తామని ముందుకు వస్తున్నాయి. తెలంగాణకు తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌కి ఇస్తామని

ముందుకు వస్తున్నారు. మన బాండ్సే ముందు కొంటున్నారు. 40 ఏళ్ల బాండ్స్ కూడా తీసుకుంటున్నారు. కారణమేమంటే – మన prudentiality. Repayment capacity ఈ రాష్ట్రానిది బాగుంది, రాష్ట్రం యొక్క గ్రోత్ రేటు బాగుంది. ఈ రాష్ట్రం తీసుకున్న డబ్బు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద పెట్టి అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది కనుక తెలంగాణ రాష్ట్రం యొక్క క్రెడిబిలిటీ అద్భుతంగా ఉంది. అందుకే మిగతా రాష్ట్రాల కంటె మన బాండ్సే ముందు పోతున్నాయి. తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్టుకి అప్పులు వస్తున్నాయి అంటే అది మన పని తీరుకు, అది మన ప్రుడెన్షియాలిటీకి నిదర్శనమని మనవి చేస్తున్నాను. నేను విమర్శ కోసం చెప్పడం లేదు. మన ప్రభుత్వం బాధ్యతతో, పరిమితులకు లోబడి మాత్రమే ముందుకు పోతోంది.

ఎఫ్ఆర్‌బిఎం విషయంలో మాత్రం ఈ ఒక్క ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు చేశామనే విషయాన్ని స్పష్టంగా చెప్పాం. మనం తీసుకుంటామా, తీసుకోమా అనే దానిపై మనం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భట్టిగారూ, మీరు కూడా సపోర్టు చేస్తారా ఏందో చెప్పాలి. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఏమంటోంది? ఆ 2శాతంలో చాలా షరతులు పెట్టింది. బావికి, బోరుకు మీటర్లు పెడితేనే 0.25 శాతం ఇస్తాం, కొన్ని సవరణలు చేస్తేనే 0.25 శాతం ఇస్తామని అనేక లింకులు పెట్టింది. తెలంగాణ ప్రభుత్వం ఆలోచన, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన ఏమంటే, తెలంగాణ రైతాంగం బాగుపడే వరకు, ఒక సంపన్న వర్గంగా తయారయ్యేంత వరకు తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత కరెంటును ఇస్తామనే నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం అప్పు ఇచ్చినా, మనం తీసుకున్నా తీసుకోకపోయినా ఫర్వాలేదు కానీ ఈ దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటలు ఉచిత కరెంటును ఇచ్చి తీరుతామనే విషయాన్ని స్పష్టంగా చెప్పాం. కానీ ఈరోజు కేంద్రం ఏమంటోంది? ఈ రెండు శాతం ఎఫ్ఆర్‌బియంలో కూడా, మీరు బావులకు, బోర్లకు మీటర్లు పెడితేనే 0.25శాతం అప్పు తీసుకోవచ్చని అంటోంది. మీ అప్పు లేకపోయినా ఫర్వాలేదు కానీ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేయడానికి మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారు సిద్ధంగా లేరు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కనుక అప్పు తక్కువైనా తీసుకుంటాం, ఉన్న దాంట్లో సర్దుకుంటాం కానీ ఎట్టి పరిస్థితుల్లో షరతులకు మాత్రం అంగీకరించమని ఇప్పటికే స్వయంగా ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రికి లేఖ రాశారు. మీరేమి చేస్తున్నారంటే, అవన్నీ లెక్క కడుతున్నారు. రెండు శాతం అంటే ఇంత అవుతుంది, రెండు వందల శాతమంటే ఇంత అవుతుందని అంటున్నారు. అంకెల గారడి అవసరం లేదు., వాస్తవాలు మాట్లాడండి. రాష్ట్రప్రభుత్వం అన్ని కూడా ఆలోచించి, రాష్ట్రప్రజల ప్రయోజనాలు, రైతాంగ ప్రయోజనాలు, ఈ రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాత్రమే నిర్ణయాలు తీసుకుంటాం తప్ప వేరే విధంగా మా నిర్ణయాలు ఉండవు. మీకు ఏమైనా అనుమానాలు, అపోహలుంటే ఇప్పటికైనా వాటిని సరిజేసుకొని ఈ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయడానికి సహకరించాలని కోరుతున్నాను.

MR. SPEAKER :- The question is:

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020 (L.A. Bill No.14 of 2020) be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

(At that juncture, the Hon'ble Members belonging to Congress Legislature Party staged walked out in protest of passing of the Bill.)

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.

MR.SPEAKER :- There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Finance to move the Motion for passing of the Bill.

SRI. T. HARISH RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020 (L.A. Bill No.14 of 2020) be passed."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020 (L.A. Bill No.14 of 2020) be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Legislative Affairs to move the Motion for suspending the Sub Rule 4 of Rule 90 and Rules 97 and 98 and 2nd Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly under Rule 358 of the Said Rules.

SRI VEMULA PRASHANTH REDDY:- Speaker Sir, On behalf of Chief Minister, Minister for Municipal Administration & Urban Development and Minister for Law, I beg to move:

"That the Sub Rule 4 of Rule 90 and Rules 97 and 98 and 2nd Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly be suspended under Rule 358 of the Said Rules in its application to (1) The Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020; (2) The Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020; (3) The Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020; and (4) The Telangana Civil Courts (Amendment) Bill, 2020 listed in the Agenda for Today ie., 14th September, 2020 for purposes of consideration and passing."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Sub Rule 4 of Rule 90 and Rules 97 and 98 and 2nd Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly be suspended under Rule 358 of the Said Rules in its application to (1) The Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020; (2) The Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020; (3) The Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020; and (4) The Telangana Civil Courts (Amendment) Bill, 2020 listed in the Agenda for Today ie., 14th September, 2020 for purposes of consideration and passing."

(PAUSE)

The Motion was carried and the Sub Rule 4 of Rule 90 and Rules 97 and 98 and 2nd Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly were suspended in its application for the aforesaid Bills.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Animal Husbandry on behalf of the Hon'ble Chief Minister to introduce the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020.

SRI TALASANI SRINIVAS YADAU:- Speaker Sir, (Deputizing the Hon'ble Hon'ble Chief Minister) I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020."

MR. SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. SPEAKER:- Now, I request the Hon'ble Minister for Animal Husbandry to move the Motion for taking into consideration the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020.

SRI TALASANI SRINIVAS YADAU:- Speaker Sir, (Deputizing the Hon'ble Hon'ble Chief Minister) I beg to move:

"That the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020 be taken into consideration."

MR. SPEAKER :- Motion moved. I request the Hon'ble Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్) :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర వస్తువులు సేవల పన్ను చట్టం ప్రకారం 2019,

డిసెంబరు 18 తారీఖున జరిగిన 38 వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో జిఎస్‌టి చట్టానికి అన్ని సవరణలను కౌన్సిల్‌కి సిఫారసు చేయడం జరిగింది. ఈ సిఫారసులకు అనుగుణంగా భారత ప్రభుత్వం కేంద్ర వస్తువులు సేవల పన్ను చట్టాన్ని 2017 ఆర్థిక చట్టం, 2020 ద్వారా సవరించడం జరిగింది. చాలా రాష్ట్రాలు ఇప్పటికే జిఎస్‌టి మండలి సిఫారసు ఆధారంగా వారి వారి చట్టాలకు ఈ సవరణలు చేయడం జరిగింది. ఈ బిల్లు ముఖ్యోద్దేశాలు ఇలా ఉన్నాయి.

2.00 to 2.10 ప్ర.

ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశాలు స్వచ్ఛందంగా జిఎస్‌టి రిజిస్ట్రేషన్ పొందిన వారికి తమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకునే అవకాశం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అటువంటి అవకాశం లేదు. జూరిస్‌డిక్షన్ అధికారికి రద్దు కాబడినటువంటి జిఎస్‌టి రిజిస్ట్రేషన్‌ను తిరిగి మళ్లీ పునరుద్ధరించడానికి ఇచ్చే సమయం పొడిగించే అధికారమివ్వడమైంది. ఇంతకుముందు ఈ సమయం ముప్పై రోజులు మాత్రమే ఉండేది. అదే విధంగా ప్రస్తుతానికి పన్ను చెల్లించినచో ఆన్‌లైన్ సర్టిఫికేట్ జారీ చేయబడును. కాబట్టి TDS సర్టిఫికేట్ ఆలస్యంగా ఇచ్చినచో వారి మీద జరిమానా విధించుటకు పొందుపర్చిన నియమాన్ని తొలగించడమైంది. మోసపూరితమైన లావాదేవీల వలన లబ్ధి పొందే అసలు లబ్ధిదారుడికి శిక్ష మరియు జరిమానా విధించుటకై నియమం పొందుపర్చడం జరిగింది. పన్ను రసీదు లేకుండా మోసపూరితంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నేరాన్ని కాగ్నిజబుల్ మరియు బెయిల్ ఇవ్వలేని నేరంగా పరిగణించడం జరిగింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందుటకై పన్ను రసీదు ఇచ్చు తేదీ మరియు డెబిట్ నోట్ ఇచ్చే తేదీల మధ్య ఉన్న సంబంధం తొలగించడమైంది. చాలా న్యాయస్థానాలు మరియు కాలపరిమితి చట్టంలో లేని కారణంగా దానికి రూల్స్ ద్వారా నిర్దేశించలేమని తీర్పులు ఇవ్వడం జరిగింది. దానిని సవరించడానికి ట్రాన్‌సిషనల్ క్రెడిట్ పొందడానికి కాల పరిమితిని నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఊహించని సంఘటనల కారణంగా పరిమితికి లోబడి ముగించలేని చర్యలకు లోబడి కాలపరిమితిని పొడిగించే అధికారం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. జిఎస్‌టి అమలులో వచ్చే ఇబ్బందులను తొలగించడానికి ఆజ్ఞలు ఇవ్వడం కొరకు ప్రభుత్వానికి జిఎస్‌టి చట్టం అమలు కాబడిన మూడు సంవత్సరాల వరకు కాలపరిమితి నిర్దేశించబడింది. ఈ సమయాన్ని అయిదు సంవత్సరాల వరకు పొడిగించడం జరిగింది.

جناب سید احمد پاشا قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! ابھی مسلم صاحب کی جانب سے جن بلوں کا تعارف کرایا گیا ہے، ایم آئی ایم پارٹی کی جانب سے ہم ان تمام بلز کی تائید کرتے ہیں۔

MR.SPEAKER :- The question is:

"That the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 TO 15, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER :- There are no Amendments to Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 15, Clause 1, Enacting formula and long title were added to the Bill.

MR.SPEAKER :- I shall now request the Minister for Animal Husbandry and Fisheries to move the Motion for passing of the Bill.

SRI TALASANI SRINIVAS YADAV:- (Deputizing the Hon'ble Chief Minister): Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Goods and Services Tax (Second Amendment) Bill, 2020 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

THE TELANGANA STATE BUILDING PERMISSION APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS-bPASS) BILL, 2020.

MR.SPEAKER :- Now, I request the Minister for Information Technology, Electronics & Communications, Municipal Administration & Urban Development and Industries & Commerce to introduce the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020.

SRI K. TARAKA RAMA RAO :- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020".

MR.SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020".

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR.SPEAKER :- Now, I request the Minister to move the Motion for taking into consideration the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill, 2020.

SRI K. TARAKA RAMA RAO :- Speaker Sir, I beg to move:

"That the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS) Bill 2020, be taken into consideration".

MR.SPEAKER :- Motion moved. Now, I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ కె. తారక రావూరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, భారతదేశంలోనే శరవేగంగా పట్టణీకరణ చెందుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నది. దాదాపుగా 42 శాతం జనాభా పట్టణ ప్రాంతాలలో నివశిస్తున్నారు. రాష్ట్రంలోని పట్టణాలను ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి చేయాలని, సరైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ఒక లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకు పురపాలకలో సమూలమైన మార్పులు తీసుకరావాలనే ఉద్దేశంతోనే నూతన పురపాలక చట్టాన్ని కూడా మనం ఇదే సభలో 2019 సంవత్సరంలో తీసుకొచ్చాము. ఈ చట్టం ప్రకారం పౌరుడు కేంద్రంగా పారదర్శకమైన సేవలందించడంలో ట్రాన్స్‌పరెంటుగా సమయపాలనను కూడా టైం బౌండ్ పద్ధతులలో కొన్ని విశిష్టమైన సేవలందించాలనే ఒక లక్ష్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్నది. దానితోబాటుగా కేవలం విధులు నిర్వచించడమే కాకుండా నిధులను కూడా పెద్దఎత్తున పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రతి మునిసిపాలిటీకి అక్కడ ఉండే జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్రంలోని ప్రతి పట్టణానికి కూడా అందిస్తున్న విషయం గౌరవ శాసన సభ్యులందరికీ తెలుసు.

పట్టణంలో నివసించే పౌరులు తాము ఒక సొంత ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతులు తీసుకునే ప్రక్రియ ఏదైతే ఉన్నదో ఆ విషయంలో ఉన్న ఇబ్బందులను గమనించి అక్కడ ఉన్న అవినీతిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే 2015వ సంవత్సరంలో డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం (DPMS)ను రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు ఆ సిస్టంను అమలులోకి తేవడం జరిగింది. DPMS సిస్టం తెచ్చినప్పటికీ దీనికి చట్టబద్ధత లేకపోవడం అధికారులకు విచక్షణాధికారాలు ఉండటం, దీనివలన టౌన్ ప్లానింగ్ వారి విషయంలో కొంత ప్రజలు ఇబ్బంది పడుతుండడం వలన వంద శాతం ట్రాన్స్‌పరెన్సీ సిస్టం తీసుకరావాలి, పారదర్శకంగా స్వీయ ధృవీకరణ పత్రం అంటే సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టంను తీసుకరావడం వలన రాష్ట్రంలోని పౌరుల మీదనే బాధ్యత పెట్టి పౌరులు కూడా బాధ్యతాయుతంగా ప్రభుత్వంతో కలిసి పనిచేసే ఒక మంచి విధానాన్ని అటు బిల్డింగు పర్మిషన్‌ల విషయంలో గానీ లేఅవుట్ విషయంలో గానీ తీసుకొని రావాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతులు, ఆమోదం మరియు స్వీయ ధృవీకరణ విధానం ద్వారా టిఎస్ బిపాస్ చట్టాన్ని సభ ముందు ఆమోదం కోసం పెడుతున్నాము.

తెలంగాణ మునిసిపల్ చట్టం,2019 అదే రకంగా GHMC చట్టం రెండూ భిన్నంగా ఉన్నాయి. రెండింటిని కూడా కలుపుతూ ఉన్న డిపిఎస్ చట్టానికి చట్టబద్ధత తెస్తూ ఒకే యూనిఫామిటీ తేవాలనే ఉద్దేశంతో చాలా సులువుగా ట్రాన్స్‌పరెంట్‌గా అందరికీ అర్థమయ్యే విధంగా టి.ఎస్‌బిపాస్ చట్టాన్ని తీసుకొచ్చాము. గతంలో మాన్యువల్‌గా ఉన్న సిస్టాన్ని DPMS చేసుకున్నాము. ఆ DPMS సిస్టానికి పస్తుతం చట్టబద్ధత కల్పిస్తూ ఈ చట్టాన్ని తీసుకొచ్చాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ఒక విషయం చెబుతుంటారు. ఏ చట్టం రూపకల్పన చేసినా ఆ చట్టం వలన ప్రజలకు నేరుగా లాభం

జరగాలని చెబుతుంటారు. అందుకే అవినీతిరహితంగా మధ్యదళారీ వ్యవస్థ లేకుండా భవన నిర్మాణ అనుమతులు మరీ ముఖ్యంగా పేదవారికి సులువుగా అనుమతులు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వాల హయాంలో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి నిర్దిష్టకాలపరిమితి ఎన్నడూ పెట్టలేదు. ఒక ఇంటి పర్మీషన్ కోసం దరఖాస్తు చేసుకున్న తరువాత ఆ పర్మీషన్ ఎప్పుడైనా ఇచ్చే విధంగా వారికి ఇష్టం ఉన్నప్పుడు ఎప్పుడైనా ఇచ్చే ఒక విచక్షణాధికారం గతంలో ఉండేది. కానీ ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు అంటే హైదరాబాదు నగరంతోబాటు అన్ని మునిసిపాలిటీలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఇందులో 75 గజాల స్థలంలో ఇళ్లు కట్టుకునే వారు ఎవరైనా సరే ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. Anything below 75 Sq.Yards ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదనే ఒక విప్లవాత్మకమైన సంస్కరణను తీసుకొస్తున్నాము. దీనివల్ల లక్షలాది మంది, కోట్లాది మంది పేద ప్రజలకు లాభం జరుగుతుందని ఆశిస్తున్నాము.

2.10 మ. అదేరకంగా 75 గజాల నుండి 600 గజాల వరకు అంటే, 500 స్క్వేర్ మీటర్లు గానీ, 600 గజాలు గల మధ్యతరగతి వారు ఎవరైతే ఉంటారో వారు instant permission తీసుకోవచ్చు. వారు కూడా ఆన్‌లైన్ అప్లై చేస్తే చాలు. స్వీయ ధృవీకరణ ద్వారా వారికి కూడా వెనువెంటనే అనుమతినిస్తాం. తద్వారా దరఖాస్తు దారులు ఏవరైతే ఉంటారో వారిలో 80శాతానికి పైగా రిలీఫ్ ఉంటుంది. Instant permission, instant self certification ద్వారా టౌన్ ప్లాన్ అధికారులతో గానీ, మున్సిపాలిటీలతో గానీ ఈ ఇంటర్‌ఫేస్ తగ్గడం వల్ల చాలా మంచి లాభం, బ్రహ్మాండమైన వెసులుబాటు వారికి కలిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా 600 గజాలకు పైగా ఉన్న భవనాలకు అనుమతి కావాలంటే, లేదా లేఅవుట్ అనుమతి అవసరమున్నా కూడా ఏ రకంగానైతే టిఎస్-ఐపాస్ చట్టం 2014 నవంబర్‌లో మనం తెచ్చుకున్నామో, అదే విధంగా ఇందులో కూడా 21రోజుల్లోనే వారికి అన్ని అనుమతులు ఇచ్చేవిధంగా, ఒకవేళ 21 రోజుల్లో గనుక అనుమతులు ఇవ్వకపోతే 22వ రోజు deemed to have been approved అనే సిస్టమ్ కూడా మనం ఈ టిఎస్-బిపాస్ ద్వారా తెస్తున్నాం. తద్వారా ప్రజలకు అపారంగా మేలు జరిగే ఆస్కారం ఉంటుంది.

దీంతోపాటు మరొక ముఖ్యమైన అంశాన్ని కూడా ఇందులో మనం చేర్చుకున్నాం. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను కూడా 15రోజుల్లో ఇచ్చేవిధంగా ఈ చట్టంలో రూపకల్పన చేయడం జరిగింది. 75గజాల వరకు ఉంటే అనుమతి అవసరం లేదు, కేవలం రిజిస్ట్రేషన్ మాత్రమే అవసరం. 75 నుండి 600 గజాల వరకు ఉంటే instant self certification and instant permission. గౌరవ సభ్యులకు ఒక అనుమానం కూడా రావచ్చు. Instant permission and instant registration అంటున్నారు ఈ చట్టాన్ని వినియోగించుకొని మరెవరైనా ప్రభుత్వ స్థలాల్లో గానీ, ఇతరత్రా స్థలాలను దుర్వినియోగం చేసే ఆస్కారం ఉంది కదా అనే అనుమానం రావచ్చు. Instant registration అంటే ఎట్లా ఉంటుందంటే, ఇన్‌స్టాంట్‌గా మున్సిపాలిటీ నుండి ప్రభుత్వ రాజముద్ర వేసి వారికి అనుమతినిస్తాం. అది కొన్ని షరతులకు లోబడి ఉంటుంది. పౌరుడి మీద బాధ్యత, విశ్వాసం పెట్టినప్పుడు మళ్లీ వాళ్లు ఎవరైనా తప్పు చేసినా కూడా చర్య తీసుకొనే వెసులుబాటు ప్రభుత్వానికి కూడా ఉండాలి. కాబట్టి, ఉదాహరణకి ఏదైనా ప్రభుత్వ స్థలంలో గనుక ఇన్‌స్టంట్ అనుమతి తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని దుర్వినియోగం చేసినా లేదా ఇతరుల స్థలాన్ని దుర్వినియోగం చేసినా ఎలాంటి నోటీస్ లేకుండా కూలగొట్టే అధికారం కూడా ఈ చట్టం ద్వారా ప్రభుత్వానికి ఉంటుంది. అంటే తప్పు చేస్తే శిక్షించాలి అదేవిధంగా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించే విధంగా పారదర్శకంగా వారికి వెసులుబాటును కూడా కల్పించే విధంగా ఈ చట్టం తీసుకురావడం జరిగింది. చాలా మంచి చట్టం, చాలా పురోగమనశీల చట్టం. ఈ చట్టం చేసేటప్పుడు కూడా ఇంకేదైనా రాష్ట్రంలో ఇట్లాంటి చట్టం ఉందా అని మొత్తం వెతికాం. National Institute for Urban Management అని ఉంది. వారి ద్వారా స్టడీ కూడా చేయంచాం. ఈ దేశంలో కాక, ప్రపంచంలోనే కొన్ని నగరాల్లో ఇట్లాంటి విప్లవాత్మకమైన చట్టాలున్నాయి తప్ప, ఈరోజు భారతదేశంలోనైతే ఎక్కడా కూడా ఇంత గొప్ప చట్టం, ఇంత రెవల్యూషనరీ చట్టం లేదు. Urban Developments, Municipal reformలో, మున్సిపాలిటీ పరిధిలో ఇది ఒక అద్భుతమైన సంస్కరణగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు తీసుకువస్తున్నాం. సభ్యులంతా సహకరించి ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب احمد بن عبداللہ بالالہ (JANAB AHMED BIN ABDULLAH BALALA)!

Building permission approval and self certification وزیر بلدیہ نے جو بل پیش کیا ہے system کے بارے میں بے عوام کو جو کافی سہولتیں اور وہ آفسوں کے جو چکر کاٹنے پڑتے ہیں ان سے آئیں نجات

ملے گی اور ان کے لئے آسانی ہوگی۔ Self certification میں آدمی کو خود یہ کہنا ہے کہ وہ جو بھی دستاویز پیش کر رہا ہے وہ صحیح ہے۔ اگر وہ غلط بیانی سے کام لے گا تو بغیر کسی نوٹس کے آپ اس کی عمارت کو منہدم کر دیں گے۔ میری آپ سے گزارش ہے کہ اس میں دستاویز کوئی بھی ہو، اگر کسی کے پاس پرانے لنک دستاویزات نہیں ہیں، یا وہ مطمئن ہے تو وہ Affidavit کے ذریعہ آن لائن کے ذریعہ آپ سے یہ کہہ سکتا ہے کہ اس کی جائیداد صاف ستھری ہے چاہے وہ نوٹری دستاویز ہی کیوں نہ ہو۔ اگر اس نوٹری کو بعد میں کوئی چیلنج کرتا ہے تو یہ سمجھا جائے گا کہ اس نے غلط بیانی سے کام لیا، اس وقت آپ اس کے خلاف کارروائی کر سکتے ہیں۔ اگر اس کی نوٹری صحیح ہے اور وہ غریب آدمی ہے جو رجسٹریشن کے لئے پیسا نہیں دینا چاہتا ہے تو اس consider کو بھی کرنے کا آپ اس بل میں provision رکھئے۔ جیسا ہمارے ایم صاحب نے one time registration کی سہولت دینے کے بارے میں کہا کہ نوٹری کے دستاویزات کو بھی one time سہولت کے لئے ایک پلان بنایا جائے گا۔ یہاں ان لوگوں کو بھی بہت تکلیف ہو رہی ہے تو میں آپ سے کہوں گا کہ یہ ایک کافی اچھی چیز ہے لیکن پہلے intimation for registration سو گز تک تھا، اب آپ نے اس کو 75 گز کیا ہے۔ آن جب سب چیزوں کو میٹر میں دیکھا جا رہا ہے تو آپ اس کو بھی میٹر میں کر دیجئے، جیسے اسے 75 میٹر تک کیا جا سکتا ہے۔ Without permission صرف رجسٹریشن جو کروانا ہے، اس کو آپ کم از کم 75 میٹر کر دیجئے، اس لئے کہ جب سب چیزوں کو میٹر ہی میں دیکھا جا رہا ہے تو وہ بھی میٹری میں ہو جائے گا۔ یہاں میں یہ بھی کہنا چاہتا ہوں کہ لاک ڈاؤن کی مناسبت سے آپ نے جو 90% Interest Deduction Scheme کو لایا ہے، اس سے کئی لوگ استفادہ کرنا چاہ رہے ہیں اور اس سے عوام کا کافی فائدہ ہو رہا ہے۔ آن چونکہ لوگ معاشی تنگی سے گزر رہے ہیں، اس لئے قسط کے بلوں اور جی ایچ ایم سی ٹیکس بھرنے کی کل جو آخری تاریخ ہے، میں گزارش کرتا ہوں کہ اس میں اگر دو مہینے کی توسیع کر دی جائے تو بڑی مہربانی ہوگی۔ ہم اس بل کا خیر مقدم کرتے ہیں۔ شکریہ۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, TS-bPASS, Telangana State-Building Permission Approval and Self Certification System Act,2020. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రివర్యులు కె.తారక రామారావు గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. అధ్యక్షా, దీంట్లో Self Certification ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న 21 రోజుల్లో అనుమతి ఇస్తున్నాం అంటున్నటువంటి అంశాలు కొత్తగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుకునేవారికి వెసులుబాటుగా ఉందని మంత్రి గారు చెబుతున్నారు.

ఈ Self Certification ఇచ్చే క్రమంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తరువాత 21 రోజుల్లో మొత్తం క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతుంది. If the permission is not issued on the building application within the time prescribed then the approval will be deemed to have been issued as may be prescribed. Deemed to have been approved అనే దానిమీద, సాధారణంగా గతంలో కూడా ఇటువంటి చట్టాలు చేసేటప్పుడు ఇటువంటిది ఉండేది. ఈ deemed to have been approved అనే దరఖాస్తుకి బయట ఎక్కడా కూడా వాల్యూ ఉండటం లేదు. ఎందుకంటే, ప్రభుత్వం ఇచ్చేటువంటి ఆ సర్టిఫికెట్ మీద ఎక్కడా కూడా ఇంతవరకు ఎవరు కూడా స్టాంప్ సర్టిఫికేట్ ఇవ్వడం లేదు. స్టాంప్ సర్టిఫికెట్ లేకపోతే ఫండింగ్ ఏజెన్సీస్ గానీ మిగతా డిపార్ట్‌మెంట్స్ దగ్గర ఆ సర్టిఫికెట్ చూపిస్తే ముందుకు పోయే పరిస్థితి ఉండదు. ఎందుకంటే కార్పొరేషన్స్‌కి సంబంధించినటువంటి పెద్ద, పెద్ద కంపెనీలు వచ్చినా గానీ, భవన నిర్మాణాలు ఇక్కడ పెరగాలన్నా గానీ సాధారణంగా 30% equity, 70% debt పెట్టి పోతుంటారు. అలా అప్పుల కోసం పోయినప్పుడు ఈ సర్టిఫైడ్ లేకపోతే ఎవరూ, ఏ బ్యాంకులు కూడా ముందుకు రావు. Deemed to have been issued the certificate అనే దానికి కూడా సర్టిఫికెట్ మీద సైన్ చేసి, ఆ సర్టిఫికెట్ రిలీజ్ చేసి ఉంటే, దానికి వాలిడిటీ ఉంటుంది. అటువంటి వెసులుబాటు ఏమైనా దీనిలో పెడుతున్నారా? లేదా అనేది గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే దీంట్లో, The Clause 11 states that the permission issued under deemed clause can be revoked by the Commissioner within 21 days from the date of deemed approval if it is found that deemed approval has been obtained by misrepresentation of the facts or false statements. ఒకవేళ ఇచ్చిన తరువాత కూడా ఇది false representation ఇచ్చి తీసుకున్నారనే ఉద్దేశంతో 21రోజుల్లో అధికారులు అనుమతులు రద్దు చేయవచ్చు అనే క్లాజ్ పెట్టడం కంటే, అసలు ముందుగానే ఈ 21రోజుల్లోనే ఏవైనా తప్పులున్నాయా? లేదా అని క్లియర్ చేసుకొని ఇవ్వాలని తెలియజేస్తున్నాను. మనం చూసుకోలేదు, క్లియర్ చేయలేదంటే, fault lies with us. That means we are not taking the applications seriously. కాబట్టి, ఆ దరఖాస్తును 10 రోజుల్లోనో, 21 రోజుల్లోనో అనుమతించడమా, అనుమతించకపోవడమా చూసుకోవాలి. లేకపోతే deemed to have been approved అనే దానిని అలా వదిలేయడమే కరెక్ట్ అని నేను భావిస్తున్నాను.

అలాగే అనుమతినిచ్చేటువంటి State Level Committee గానీ, Nodal Agency Committee గానీ పెట్టినప్పుడు సాధారణంగా ఈ అనుమతి కోసం నెలలో రెండుసార్లు సమావేశం అవుతామని ఇందులో చెబుతున్నారు.

2.20 మ. 21 రోజుల్లో అప్రూవల్స్, క్లియరెన్సులు పూర్తి కావాలనే ప్రభుత్వ ఉద్దేశమే కరెక్టయితే పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటున్నది కాబట్టి, మీటింగ్స్‌లోనే, చర్చకు వచ్చిన అంశాలకు సంబంధించిన మినిట్స్‌ను కూడా అదే మీటింగ్‌లో, అప్పటికప్పుడే ఫైనల్ చేసినట్లయితే, ఆలస్యానికి తావుండదు, పారదర్శకంగా కూడా ఉంటుంది. అలా కాకుండా, ఆ సమావేశం తాలూకు నిర్ణయాలను వచ్చే సమావేశంలో పెట్టి, ఆమోదం పొందడానికి టైం తీసుకుంటే, ఈ మధ్య వ్యవధిలోనే చాలా రకాలుగా మతలబులు జరగడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అందుకు ఆస్కారం ఇవ్వకుండా, ఆ సమావేశంలోనే, అప్పటికప్పుడు మినిట్స్ ఫైనల్ చేసుకోవడానికి ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం పట్టదు. ఆ సమావేశంలోనే మినిట్స్‌ను నోట్ చేసుకునే అధికారి కూడా ఉంటాడు కాబట్టి, మినిట్స్‌ను అక్కడికక్కడే క్లియర్ చేసుకున్నట్లయితే, మీరనుకున్న ఉద్దేశం నెరవేరడానికి అవకాశం ఉంటుంది.

అలాగే పొల్యూషన్ క్లియరెన్సు. రాష్ట్రానికి సంబంధించిన అన్ని శాఖల క్లియరెన్సులు కూడా సింగిల్ విండో విధానంలో ఇస్తామని చెబుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పొల్యూషన్ క్లియరెన్సు కొరకు వాళ్లతో మాట్లాడి, వాళ్లకు సంబంధించిన అధికారిని కూడా మెంబర్‌గా కమిటీలో పెట్టి, మాతో పాటు మీకు సంబంధించి కూడా, నార్మ్స్ క్లియర్‌గా ఉంటే, మీరు కూడా అందుకు సంబంధించి క్లియరెన్సు ఇవ్వండి అని చెప్పినట్లయితే, అప్పుడు ఈ సింగిల్ విండో క్లియరెన్సుకి పరిపూర్ణత ఉంటుంది. అది లేకపోతే, మనం క్లియరెన్సు ఇచ్చిన తరువాత కూడా వాళ్లు ఆ క్లియరెన్సు కొరకు నెలల తరబడి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగితే, ఉపయోగం లేకుండా పోతుంది.

ఇందులో మరొక క్లాజు కూడా పెట్టారు. ముందస్తు నోటీసు కూడా ఇవ్వకుండా, కూలగొట్టే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని చెబుతున్నారు. కాని ఈ స్వతంత్ర భారతదేశంలో ముందు నోటీసు ఇచ్చి, కూలగొట్టడం పద్ధతి. కాని నేరుగా వెళ్లి, కూలగొట్టిన తరువాత స్థానికంగా ఉన్న అధికారి తప్పుడు విధానం వల్లనో, మరొక దాని వల్లనో, ఆ కూలగొట్టబడిన భవనం అంతా కరెక్టుగా ఉందని తెలిస్తే, ఆ కూల్చిన అధికారిపై తీసుకునే చర్యల గురించి ఇందులో ఎక్కడా పెట్టలేదు. భవనాన్ని కూల్చే విషయంలో, వయోలేషన్ ఉందని మీరు భావిస్తే, అప్పుడు కొంత కనీస గడువుతో వారికి ఒక నోటీసు ఇచ్చి, అతను తన వాదన చెప్పుకోవడానికి అవకాశం ఉండేటట్లు చేస్తే తప్ప, లేకపోతే అధికారులు పెద్ద ఎత్తున ప్రజల మీద పడి, వారిని ఇబ్బందులకు గురిచేయడానికి ఆస్కారం ఇస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను. నేను చేసిన ఈ సూచనల గురించి గౌరవ మంత్రిగారు క్లారిటీ ఇస్తారని ఆశిస్తున్నాను.

అలాగే మనకు కేంద్ర ప్రభుత్వం నుండి రెరా (RERA) చట్టం అని ఒకటుంది. నిర్ణీత వ్యవధిలో భవనం పూర్తిచేసి, అప్పగించకపోతే బిల్డర్ మీద చర్య తీసుకునే అవకాశం కూడా ఉంది. Deemed to have been approved అన్న క్లాజుతో పాటు, ఈ అంశం కూడా చేర్చకపోతే, మరొక చోట అతని దరఖాస్తు పెండింగ్‌లో పడి, బిల్డరేమో నాకు అనుమతులు వచ్చాయని కొనుగోలుదార్లతో ఒప్పందాలు కుదుర్చుకుని, నిర్ణీత వ్యవధిలో నేను భవన నిర్మాణం పూర్తిచేస్తానని అగ్రిమెంటు చేస్తే, రేపు ఒకవేళ మరొక చోట క్లియరెన్సు కాకపోతే, రెరా చట్టం క్రింద సదరు బిల్డర్‌ని కూడా లోపల వేసే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఈ అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని, మనం చేసే ప్రతిది కూడా క్లియర్‌గా ఉంటేనే ఉపయోగకరంగా ఉంటుందని తమరి ద్వారా మంత్రిగారికి చెబుతూ, నేను లేవనెత్తిన అంశాల గురించి కూడా అర్థవంతంగా ఉండేలా ఈ బిల్లులో చేరిస్తే, మా కాంగ్రెస్ శాసనసభా పక్షం నుండి మాకెటువంటి అభ్యంతరం ఉండదని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

నేను కొన్ని సందేహాలు లేవనెత్తాను. చట్టాలనేవి ప్రజలకు ఉపయోగపడాలని మనం చట్టసభల్లో చేస్తాము. ఇందులో ఎటువంటి లొసుగులు లేకుండా, మనం లేవనెత్తిన అంశాల గురించి వారు సమాధానం చెబితే, అది మాకు అంగీకారమైతే తప్పకుండా స్వాగతిస్తాము. బాగా లేకపోతే మాకున్న అభ్యంతరాలు చెబుతాము. ఇంతకుముందు నేను చెప్పడానికి ప్రయత్నిస్తే ఆర్థిక శాఖామంత్రిగారు నాకు అవకాశమివ్వకుండా, ఉపన్యాసం చెప్పారు. నేను లెక్కలు మాట్లాడాను, వారేమో రాజకీయ ఉపన్యాసం ఇచ్చారు.

శ్రీ డి. సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్) :- అధ్యక్షా, The Telangana State Building Permission, Approval and Self-Certification System (TS-bPASS) Bill అనేది ఒక అద్భుతమైన చట్టం. భారతదేశంలో ఇతర ఏ నగరాల్లో కూడా లేని చట్టం మన హైదరాబాద్ జీహెచ్ఎంసికి మరియు రాష్ట్రం మొత్తం వర్తించే విధంగా తీసుకురావడం తెలంగాణ ప్రభుత్వం యొక్క ముందుచూపు అనుకోండి, విజన్ అనుకోండి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అనుమతులు సక్రమంగా అందించే ప్రక్రియ అనుకోండి. చట్టాలు చేయాలంటే కూడా విజన్ ఉండాలి. ఆ చట్టం గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. ఈ చట్టం వలన ప్రజలకు ఎదురవుతున్న కష్టాలు ఏమిటి, నష్టాలు ఏమిటి అనేది తెలిసి

ఉండాలి. ఆ కష్టనష్టాలను అధిగమించే విధంగా చట్టంలో మార్పులు ఏమి చేయాలి అనే ఆలోచన పాలకులకు ఉండాలి.

దౌర్భాగ్యం ఏమిటంటే గత ప్రభుత్వాల హయాంలో లోతైన అధ్యయనం జరగక, బూజు పట్టిన చట్టాలను అనుసరిస్తూ వచ్చారు. మన జీహెచ్ఎంసికి 1950లో చేసిన చట్టం యొక్క నిబంధనల ప్రకారమే నడుస్తున్నది. కాలం మారింది, మనుషులు మారారు. శరవేగంగా నగరాలు అభివృద్ధి చెందుతున్నాయి. కాని ఇప్పటివరకు చట్టంలో మార్పు రాకపోవడం నిజంగా చాలా శోచనీయం. మన ముఖ్యమంత్రిగారు ఈ పరిస్థితిని అంతా గ్రహించి మార్పులకు శ్రీకారం చుట్టారు. జీహెచ్ఎంసికి ప్రజలు ఎక్కువగా టౌన్ ప్లానింగ్ మరియు ప్రాపర్టీ డిపార్టుమెంటుకి చెందిన పనుల కొరకే వస్తుంటారు. ఆ రెండు చోట్లనే లొసుగులున్నాయి. అక్కడనే ఎక్కువగా ఇబ్బందులున్నాయి కాబట్టి, ప్రజలకు వీటినుండి విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో ఈ రోజు తెలంగాణ బి.పాస్ చట్టం తీసుకురావడం నిజంగా చాలా సంతోషం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2015లో, బిల్డింగ్ పర్మిషన్ల విషయంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఇ-ఆఫీస్ అనే ఒక చిన్న ప్రయోగాన్ని ఆరోజుల్లో చేయడం జరిగింది. ఈ మార్పు వలన కొన్ని రకాలైన కష్టాలను అధిగమించి, సక్రమంగా పర్మిషన్లు ఇచ్చే ప్రక్రియను చేపట్టారు. దాని ద్వారా కొంచెం మెరుగైన సౌకర్యాలు ప్రజలకు కల్పించగలిగారు కాని పూర్తి స్థాయిలో కల్పించలేకపోయారు. ఇ.ఆఫీసు ద్వారా అధికారులకు ఫైల్ మూవ్‌మెంటుని ట్రాక్‌చేసే విధానం ఉండేది కాని ప్రజలకు ఆ అవకాశం ఉండేది కాదు. కాబట్టి ఈ విషయంలో మరింత లోతుగా అధ్యయనం చేసి, అంతకంటే మెరుగైన విధానం తీసుకురావాలని డిపిఎంఎస్ సిస్టం తీసుకురావడం జరిగింది. అంటే Development Permission Management System అన్న మాట. ఈ విధానంలో ఎవరైనా సరే, అనుమతుల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని 2016వ సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అమలులోకి వచ్చింది. ఈ పద్ధతిలో కూడా ప్రజలకు చాలా మెరుగైన సౌకర్యాలు కలిగినాయి. కాకపోతే ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిన అవసరాన్ని గుర్తించి, మరల ఇంకొకసారి లోతైన అధ్యయనం చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశంతో కొన్ని మార్పులు చేశారు. ఈ డిపిఎంఎస్ విధానం ప్రకారం మళ్లీ బిల్డింగ్ పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసిన వాళ్లు ఎవరైతే ఉన్నారో వాళ్లు పొల్యూషన్ సర్టిఫికెట్ కానివ్వండి, ఫైర్ డిపార్టుమెంటు ఎన్‌వోసి కానివ్వండి, లేదా ఎయిర్‌పోర్టు నుండి, ఇరిగేషన్ డిపార్టుమెంటు ఎన్‌వోసి కానివ్వండి, లేదా రెవెన్యూ డిపార్టుమెంటు ఎన్‌వోసి కావచ్చు, వీటన్నింటిని పొందాలంటే అతను ఆయా శాఖల చుట్టూ తిరగాలి, కొన్ని నెలల సమయం కాలయాపన జరిగి, చివరికి అతను అలిసిపోయే విధంగా ఈ నిబంధనలున్నాయి. కాబట్టి మరింత మెరుగైన చట్టం ఒకటి తీసుకురావాలనే ఉద్దేశంతో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ బి.పాస్ చట్టాన్ని ఈరోజు మనదగ్గర ప్రవేశపెట్టడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా మన దగ్గర చట్టాలు చేసినప్పుడు వాటి గురించి ప్రజలకు తెలియవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ చట్టం ప్రకారం ఎవరూ కూడా మున్సిపల్ ఆఫీసుకి వెళ్లి, దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. మన దగ్గర స్మార్ట్ ఫోన్ ఉన్నా, ట్యాబ్ ఉన్నా సరిపోతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. 75 గజాల స్థలానికి బిల్డింగ్ పర్మిషన్ కావాలనుకుంటే ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకుంటే, 21 రోజుల్లో పర్మిషన్ వస్తుంది. అలాగే 600 గజాల లోపు బిల్డింగ్ పర్మిషన్ కావాలన్నా, ఆ వ్యవధిలోపే వచ్చేస్తుంది. ఇంతకుముందు నేను చెప్పినట్లు గతంలో మాదిరిగా అన్ని డిపార్టుమెంట్లు తిరిగే పనిలేకుండా, అన్ని డాక్యుమెంట్లతో దరఖాస్తుని అప్‌లోడ్ చేసుకుంటే, 21 రోజుల్లో అనుమతులు లభించే అవకాశం ఏర్పడింది.

2.30 మ. తద్వారా అవినీతిని అంతం చేసే ఆస్కారం ఉంటుంది. గతంలో ఐదంచెల విధానం ఉండేది. టౌన్ ప్లానింగ్ అధికారి వద్దకు వెళ్లి బిల్డింగ్ ప్లాన్ గురించి అప్లై చేస్తే ఎసిపి, సిపి మరియు డిసి లెవెల్లో మూడు నాలుగు అంచెల్లో తిరిగి మరల ఫైలు ఎసిపి దగ్గరకు వచ్చిన తరువాత ఫీజు కడితే తప్ప అనుమతులు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఇప్పుడు అటువంటివన్నీ లేకుండా నేరుగా పర్మిషన్ తీసుకునే అవకాశం ఉంది. డెబ్బయి ఐదు గజాల నుండి ఆరు వందల గజాల లోపల దాదాపు రెండు లక్షల ఇరవై వేల పర్మిషన్లు జిహెచ్ఎమ్‌సి, హెచ్ఎమ్‌డిఏ, డిటిసిపి పరిధిలో ఈ సంవత్సరం ఉన్నాయి. ఇందులో డెబ్బయి ఐదు గజాల నుండి ఆరు వందల గజాల లోపల పర్మిషన్లకు అప్లై చేసుకున్న వారి సంఖ్య దాదాపు 95.15 శాతం మంది ఈ కేటగిరీలో ఉన్నారు. మిగిలిన వారు 4.85 శాతం మాత్రమే ఉన్నారు. కాబట్టి, పేద వర్గాల వారికి, మధ్య తరగతి వారికి ఇదొక వరం లాంటిది. పెను మార్పులకు ఒక నాంది లాంటిది. చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ముందు చూపుతో కేటీఆర్ గారు తీసుకువచ్చిన ఈ చట్టాన్ని రాబోయో రోజుల్లో ప్రజలందరూ హర్షిస్తారు. ఇందుకు చిన్న చిన్న సలహాలను ఇవ్వదలచుకున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యులు బలాల గారు చెప్పినట్లు, ఈ చట్టంలో ఏమైన నోటరీ డాక్యుమెంట్లు ఉంటే

కన్సిడర్ చేయమని చెప్తున్నాను. కాకపోతే, నోటరీ డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి, సైట్ ఇన్స్‌పెక్షన్ చేసి, సైట్ ఖాళీగా ఉంది, దృవీకరణ పత్రం సదరు సైట్ గల వారిదే అని తెలిసిన తరువాత కన్సిడర్ చేస్తే పేద ప్రజలకు ఇంకా బాగా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారు డెమాలిషన్‌కి సమయం ఇస్తే బాగుంటుందని చెప్పారు. నాది ఒక చిన్న సలహా ఏమంటే, ఈరోజు హైదరాబాదులో గాని, దేశంలోగాని, రాష్ట్రంలో గాని ఉన్న ప్రజలందరికీ చట్టం అంటే, గౌరవం భయం ఉండాల్సిందే. చట్టం అంటే గౌరవం, భయం లేకపోవడం వలన హైదరాబాదులో అనధికారిక కట్టడాలు ఇబ్బడిముబ్బడిగా జరగడం వలన అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు రవాణ, ట్రాఫిక్, వర్షం పడితే నీళ్లు ప్రవహించే విధానంలో గాని అనేక ఆటంకాలు ఏర్పడ్డాయి. కాబట్టి, ఎవరికీ ఎక్కువ సమయం ఇవ్వకుండా చట్టం అంటే గౌరవం, భయం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తూ, ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోరుకంటి చందర్ (రామగుండం) :- అధ్యక్షా, టిఎస్ బిపాస్ చట్టం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు. గతంలో పరిపాలించిన పాలకులు, ప్రభుత్వాలు ప్రజల సంక్షేమ అభివృద్ధికి మాత్రమే పరిమితమయ్యాయి. కానీ, గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో గౌరవ కేటీఆర్ గారు తెలంగాణలోని సంస్కరణలవైపు దృష్టి సారించారు. తెలంగాణ ప్రజల అవసరాల పరిస్థితుల పట్ల పూర్తిగా అవగాహన కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దూర దృష్టితో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త పథకాలను ప్రవేశ పెట్టారు. దీనికి యువ నాయకులు, పురపాలక శాఖ మంత్రివర్యులు కే.టీ. రామన్న సాంకేతికతను జోడిస్తూ, జరుగుతున్న పట్టణ ప్రగతి ప్రాంతీయ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 అనే గొప్ప చట్టాన్ని రూపొందించిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ చట్టానికి అనుగుణంగా టిఎస్ బిపాస్ బిల్లును ప్రవేశ పెట్టడం జరుగుతుంది. మానవ ప్రమేయం ఉన్న చోట అవినీతికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి, అవినీతికి సమూలమైన నిర్మూలన కోసమే, అవినీతి రహిత తెలంగాణగా తీర్చిదిద్దడం కోసం ప్రత్యేకంగా బిపాస్ బిల్లు దోహదపడుతుందని నేను సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను.

పరిశ్రమల స్థాపనకు సులభమైన పద్ధతిలో అనుమతుల కోసం భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గౌరవ మంత్రి కె.టి.రామన్న గారి నాయకత్వంలో అద్భుతంగా అమలు అవుతున్న టిఎస్ ఐపాస్ తరహాలో ప్రవేశ పెట్టిన మరో విప్లవాత్మకమైన చట్టమే టిఎస్ బిపాస్ అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. టిఎస్ ఐపాస్ సాధించిన విజయాలను మనం ఒకసారి గమనించినట్లైతే ఐదు సంవత్సరాల కాలంలోనే 1.73లక్షల కోట్ల పెట్టుబడులతోబాటు, 13లక్షల పైచిలుకు ఉద్యోగాలు సాధించినటువంటి ఘనత టిఎస్ ఐపాస్‌కు దక్కుతుంది. అనేక రాష్ట్రాలే కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు కూడా టిఎస్ ఐపాస్ గురించి మన దగ్గర నుండి నేర్చుకున్నవే. అంటే, ఇది యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణం. అందుకే what Telangana does today, rest of India will follow tomorrow అని అనవచ్చు. మూస పద్ధతులను విడనాడి మారుతున్న కాలానికి అనుగుణంగా గతంలో ప్రవేశపెట్టిన నూతన పంచాయతీ చట్టమే కావచ్చు, తెలంగాణ మున్సిపాలిటి యాక్టు 2019 కావచ్చు, మొన్ననే ఆమోదం పొందిన తెలంగాణ రెవెన్యూ చట్టం కావచ్చు పరిపాలన సంస్కరణలు అంటే వట్టి మాటలు కావు. చేతల్లో చూపిస్తున్న ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారు అని చెప్పవచ్చు.

కేటీ రామారావుగారి వంటి దూరదృష్టి కలిగినటువంటి వ్యక్తి నాయకత్వంలో పని చేయడం మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యుడిగా నాకు ఇది గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. పేదల కోసం కేసీఆర్ గారు మరియు కేటీఆర్ గారి హృదయం ఎంత పరితపిస్తుందో దీనిని బట్టి అర్థమౌతుంది. 75 చదరపు గజాల లోపు వ్యక్తిగత నివాసాలకు ఎటువంటి అనుమతులు లేకుండా కేవలం ఒక్క రూపాయి టోకెన్ ఫీజు చెల్లించడంతోనే అనుమతులు నేరుగా ఇచ్చే పరిస్థితి ఉంది. 63 చదరపు గజాల నుండి 200 చదరపు గజాల వ్యక్తిగత నివాస భవనాలకు తనికీ లేకుండా ఆన్‌లైన్‌లోనే తక్షణ అనుమతులు ఇవ్వడం అనేది పేద ప్రజలకు ఒక వరంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, పేద, మధ్య తరగతి ప్రజలు ఏమైనా నిర్మాణాలు చేయాలంటే, ఎన్ని తిప్పలు పడాలనేది మనందరం ప్రత్యక్షంగా చూస్తున్నాం. అశుష్టమైనటువంటి నిబంధనలు సామాన్య ప్రజలకు గందరగోళం కలిగించడమే కాకుండా అవినీతి వివాదాలు, అనవసరమైన జాప్యాలకు అవకాశం పెంచుతున్నాయి. 23.2 శాతం అనుమతులు పొందడానికి ఏదో రకంగా లంచాలు ఇస్తున్నారని వరల్డ్ బ్యాంక్ ఇంటర్నేషనల్ సర్వే ఇండెక్స్ ప్రపంచ వ్యాప్తంగా చెప్తున్నది.

భారతదేశంలో 65 శాతం మంది లంచాలు ఇస్తున్నారంటే, నిజంగా చాలా బాధగా ఉంది.

అందుకే తెలంగాణలో పారదర్శకంగా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా అన్ని రకాల అనుమతులు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా, కేవలం ఒక మొబైల్ ఫోన్ యాప్ ద్వారా పొందవచ్చు అనేది కచ్చితంగా పారదర్శకతను పెంచేది మరియు అవినీతిని అరికట్టే చట్టంగా చెప్తున్నాను. టిఎస్ బిపాస్ కావచ్చు, ఆమోదం పొందిన నూతన రెవెన్యూ చట్టం కావచ్చు, వీటి వలన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌లో మొదటి స్థానంలోకి వెళ్లడానికి అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు రావడానికి అవకాశం ఉండడంతోబాటు, దీని వలన అనేక మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావశాలు దొరుకుతాయి. వ్యవసాయం తరువాత రియల్ ఎస్టేట్ మరియు మౌలిక సదుపాయాలు రెండవ అతి పెద్ద ఉద్యోగ రంగాలుగా కొనసాగుతున్నాయి. టిఎస్ బిపాస్ వలన భవన నిర్మాణ రంగానికి పెద్ద ఊతం లభిస్తుంది. దీని వలన ఎంతో మంది అన్ స్కిల్డ్ మరియు సెమీ స్కిల్డ్ కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. దీని వలన వేగవంతమైన పట్టణీకరణ మరియు అభివృద్ధికి ఊతం లభిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నివాస యూనిట్లు పెరగాలంటే, నిర్మాణ ప్రక్రియలు సులభంగా అయినప్పుడే అని సాధ్యమౌతుంది.

నేను కొన్ని సలహాలు, సూచనలు చేయదలచుకున్నాను. నిర్దేశించిన సమయం లోపు భవన దరఖాస్తుపై ఎలాంటి అభ్యంతరాలు రాకపోతే ఆటోమేటిక్‌గా కొన్ని సార్లు అధికారులు కూడా కావాలని జాప్యం వహించడానికి అవకాశం ఉంది. అర్హత లేకున్నా అనుమతులు ఇప్పించడానికి ప్రయత్నం చేసే ఆస్కారం ఉంది. ఇటువంటివి జరగకుండా ఉండాలంటే చెక్స్ అండ్ బ్యాలెన్స్ ఉండాల్సిందే. ముఖ్యంగా ఏవైనా తప్పులు జరిగితే యజమానితోబాటు సంబంధిత అధికారిపై కూడా రెస్పాన్స్‌బిలిటి ఫిక్స్ చేసినట్లైతే బాగుంటుందనేది నా సూచన. ఎందుకంటే తెలిసో తెలియకో కొంతమంది నిర్మాణాలు చేపడితే కూలగొట్టే అవకాశం ఈ చట్టంలో ఉంది. ఎవరైనా తెలియక నిర్మాణాలు చేపట్టిన తరువాత సదరు అధికారి మళ్లీ వచ్చి వేధించే అవకాశం ఉన్నది. కాబట్టి, తగు జాగ్రత్తలు తీసుకోవాలనేది నా సూచన.

2.40 ప.మ. ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు రెవెన్యూ చట్టంలో చేపట్టబోయే సమగ్ర భూసర్వేలో భూమి హద్దులను ఏ విధంగా అయితే ల్యాటిట్యూడ్, ల్యాంగిట్యూడ్ ద్వారా అక్షాంశాలు, రేఖాంశాలతో ఫిక్స్ చేస్తామని చెప్పడం జరిగిందో అదే రకంగా టిఎస్ బి-పాస్ విధానంలో పర్మిషన్‌కు అప్లై చేసిన సమయంలో జియో ట్యాగింగ్‌ను భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు నిబంధనలకు తావులేకుండా చేసే ఆస్కారం ఉన్నది. జియో ట్యాగింగ్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. పారదర్శకత కోసం నూతన రెవెన్యూ చట్టంలో కొత్తగా ఏ విధంగా అయితే రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్ అప్లికేషన్, పోర్టల్ మరియు లాగ్ బుక్‌లో, పబ్లిక్ డొమైన్‌లో ఉంచడం జరుగుతుందో అదే రకంగా టిఎస్ బి-పాస్ బిల్డింగ్ అప్లికేషన్ ఫామ్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లయితే భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఉంటుంది. బిల్డింగ్ పర్మిషన్‌ను టిఎస్ బి-పాస్‌లో స్పీడ్‌గా ఏ విధంగానైతే ఇస్తున్నామో బిల్డింగ్ సేఫ్టీ కూడా ముఖ్యం కాబట్టి పెద్దపెద్ద భవనాల నిర్మాణం జరిగినప్పుడు కేవలం అప్లికేషన్లు ఇవ్వడమే కాకుండా నిర్మాణం జరిగే సమయంలో, నిర్మాణం పూర్తైన తర్వాత నిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా అని సమీక్ష చేయాలి.

పట్టణ ప్రాంతాలకు సంబంధించి అన్ని రకాల మ్యాప్స్ ఉన్నాయి. ఉదాహరణకు మాస్టర్ ప్లాన్, జోనింగ్ మ్యాప్స్ మొదలగునవి. డిజిటల్ ఫార్మెట్‌లో పోర్టల్ కూడా ఉంచాలని సూచిస్తున్నాను. ఈ విధంగా చేయడం ద్వారా ఏ ప్రాంతాలలో నిర్మాణాలు చేయవచ్చు, ఎక్కడ నిర్మాణాలు చేయకూడదనే క్లారిటీ ఉంటుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. కేటీఆర్ గారి నాయకత్వంలో రూపొందించబడిన టిఎస్ బి-పాస్ చారిత్రాత్మకమైనది. ఈ చట్టం మానవీయ కోణంలో సామాన్యులకు మరియు గృహ నిర్మాణదారులకు ఒక వరప్రధాయినిగా నిలుస్తుంది. అవినీతి సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా టిఎస్ బి-పాస్ చట్టాన్ని ప్రవేశపెట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో ముందుకుపోతుందని ప్రగాఢమైన విశ్వాసాన్ని తెలియజేస్తూ, సంపూర్ణంగా ఈ బిల్లుకు మద్ధతు తెలుపుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, టిఎస్ బి-పాస్ చట్టాన్ని తీసుకొచ్చే ముందు ప్రభుత్వం చాలా సమగ్రంగా గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఉన్న విధానాన్ని కూడా సమీక్షించింది. చాలా విషయాలను లోతుగా అధ్యయనం చేసింది. ఈ చట్టం ద్వారా జరిగే వెసులుబాటు గురించి చెబుతాను. 600గజాలలోపు 95.15 వ్యక్తుల అప్లికేషన్లు వస్తున్నాయి. దానిపైన కేవలం 4.85శాతం మాత్రమే ఉన్నాయి. ఈ చట్టం పాస్ చేయడం ద్వారా సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం తీసుకొనిరావడం ద్వారా ఇన్‌స్టెంట్ రిజిస్ట్రేషన్, ఇన్‌స్టెంట్ పర్మిషన్ అనే సిస్టమ్ ద్వారా, సింగిల్ విండో క్లియరెన్స్ ద్వారా 95శాతం పేద, మధ్యతరగతి ప్రజలకు రిలీఫ్ వెంటనే

లభిస్తుంది. మిగతా 5శాతం ప్రజలకు ఏమి చెబుతున్నామంటే, 21రోజుల్లోనే అనుమతులిస్తాము. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా ఎన్ని శాఖలుంటే అన్ని శాఖలతో కోఆర్డినేట్ చేసుకుని 21రోజుల్లో అనుమతులిస్తామని చెబుతున్నాము. ఎవరైనా అప్లై చేసినప్పుడు వారి డాక్యుమెంట్స్‌లో షార్ట్‌ఫాల్ ఏమైనా ఉంటే మొదటి పది రోజుల్లోనే ఆ అప్లికేషన్లు తిరస్కరించే అధికారం చట్టం ద్వారా ఆయా మున్సిపాలిటీలకు ఉంటుంది. 21వ రోజు దాకవారి వద్దే పెండింగు పెట్టుకుని 20వ రోజు ఏమన్నా చెబుతారేమో అన్న ఉద్దేశంతో షార్ట్‌ఫాల్ ఉంటే మొదటి 10రోజుల్లోనే రిజెక్ట్ చేయండని చాలా స్పష్టంగా చట్టం ద్వారా చెబుతున్నాము. నేను రెండు విషయాలను ఇందాక చెప్పడం మరచిపోయాను ఇప్పుడు చెబుతాను.

జిల్లా లెవల్‌లోనే జిల్లా కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఎందుకంటే చట్టం చేయడమే కాదు, Enforcement is equally important అదే విధంగా అమలు ఏ రకంగా జరుగుతున్నదనేది కూడా పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుంది. కాబట్టి జిల్లా కలెక్టర్లను ఎంపవర్ చేస్తూ జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో టిఎస్ బి-పాస్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కలెక్టర్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేస్తున్నాము. తద్వారా వారు ఎప్పటికప్పుడు ఈ చట్టం అమలులో ఏమైనా లోటుపాట్లు, ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తేవడానికి అవకాశం ఉంటుంది. హైదరాబాద్‌లో ఆరు జోన్లు ఉన్నాయి. హైదరాబాద్‌లో జోనల్ కమీషనర్ గారికి సిమిలర్ బాధ్యతలు అప్పజెప్పుతూ వారి ఆధ్వర్యంలోనే పర్యవేక్షణ, నియంత్రణ ఎప్పటికప్పుడు ఉండే విధంగా అంటే వారానికి, పది రోజులకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, అవసరమైన చోట చర్యలు తీసుకోవడం, అవసరమైతే కూల్చివేతలకు కూడా వెనకాడకుండా ముందుకు వెళ్లడం వంటివన్నీ చేయడం జరుగుతుంది. వీటితోపాటు రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో, జిహెచ్ఎంసి కమీషనర్ ఆధ్వర్యంలో మరొక ఛేజింగ్ సెల్ కూడా ఉంటుంది. వారు కూడా ఏమైనా ఇబ్బందులు, చికాకులు ఉంటే వాటని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉన్నది. నేను చెప్పినట్లు వంద శాతం పారదర్శకతను తీసుకుని రావడం 95శాతం మధ్యతరగతి లేదా దిగువ మధ్యతరగతి ప్రజలకు ఈ చట్టం ద్వారా అసాధారణమైన రిలీఫ్ వచ్చే ఆస్కారం ఉన్నది.

"What Telangana does today, India will do tomorrow" అని ఇందాక మిత్రులు సుధీర్‌రెడ్డిగారు అన్నారు. అది ఎన్నోసార్లు రుజువైంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గడిచిన ఆరు సంవత్సరాలుగా ఒక రీఫార్మర్‌గా, పర్ఫార్మర్‌గా, ట్రాన్స్‌ఫార్మర్‌గా కూడా పేరు తెచ్చుకున్నారనే విషయంలో ఎలాంటి రెండవ అభిప్రాయం ఎవరికి ఉండాల్సిన అవసరం లేదు. ఎన్నో చట్టాలను, నూతన రెవెన్యూ చట్టాన్ని మొన్ననే ఇదే శాసనసభలో పాస్ చేసుకున్నాము. మున్సిపల్ చట్టం, పంచాయతీరాజ్ చట్టం, టిఎస్ ఐ-పాస్ లాంటి చట్టాల వంటి వాటి వల్ల అసాధారణమైన రిలీఫ్ మొత్తం రాష్ట్రంలోని ప్రజలకు, వివిధ వర్గాలకు వర్తించడమే దేశానికే ఆదర్శంగా నిలబడే పరిస్థితి ఉన్నది.

బలాలగారు మాట్లాడుతూ, రెండు విషయాలు అడిగారు. నోటరీ చేసిన ప్రాపర్టీలు ఏమైతే ఉన్నాయో వారికి కూడా రిలీఫ్ ఇవ్వండని అడిగారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు రెవెన్యూ బిల్లు పాస్ చేసుకునే క్రమంలో వారు ఒక మాట చెప్పారు. వన్‌టైమ్ రిలీఫ్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు. ఆ రిలీఫ్ ఇచ్చినట్లయితే తప్పకుండా వారు లేవనెత్తిన సమస్యకు పరిష్కారం లభిస్తుంది. జిహెచ్ఎంసిలో ఇతర మున్సిపాలిటీలలో మనం తీసుకొచ్చిన వెసులుబాటు గురించి చెప్పారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ బిల్లులకు ఏదైతే తెచ్చామో దాని సమయాన్ని పొడిగించమని కోరారు. వారి విజ్ఞప్తి మేరకు ఇతర సభ్యుల విజ్ఞప్తి మేరకు మరొక 45రోజుల పాటు పొడిగిస్తూ అక్టోబర్ 30వ తేదీ వరకు రిలీఫ్ ఇవ్వబోతున్నామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

భట్టి విక్రమార్కగారు కొన్ని ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తారు. 21రోజుల్లో డీమ్డ్ అప్రూవల్ అని అంటున్నారు. 22వ రోజు దానికి ఎలాంటి చట్ట భద్రత కల్పిస్తారని అడిగారు. ఒక వ్యక్తి ఎవరైన అప్లై చేసుకుంటే 21 రోజుల్లో మున్సిపాలిటీ స్పందించకపోతే 22వ రోజు వారికి నేరుగా ఒక రాజముద్ర వేసి ప్రభుత్వ ముద్రతో టిపిఓ, మున్సిపల్ కమీషనర్ సంతకంతో వారికి ఒక ఆటోమేటెడ్ రిప్లై వెళుతుంది. తద్వారా వారు బ్యాంకు లోను అప్లై చేసుకోవాలనుకున్నా ఇతరత్రా ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్ నుంచి లోన్ తీసుకోవాలనుకున్నా ఈ రాజముద్రను చూపిస్తే ఆటోమేటిక్ డీమ్డ్ అప్రూవల్ కింద వారికి అన్ని రకాలుగా నార్మల్ పర్మిషన్ ఏవిధంగా వెసులుబాటు కల్పిస్తుందో అదే రకమైన వెసులుబాటు దీని ద్వారా కలుగుతుంది. దీనితోపాటు 75గజాలలోపు అయితే ఇన్‌స్టెంట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆ రిజిస్ట్రేషన్ కూడా ఇదే రకమైన రాజముద్రతో వారికి ఇవ్వడం జరుగుతుంది. వారు లోన్‌కు వెళ్లాలనుకున్నా భవిష్యత్తులో మార్ట్‌గేజ్ చేయాలనుకున్నా ఈ పర్మిషన్ సరిపోతుందనే విషయాన్ని భట్టి విక్రమార్కగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

భట్టిగారు డీమ్డ్ క్లాజు గురించి కూడా అడిగారు. సహజంగా ప్రభుత్వం ఏ చట్టం ఎప్పుడు చేసినా there is always a Saving Clause. 21 రోజుల్లో పర్మిషన్ ఇవ్వలేదు, 22వ రోజు డీమ్డ్ అప్రూవల్ వచ్చింది. ఆ అప్రూవల్ ఒకవేళ ఇవ్వకూడని వ్యక్తికి ఏదైనా దురుద్దేశాలతో అప్లై చేసిన వ్యక్తికి వస్తే కనుక ప్రభుత్వం అటువంటప్పుడు తప్పకుండా సేవింగ్ క్లాజ్ ఉండాలి. భూములు రిజిస్ట్రేషన్స్ చేసిన తర్వాత ఒకవేళ తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగితే ఆ రిజిస్ట్రేషన్లను క్యాన్సిల్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉండటంతోబాటు చేసిన అధికారి మీద చర్య తీసుకునే విశేష అధికారం కూడా ప్రభుత్వానికి ఉంటుంది.

2.50 మ. గౌరవ సభ్యులు భట్టిగారు మీటింగుల విషయాన్ని లేవనెత్తారు. ఇందులో మీటింగులు అంటూ ప్రత్యేకంగా ఏమి లేవు భట్టి గారూ. ఇందులో ఇష్యూ ఏమిటంటే, జిల్లా కలెక్టర్ గారికి అధికారాలు అప్పగిస్తూ, ఎప్పటికప్పుడు చట్టం ఎలా పనిచేస్తుందో పర్యవేక్షించానికి మాత్రమే మీటింగు ఏర్పాటు చేశాం తప్ప, మీరు గాని, నేను గాని, రాష్ట్రంలో ఉన్న ఏ పౌరుడు అప్లై చేసినా 21 రోజుల్లో డీమ్డ్ అప్రూవల్ ఇచ్చి తీరవలసిందే. 'యస్' గాని 'నో' గాని చెప్పాలి. ఒకవేళ 'యస్' చెప్పకపోతే 22వ రోజు ఆటోమేటిగ్గా చెప్పినట్లే. 'నో' చెప్పే అధికారం ఎప్పటికైనా ప్రభుత్వానికి ఉంటుంది. ఎందుకంటే ఎవరైనా తప్పుడు విధానాలతో అప్లై చేస్తే, 'నో' చెప్పాలి. 21 రోజుల లోపే 'నో' చెప్పే అధికారం మాత్రమే మున్సిపాలిటీకి ఉంది. లేని పక్షంలో 22వ రోజుకి ఆటోమేటిగ్గా 'యస్' చెప్పినట్లు అనే ఒక సిస్టంను తీసుకువచ్చాం. ఇది వరకు వారి దయ, మన ప్రాప్తం అనేట్లుగా ఉండేది. వారి ఇష్టం, వారి బుద్ధి మేరకు, వారి విచక్షణ మేరకు అనే ఒక విధానం ఉండేది. ఇప్పుడు అలా కాకుండా కాల పరిమితి పెడుతూ వారి మీద జవాబుదారీతనాన్ని తీసుకువస్తూ, ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని స్వాగతించాలని నేను కోరుతున్నాను.

కొంతమందికి కేంద్రప్రభుత్వ సంస్థ అయిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఇచ్చే అనుమతులు అవసరం పడుతుందని భట్టి గారు అన్నారు. Ninety five percent of the issues are taken care of. 7 మీటర్లు గాని, 10 మీటర్లు గాని వారికి ఉంటే ఇన్‌స్టాంట్ రిజిస్ట్రేషన్, ఇన్‌స్టాంట్ పర్మిషన్ ఇవ్వమని చెబుతున్నాం. అంతకంటే ఎక్కువ ఉండి, ఏదైనా అసాధారణమైన పరిస్థితి గనుక ఉండి, వారి విషయంలో కేంద్రప్రభుత్వంతో సంప్రదించాల్సి వస్తే, తప్పకుండా ఇక్కడ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ గాని, లేదా అక్కడి నుంచి ఏమైనా అనుమతులు తీసుకోవాలనుకుంటే శాసనసభ మరియు శాసన పరిషత్తులో చట్టం పాసైన తర్వాత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారి దగ్గరకు నేను మళ్లీ వెళ్లి ఇలాంటి చట్టాన్ని తీసుకువచ్చామని చెబుతాను. మన అదృష్టం ఏమిటంటే అక్కడ ఉన్న కేంద్ర మంత్రి గారికి రెండు పోర్టు ఫోలియోలు ఉన్నాయి. ఆయన సివిల్ ఏవియేషన్ మినిస్టర్‌గా కూడా ఉన్నారు. తప్పకుండా ఆ వెసులుబాటు ఉంటుంది కాబట్టి ఎయిర్‌పోర్టు అథారిటీ గాని, ఇంకా ఏమైనా ఇతరత్రా కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థలతో కోఆర్డినెట్ చేయవలసి వస్తే తప్పకుండా రాష్ట్రప్రభుత్వం ఆ కోఆర్డినేషన్ చేస్తుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒకవేళ నోటీసు ఇవ్వకుండా డెమాలిషన్ చేస్తే ఎలా, అని వారు అన్నారు. ఇంతకుముందు సుధీర్‌రెడ్డి గారు ఒక మంచి మాట అన్నారు. చట్టం అంటే వెన్నులో భయం లేకపోతే, వాటి ఎన్‌ఫోర్స్‌మెంటుకు గొప్ప చట్టాలు చేసినా లాభం లేదు. మరి, అక్రమ నిర్మాణాలు ఎందుకు జరుగుతున్నాయి? దేశ వ్యాప్తంగా ఇబ్బడిముబ్బడిగా నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలు ఇష్టారాజ్యంగా ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకంటే చేసిన చట్టం పట్ల వారికి భయం లేదు. ఏదో రకంగా రిలీఫ్ తీసుకోవచ్చు. నోటీసులు ఇచ్చినా సరే, మరుసటి రోజు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవచ్చనే ధీమా ఇంకా ఉంది. అందుకే ఈ చట్టంలో స్పష్టంగా చెబుతున్నాం. ఇంత బాధ్యత, విశ్వాసం ప్రజల మీద ఉంచినప్పుడు, ఇన్‌స్టెంట్ పర్మిషన్ అన్నప్పుడు, అసలు మున్సిపాలిటీ మొఖమే చూడాల్సిన అవసరం లేదని చెబుతున్నప్పుడు, అయినా సరే, ఎవరైనా తప్పు చేస్తే కఠినంగా ఉండే బాధ్యత కచ్చితంగా ప్రభుత్వం మీద ఉంటుంది. చెరువుల పక్క గాని, నాలా మీద గాని, ప్రభుత్వ ప్రదేశంలో గాని తప్పుడు నిర్మాణాలు చేపట్టినట్లయితే, ప్రభుత్వం ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చడం జరుగుతుంది. దాంట్లో ఎలాంటి రెండవ అభిప్రాయం కూడా ప్రభుత్వానికి లేదు. ఇది చాలా ఆలోచించి తీసుకున్న నిర్ణయం తప్ప, అనాలోచితంగా తీసుకోలేదని నేను ఈ సందర్భరంగా భట్టి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నోటరైజ్డ్ డాక్యుమెంట్ల గురించి సభ్యులు సుధీర్ రెడ్డి గారు చెప్పారు. ఇందాక సభ్యులు బలాల గారికి చెప్పిన సమాధానమే వారికి కూడా వర్తిస్తుంది. అనుమతులు టైం ప్రకారం ఉండాలి, టైమ్ లిమిట్స్ మీట్ కావాలని సభ్యులు కోరుకంటి చందర్ గారు అన్నారు. అవసరమైతే అధికారుల మీద కూడా పెనాల్టీ వేయాలని అన్నారు. వారు చెప్పింది మంచి సూచన. రూల్స్‌లో కూడా తప్పకుండా ఆ దిశగా ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

జియో ట్యాగింగ్ చేయాలి, జియో కోఆర్డినెట్స్ ఇవ్వాలని వారన్నారు. తప్పకుండా చేస్తాం. ఎందుకంటే అన్ని పట్టణాల మాస్టర్‌ప్లాన్లు రూపొందిస్తున్నాం. జియో కోఆర్డినెట్స్‌తోనే అనుమతులు ఇస్తున్నాం. ఆఫ్‌లైన్ విధానంలో కూడా అదే రకంగా ఏ మూలన ఎవరు ఉన్నారో చూసే ఇస్తారు తప్ప, ఊరికనే ఇవ్వరు. కాబట్టి దానిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధికి దోహదపడే ఇలాంటి మంచి సంస్కరణ, మంచి బిల్లును అందరు సభ్యులు కూడా సహకరించి, వారి ఆమోదాన్ని తెలుపవలసిందిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

స్పీకర్: (JANAB SYED AHMED PASHA QUADRI) جناب سید احمد پاشا قادری صاحب اظہار خیال کررہے ہیں۔

MR. SPEAKER :- Discussion and Reply on the consideration of the Government Bill is over. Now, the question is:

"That the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPass) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSE 2 TO 28, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER :- There are no amendments to Clause 2 to 28, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2 to 28, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 to 28, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Minister for Information Technology, Electronics & Communications, Municipal Administration & Urban Development and Industries & Commerce to move the Motion for passing of the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPass) Bill, 2020.

SRI T.TARAKA RAMA RAO :- Speaker Sir, I beg to move:

MR. SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPass) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

The Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020

MR.SPEAKER :- I request the Minister for Forest & Environment, Science & Technology, Law & Endowments to the Motion to introduce the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020.

SRI A.INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR.SPEAKER :- I request the Minister for Forest & Environment, Science & Technology, Law & Endowments to move the Motion for taking into consideration the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020."

SRI A.INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That the Telangana State Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER :- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) :- కోర్టు ఫీజుల చెల్లింపు విషయంలో సరళీకృతం చేయాలని, ముఖ్యంగా ఈ లావాదేవీలు అన్నీ ఇ-చాలన్, నెఫ్ట్ మరియు ఆర్‌టిజిఎఫ్ ద్వారా పేమెంట్ చేయడానికి ఉన్నత న్యాయస్థానం గౌరవ జడ్జీలందరూ అక్కడ కమిటీలో చర్చించి, ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం కూడా దీనిపైన క్షుణ్ణంగా పరిశీలించి సభ ముందుకు తీసుకురావడం జరిగింది. దీనిని గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

3.00 మ. **MR. SPEAKER** :- Minister's reply is over. The question is:

"That the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSE 2 TO 7, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clause 2 to 7, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Law to move the motion for passing of the Bill.

SRI A. INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020 be passed."

MR. SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana Court-Fees and Suits Valuation (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

TELANGANA CIVIL COURTS (AMENDMENT) BILL, 2020:

MR. SPEAKER :- I request the Minister for Law to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2020.

SRI A. INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2020".

MR. SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2020".

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

MR. SPEAKER :- Now, I request the Minister for Law to move Motion for taking into consideration of the Telangana Civil Courts (Amendment) Bill, 2020.

SRI A. INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2020 be taken into consideration".

MR. SPEAKER :- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- అధ్యక్షా, గతంలో క్రింది కోర్టుల నుండి జిల్లా కోర్టులలో అప్పీలు చేసుకోవడం కోసం ఆర్థిక పరిధి రూ.20 లక్షలుగా ఉండేది. దానిని హైకోర్టు న్యాయమూర్తుల నిబంధనల కమిటీ సిఫారసుల ఆధారంగా రూ.20 లక్షల నుంచి 30 లక్షల రూపాయలకు పెంచడం కొరకు సెక్షన్ 17కు ఈ అమెండ్‌మెంటును ప్రతిపాదించడమైనది. సభ్యులు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI) سپیکر:

صاحب! ابھی وزیر قانون نے بل پیش کیا ہے، ایم آئی ایم کی جانب سے اس کی تائید کی جاتی ہے۔

MR. SPEAKER :- Minister Reply is over. The question is:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER :- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Hon'ble Minister for Law to move the motion for passing of the Bill.

SRI A. INDRAKARAN REDDY :- Speaker Sir, I beg to move:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2020 be passed."

MR. SPEAKER :- Motion moved. The question is:

"That the Telangana Civil Courts (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

MR.SPEAKER :- The House is adjourned to meet at 10.00 A.M. on Tuesday, the 15th September, 2020.

(The House then adjourned at 3.02 P.M. to meet again at 10.00 A.M. on Tuesday, the 15th September, 2020.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."